RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973

SRAVANTHI Enterprises

OFFSET PRINTERS

We undertake Printing of Daily News Papers

22 నవంబర్ 2024 శుక్రవారం | హైదరాబాద్ | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:20 | సంచిక:147

## రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కి బేగంపేట విమానాశ్రయంలో ఘన స్వాగతం



ఖైరతాబాద్ ప్రజాబలం ప్రతినిధి:రెండు రోజుల పర్యటన నిమిత్తం హైదరాబాద్‌కు విచ్చేసిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కి బేగంపేట విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది. ముర్ము కి రాష్ట్ర గవర్నర్ శ్రీ జిష్ణు దేవ్ వర్మ, ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రులు జి.కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, శ్రీమతి ధనసరి అనసూయ సీతక్క స్వాగతం పలికారు.

నగర మేయర్ శ్రీమతి విజయలక్ష్మి గద్వాల, ప్రభుత్వ సలహాదారు (ప్రొటొకాల్) హర్కర వేణుగోపాల్ రావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీమతి శాంతి కుమారి, డీజీపీ శ్రీ జితేందర్, త్రివిధ దళాలకు చెందిన అధికారులతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు రాష్ట్రపతి కి స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.



**జూబ్లీహిల్స్ ప్రజాబలం ప్రతినిధి:** జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ని తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ బీ.ఆర్.నాయుడు మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించడం జరిగినది.ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ బీ.ఆర్.నాయుడు ని శాలువా కప్పి సన్మానించడం జరిగినది.

## మంచిర్యాల సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటు సువర్ణాక్షరాలతో లిఖించదగిన ఘట్టం

ప్రజాఆరోగ్యం-ప్రమాణాలతో కూడిన విద్య ప్రభుత్వ బాధ్యత రాష్ట్ర వైద్య,ఆరోగ్య, కుటుంబ సంక్షేమ,శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

వార్తా 2 లో





## మహిళలను కోటీశ్వరులను చేయాలన్న ముఖ్యమంత్రి సంకల్పం

## రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి



హైదరాబాద్ నవంబర్ 21 రాష్ట్రంలో మహిళలను కోటీశ్వరులను చేయాలన్న ముఖ్యమంత్రి సంకల్పంలో భాగంగా మహిళా స్వయం సహాయక బృందాలచే బస్సుల కొనుగోలు, సోలార్ ప్లాంట్ ల ఏర్పాటు, శిల్పా రామంలో ఇందిరా మహిళా శక్తి బజార్ ల ఏర్పాటు పనులు ముమ్మరం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం అమలుపై నేడు సచివాలయంలో ఉన్నతస్థాయి సమావేశంలో సమీక్షించారు. ఈ సందర్భంగా సి.ఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ, 22 ఇందిరా మహిళ శక్తి భవనాల నిర్మాణం పనులు మొదులుపెట్టి, 8 మాసాలలో పూర్తి చేయాలనీ ఆదేశించారు.రాష్ట్రంలోని స్వయం సహాయక మహిళల ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పించడానికై శిల్పారామంలో ఇందిరా మహిళా శక్తి బజార్ ను ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. దాదాపు 106 షాప్ లతో ఏర్పాటు చేస్తున్న ఈ బాజార్ నిర్మాణ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయని, డిసెంబర్ మొదటి వారంలోగా ఈ పనులు పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని పేర్కొన్నారు. ఈ ఇందిరా మహిళా శక్తి బజార్లో నిత్యం వివిధ సాంస్కృతిక సామాజిక కార్యక్రమాలు చేయటానకి మహిళలకు ఆర్థిక చేయూతకై నగరంలోని ఐ.టి సంస్థలు, ఇతర ప్రముఖ వాణిజ్య, వ్యాపార సంస్థలకు భాగస్వామ్యం కల్పించాలన్నారు.రాష్ట్రంలో అద్భుతంగా పొదుపు సంఘాలను నిర్వహిస్తూ, అధిక మొత్తంలో డబ్బును పొదుపు చేసిన మహిళా సంఘాలచే బస్సులను కొనుగోలు చేయించి వాటిని టీ.ఎస్.ఆర్.టీ.సి ద్వారా నిర్వహించేందుకు తగు ప్రణాళిక రూపొందించాలని కోరారు. ఈ సంఘాల ద్వారా మొత్తం 600 బస్సులను కొనుగోలు చేయించాలని, దీనిలో భాగంగా మొదటి దశలో 150 బస్సుల కొనుగోలును వెంటనే చేపట్టనున్నట్టు స్పష్టం చేశారు. ఈ బస్సుల నిర్వహణ భాద్యతలను ఆర్టీసీ చేపడుతుందని అన్నారు. వీటితో పాటు, మహిళా సంఘాల ద్వారా 4000 మేఘావాట్ల సామర్థ్యం గల సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేయించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, మొదటి దశలో 1000 మెగా వాట్ల సామర్థ్యం గల సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయిస్తున్నామని వివరించారు. ఈ ప్లాంట్లను నీటిపారుదల శాఖ, దేవాదాయ, ఆటవీ శాఖలో నిరుపయోగంగా ఉన్న కాళీ భూములను లీజ్ పద్ధతిన సేకరించి ఏర్పాటు చేయనున్నట్టు వెల్లడించారు. ఈ సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు మహిళా సంఘాలకు జీరో వడ్డీ రుణాలను కూడా అందిస్తున్నట్టు తెలిపారు. ఈ ప్లాంట్ల ఏర్పాటు అనంతరం వీటి నిర్వహణా భాధ్యతలను తెలంగాణ రెడ్కో, విధ్యుత్ డిస్కం లు చేపడుతాయని స్పష్టం చేశారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా చేపడుతున్న ఈ ప్రాజెక్టుల ద్వారా స్వయం సహాయక మహిళా సంఘాల మహిళలకు పెద్ద మొత్తం లో ఆదాయం లభిస్తుందని సి.ఎస్ తెలిపారు.

## న్యూయార్క్ లో గౌతం అదానీపై అరెస్టు వారెంట్ జారీ!

న్యూయార్క్ నవంబర్ 21 265 మిలియన్ డాలర్ల (సుమారు రూ. 2,029 కోట్లు) లంచం తీసుకున్నారనే ఆరోపణలపై న్యూయార్క్ లోని గ్రాండ్ జ్యూరీ వ్యాపార దిగ్గజం, మరో ఏడుగురిపై బుధవారం అభియోగాలు మోపిన తర్వాత, గౌతమ్ అదానీ, అతని మేనల్లుడు సాగర్ అదానీలకు యునైటెడ్ స్టేట్స్ లో అరెస్ట్ వారెంట్లు జారీ చేసినట్లు రాయిటర్స్ నివేదిక (నవంబర్ 20) పేర్కొంది.న్యాయ శాఖ యొక్క క్రిమినల్ విభాగానికి డిప్యూటీ అసిస్టెంట్ అటార్నీ జనరల్ అయిన లిసా హెచ్ మిల్లర్, అదానీ, అతని సహచరులు భారత ప్రభుత్వ అధికారులకు లంచం ఇచ్చి లాభదాయకమైన సౌరశక్తి సరఫరా ఒప్పందాలను "యుఎస్ పెట్టుబడిదారుల ఖర్చుతో అవినీతి, మోసం ద్వారా" పొందేందుకు కుట్ర పన్నారని ఆరోపించారు.బ్లాక్స్ లా డిక్షనరీ ప్రకారం 'ఇండిక్ట్ మెంట్ అంటే , దశల వారీ ప్రక్రియను అనుసరించి, నేరం మోపబడిన పార్టీపై "అభియోగపత్రం? అధికారిక వ్రాతపూర్వక ఆరోపణ".గ్రాండ్ జ్యూరీ అనేది న్యాయస్థానం యొక్క అధికార పరిధిలో నివసిస్తున్న పౌరుల "ఫెయిర్ క్రాస్-సెక్షన్" నుండి యాదృచ్ఛికంగా ఎంపిక చేయబడిన వ్యక్తులతో కూడిన ప్యానెల్, ఇది కేసును విచారించవచ్చు. ఇది న్యూయార్క్ రాష్ట్రంలో గరిష్టంగా 23 మంది వ్యక్తులను కలిగి ఉంటుంది, సాక్ష్యం వినడానికి కనీసం 16 మంది న్యాయమూర్తులు హాజరు కావాలి. "న్యూయార్క్ స్టేట్‌లో, ఒక వ్యక్తిని గ్రాండ్ జ్యూరీ అభియోగాలు మోపితే తప్ప నేరం కోసం విచారణకు తీసుకురారు."చట్టపరమైన విధానపరమైన డ్రామాలు లేదా చలనచిత్రాలలో చూసే ట్రయల్ జ్యూరీలా కాకుండా, గ్రాండ్ జ్యూరీ యొక్క ఉద్దేశ్యం ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి అమాయకత్వం లేదా అపరాధాన్ని నిర్ధారించడం కాదు. ఒక వ్యక్తి "సహేతుకమైన సందేహానికి అతీతంగా" దోషి అని ట్రయల్ జ్యూరీ నిర్ధారించాలి, అయితే ఒక గ్రాండ్ జ్యూరీ తక్కువ ప్రమాణాన్ని కలిగి ఉండాలి. క్రిమినల్ ట్రయల్ ప్రాసెస్‌కి అదనపు దశగా, ట్రయల్‌ని నిర్వహించడానికి అవసరమైన సాక్ష్యం రికార్డులో ఉన్నట్లయితే గ్రాండ్ జ్యూరీ తప్పనిసరిగా నిర్ణయించాలి.గ్రాండ్ జ్యూరీ ప్రొసీడింగ్‌లు కూడా రహస్యంగా జరుగుతాయి, ట్రయల్ ప్రొసీడింగ్‌లు ప్రజలకు తెలుపరు. నేరారోపణను చేయడానికి, కేసు విచారణకు వెళ్లినప్పుడు కాకుండా, న్యాయమూర్తుల మధ్య ఏకగ్రీవ ఒప్పందం అవసరం లేదు.

న్యూయార్క్ లో, కనీసం 12 మంది న్యాయమూర్తులు (సాక్ష్యం విన్న 16 నుండి 23 మందిలో) నేరారోపణను జారీ చేయాలా, వద్దా? అనే దానిపై అంగీకారం కుదరాలి. రాయిటర్స్ ప్రకారం, అరెస్టు వారెంట్లను విదేశీ చట్ట అమలు చేసే సంస్థకు అప్పగించాలని ప్రాసిక్యూటర్లు యోచిస్తున్నట్లు తెలిసింది.

ప్రజాబలం

22 నవంబర్ 2024 శుక్రవారం

# చరిత్ర మరచిన వీరనారి

ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామం అంటే వెంటనే గుర్తుకు వచ్చేది ఝాన్సీ రాణి. 1857వ సంవత్సరం సిపాయిల తిరుగుబాటు ఒక చరిత్ర. 1857లో ఆంగ్లేయుల పరిపాలనకు వ్యతిరేకంగా జరిగిన మొదటి భారత స్వాతంత్ర్య సంగ్రామంలో ప్రముఖ పాత్ర పోషించింది ఝాన్సీ లక్ష్మీబాయి. బ్రిటిష్ పాలనకు లొంగక, వారికి తన రాజ్యం స్వాధీన పరచడానికిససేమిరా ఇష్ట పడక, రాజ్య రక్షణ కోసం జరిగిన యుద్ధంలో ఝాన్సీ వీరోచిత పోరాటం, వీర మరణం గురించి అందరికీ తెలిసిందే. ఈ పోరాటంలో ఝాన్సీ లక్ష్మీబాయికి నమ్మిన బంటుగా, విశ్వాస పాత్రురాలిగా, ఆత్మార్పణం గావించిన ఒక వీరదళిత నారి గురించి చాలా మందికి తెలియదు. ఆమె ఝల్కారీబాయి... ఝల్కారీబాయి గురించి తెలుసుకోక పోవడం చరిత్రకు అన్యాయం జరిగినట్లే భావించాలి. ఉత్తర భారతదేశ రాజ్యమైన ఝాన్సీ అనే రాజ్యానికి రాణి లక్ష్మీ బాయి. 1857లో అలజడి రేగడంతో ఝాన్సీ పట్టణం విప్లవ కారులకు నిలయంగా మారింది. లక్ష్మీబాయి స్వచ్ఛంద సైన్యాన్ని సమీకరించడం ద్వారా ఆత్మరక్షణ బలోపేతం చేసింది. మహిళలను కూడా సైన్యంలో చేర్చుకుని వారికి ఆయుధ శిక్షణను ఇవ్వనారం భించింది. ఆమె దగ్గర సైన్యాధ్యక్షు లుగా ఉన్న వారంతా ఆమె యుద్ధం చేస్తున్న కారణానికి మద్దతుగా స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన వారే. సెప్టెంబరు, అక్టోబరు 1857 లో ఆమె ప్రక్క రాజ్యాలైన దతియా, ఓర్చా రాజ్యాల నుంచి దాడిని విజయవంతంగా ఎదుర్కొన గలిగింది. హిందువులకు ఆవు పవిత్రం, ముస్లింలకు, పంది అసహ్యం. కానీ ఆంగ్లేయులు వాడే తూటాలకు ఆవు కొవ్వును, పంది కొవ్వును వాడేవారు. అది సహించలేని సిపాయిలలో తిరుగుబాటు మొదలయ్యింది. ఇది గ్రహించిన ఆంగ్లేయులు హిందువులను, ముస్లింలను అనేక ఇబ్బందులకు గురిచేసారు. అది సహించలేని సిపాయిలు ఆంగ్లేయులపై తిరుగు బాటు చేయాలని సంకల్పించు కున్నారు. రాజ్యాన్ని ఆంగ్లేయులు ఆక్రమించుకోగా పారిపోయిన ఝాన్సీలక్ష్మీబాయి తాంత్యాతోపే మొదలైన తిరుగుబాటు దార్లతో చేయి కలిపి ఢిల్లీ, కాన్పూరు, ఔధ్ , ఝాన్సీతోపాటు అన్నీ ప్రాంతాలలో ఒకేసారి తిరుగుబాటు చేయాలని నిర్ణయించు కున్నారు. కానీ బ్రిటీష్ వారు పెట్టిన బాధలకు ఓర్వలేని మంగల్ పాండే అనే భారతసిపాయి తిరుగుబాటు చేయడంపై ఆంగ్లేయులు అప్రమత్తమై ఝాన్సీ రాణిని నిర్బంధించి ఝాన్సి రాజ్యాన్ని కైవసం చేసుకున్నారు. ఇది భారత చరిత్రలో మొదటి స్వాతంత్ర్య సంగ్రామం. భారత నారీ క్షేత్రంలో మచ్చుతునక ఝాన్సీ లక్ష్మీబాయి. అయితే ఈ సమరంలో ఝల్కారీబాయి అనే వీరనారి పాత్ర మరువ లేనిది. ఝల్కారీబాయి (నవంబరు 22, 1830 – 1858) భారతీయ మహిళా సైనికురాలు. 1857 సిపాయి తిరుగుబాటు సందర్భంగా జరిగిన ఝాన్సీ యుద్ధంలో ప్రముఖ పాత్ర పోషించింది. ఆమె ఝాన్సీ లక్ష్మీబాయి సైన్యంలోని మహిళా విభాగంలో సైనికురాలు. భారత స్వాతంత్ర్యోద్యమ చరిత్రలో సిపాయి తిరుగుబాటుగా, 'ప్రథమ భారత స్వాతంత్ర్య సంగ్రామం'గా ప్రసిద్ధి గాంచిన 1857–58 నాటి వీరోచిత పోరాట ఘట్టంలో ఝాన్సీరాణి లక్ష్మీబాయికి ప్రతిరూపంగా కీలక భూమికను పోషించిన ఘనత దళిత బహుజన భూమిపుత్రిక ఝల్కారిబాయికే దక్కుతుంది. బుందేల్‌ఖండ్ ప్రాం తంలో ప్రజలు పాడుకునే జానపద బాణీల్లో ఝాన్సీలక్ష్మీబాయి సరసన ఝల్కారిబాయి సాహసాలను పాటల రూపంలో నేటికీ గుర్తు చేసుకోవడం విశేషం. ఝాన్సీ సమీపంలోని భోజ్‌లా గ్రామంలో కోరీ కులానికి చెందిన సదోవర్ సింగ్, జమునాదేవి దంపతులకు నిరుపేద వ్యవసాయ కూలీ కుటుంబంలో 1830 నవంబర్ 22న జన్మించిన ఝల్కారిబాయి వీరనారిగా ఎదిగి, నేడు దళిత బహుజనుల ఆత్మగౌరవ పతాకగా మారింది. చిన్న వయసులోనే తల్లి మరణించడంతో తండ్రి పెంపకంలో గుర్రపుస్వారీ, కత్తిసాము వంటి యుద్ధ విద్యలు నేర్చుకుంది. అడవిలో పశువులను మేపుతున్న ఝల్కారిపై దాడి చేసిన చిరుత పులిని కేవలం చేతికర్రతో చాకచక్యంగా హతమార్చిన ఘటన సంచలనం రేపింది. ఝాన్సీ లక్ష్మీబాయి సైన్యంలో ఆయుధ విభాగంలో పనిచేస్తున్న పూరణ్ సింగ్‌ను వివాహం చేసుకున్న ఝల్కారిబాయి, తదనంతర కాలంలో లక్ష్మీబాయికి సన్నిహితమై సైన్యంలో చేరి 'దుర్గావాహిని' మహిళా సాయుధ దళానికి నాయకత్వం వహించింది. సిపాయి తిరుగుబాటు సందర్భంగా శత్రుసేనలతో జరిగిన యుద్ధంలో ప్రముఖ పాత్రను పోషించి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయింది. 1858 ఏప్రిల్ 3న బ్రిటిష్ జనరల్ హగ్ రోజ్ నాయకత్వంలో బ్రిటిష్ సేనలు ఝాన్సీ రాజ్యాన్ని చుట్టు ముట్టాయి. ఆ దాడి నుంచి లక్ష్మీబాయి సురక్షితంగా తప్పిం చుకుని కల్పి ప్రాంతంలో పోరాడు తున్న తిరుగుబాటు నాయకులను కలుసు కోవడానికి అనువుగా, ఝల్కారీబాయి తానే ఝాన్సీ లక్ష్మీబాయి నంటూ కోట ముందు ప్రత్యక్షమై బ్రిటిష్ సేనలను ముప్పుతిప్పలు పెట్టింది. ఆ దాడిలో ఝాన్సీలక్ష్మీబాయి రూపంలో బందీగా పట్టుబడ్డ ఝల్కారిబాయిని గుర్తుపట్టిన బ్రిటిష్ సేనలు, తదనంతర కాలంలో ఆమెను విడిచిపెట్టారా లేదా చంపేశారా అన్నది చెప్పడానికి స్పష్టమైన ఆధారాలు లేవు. 1858 జూన్ 17,లో రెండో రోజు యుద్ధములో రాణి మరణించింది. ఈ ఝల్కారిబాయి సాహసంతో స్ఫూర్తి పొందిన దళిత బహుజన రాజకీయ పార్టీల కార్యకర్తలు క్షేత్రస్థాయిలో ఝల్కారిబాయి జీవితాన్ని, పోరాట ఘట్టాలను నాటకాలు, కథలుగా మలచి ఊరూరా ప్రచారం చేయడం జరిగింది. భారత ప్రభుత్వం, ఆమె జ్ఞాపకార్థం పోస్టల్ స్టాంపును విడుదల చేయడం గమనార్హం.

# మంచిర్యాల సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటు సువర్ణాక్షరాలతో లిఖించదగిన ఘట్టం

**ప్రజాఆరోగ్యం–ప్రమాణాలతో కూడిన విద్య ప్రభుత్వ బాధ్యత రాష్ట్ర వైద్య,ఆరోగ్య, కుటుంబ సంక్షేమ,శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ**

ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 21 :ఉత్తర తెలంగాణలోని మంచిర్యాల జిల్లా కేంద్రంలో మంచిర్యాల సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటు చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగిన ఘట్టమని రాష్ట్ర వైద్య,ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు.గురువారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఐ.బి.చౌరస్తాలో 300 కోట్ల రూపాయల నిధులతో మంజూరైన సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణానికి రాష్ట్ర ఐ.టి.,పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాలు, ఎలక్ట్రానిక్స్ %ది% కమ్యూనికేషన్స్ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు,టి.జి.ఎం.ఎస్.ఐ.డి.సి.ఎం.డి. హేమంత్ బొర్కడే, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,రామగుండం కమీషనర్ ఆఫ్ పోలీస్ శ్రీనివాస్,మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు,తెలంగాణ మినిమమ్ వేజెస్ బోర్డ్ చైర్మన్ జనక్ ప్రసాద్,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ హరీష్ రాజ్, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ ఎం.డి.సులేమాన్, గిరిజన సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ కోట్నాక్ తిరుపతి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు లతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర వైద్య,ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి మాట్లాడుతూ... ఉత్తర తెలంగాణ ప్రాంతంలో మంచిర్యాల సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందిస్తామని, ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేయడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు.ఈ ప్రాంతంలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటు మంచి ఆలోచన అని,పేద కుటుంబాలకు మెరుగైన వైద్య సేవలు,ప్రమాణాలతో కూడిన విద్య అందించడం ప్రభుత్వం బాధ్యతగా తీసుకుంటుందని తెలిపారు.వైద్య సేవల కోసం హైదరాబాద్ వంటి నగరాలకు వెళ్లకుండా 90 శాతం వైద్యం ఇదే ప్రాంతంలో ఉచితంగా అందించి ప్రజలలో భద్రత,నమ్మకం కలిగిస్తామని తెలిపారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో 6 పడకలను 30 పడకలకు అప్ గ్రేడ్ చేయడంతో పాటు మరిన్ని ఉప కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.రాష్ట్రంలో 7 వేలకు పైగా వైద్య సిబ్బందిని నియమించడం జరిగిందని, సుమారు 54 వేల మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించడం జరిగిందని తెలిపారు. అత్యవసర సేవల సమయంలో వేగవంతమైన వైద్యం అందించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా అంబులెన్స్ సంఖ్య పెంచేందుకు చర్యలు తీసుకుంటామని, గిరిజన ప్రాంతాలలో 2, మండలానికి 1 చొప్పున అందించేందుకు కార్యచరణ రూపొందిస్తామని తెలిపారు.ప్రతి 30–35 కిలోమీటర్లకు ఒక ట్రామా కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని, రాష్ట్ర వ్యాప్తంగా 74 ట్రామా కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదించడం జరిగిందని తెలిపారు. రోడ్డు ప్రమాదాల కారణంగా ప్రజలు ప్రాణాపాయానికి గురి కాకుండా బ్లాక్ స్పాట్ ప్రాంతాలలో అంబులెన్సు అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.జిల్లాలోని కిడ్నీ డయాలసిస్ కేంద్రంలో 10 పడకలను 30 పడకలకు పెంచడంతో పాటు డయాబెటిక్ వ్యాధిగ్రస్తుల సంక్షేమంపై ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు.జిల్లాలో అదనంగా 29 ఉప కేంద్రాల ఏర్పాటుతో పాటు మంచిర్యాల నియోజకవర్గంలోని వెంకట్రావుపేట, చెన్నూర్ నియోజకవర్గంలోని అంగ్రాస్ పల్లి లలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు,ఉత్తర తెలంగాణలో 4 క్యాన్సర్ కేంద్రాలు, వస్కులర్ సెంటర్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.వైద్య సిబ్బంది సంఖ్యను పెంచి ప్రజలకు వైద్య సేవలను సంపూర్ణంగా అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. మహిళలను విద్యావంతులను చేసి సమాజంలో అభివృద్ధిలోకి తీసుకువచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని,ప్రజలు రాష్ట్ర అభివృద్ధిలో జవాబుదారీగా ఉండాలని,సిద్ధాంత పరంగా సమాజ అభివృద్ధిలో భవిష్యత్తు నిర్ణయాలను జాగ్రత్తగా తీసుకోవాలని తెలిపారు.రాష్ట్ర ఐ.టి.,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ... ప్రభుత్వం సంవత్సర కాలంలో అనేక రంగాలలో అభివృద్ధి సాధించిందని,ఈ క్రమంలో ఈ నెల 19వ తేదీ నుండి డిసెంబర్ 7వ తేదీ వరకు ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, అధికారులు సమన్వయంతో పని చేస్తున్నారని తెలిపారు. మంచిర్యాలలో ఏర్పాటు చేస్తున్న సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ద్వారా 7 నియోజకవర్గాలు, మహారాష్ట్ర,చత్తీస్ ఘడ్,ఇతర రాష్ట్రాల నుండి వైద్య సేవల నిమిత్తం వచ్చే ప్రజలకు అందుబాటులో అన్ని సేవలను అందించడం జరుగుతుందని, ప్రజలకు భారం కాకుండా ఉచితంగా సేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యతని ఇస్తుందని,ప్రజలకు మరింత వేగవంతమైన సేవలు అందించేందుకు వైద్యులు,సిబ్బంది నియామకానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. అకుంఠిత దీక్షతో ఆసుపత్రి నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని, మంచిర్యాలలో వరద ప్రభావిత ప్రాంతాలు ముంపుకు గురికాకుండా 262 కోట్ల రూపాయల వ్యయంతో కరకట్ట నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని, 40 కోట్ల రూపాయలతో ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు అభివృద్ధి చేసి నాణ్యతా ప్రమాణాలతో విద్యను అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి హామీ పథకం క్రింద అంతర్గత రహదారులను నిర్మిస్తూ మండల, జిల్లా కేంద్రాలకు అనుసంధానం చేయడం ద్వారా వేగవంతమైన అభివృద్ధికి బాటలు వేస్తున్నామని తెలిపారు.జిల్లాలో పారిశ్రామిక వాడల అభివృద్ధికి ఇండస్ట్రియల్ ఎస్టేట్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవడంతో పాటు చిన్న,మధ్యతరహా పరిశ్రమల అభివృద్ధిని ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు.యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటులో భాగంగా రాష్ట్రంలోని 119 నియోజకవర్గాలలో మొదటిసారిగా మంచిర్యాల నియోజకవర్గంలోని దండేపల్లిలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవడంతో పాటు జిల్లా ప్రజలకు మందులను అందుబాటులో ఉంచేందుకు డ్రగ్ స్టోర్ ఏర్పాటుకు కృషి చేస్తున్నామని తెలిపారు.రాష్ట్రంలో 6 గ్యారంటీల అమలుకు ఆర్థిక క్రమశిక్షణతో చర్యలు చేపడుతున్నామని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, లబ్ధిదారులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించడం జరుగుతుందని, వసతి గృహ విద్యార్థులకు కాస్మొటిక్,డైట్ చార్జీలు పెంచడం జరిగిందని తెలిపారు. 2 లక్షల రూపాయల రుణమాఫీలో భాగంగా రైతులకు 3 విడతలలో రాష్ట్ర వ్యాప్తంగా 18 వేల కోట్ల రూపాయలు రుణమాఫీ క్రింద అందించడం జరిగిందని తెలిపారు. రైతు సంక్షేమంలో భాగంగా సన్నరకం ధాన్యానికి మద్దతు ధరతో పాటు 500 రూపాయల బోనస్ అందించడం జరుగుతుందని, సింగరేణి సంస్థలో పని చేస్తున్న కార్మికులతో పాటు కాంట్రాక్టు కార్మికులకు బోనస్ అందించామని,800 మెగావాట్ల సామర్థ్యంతో 3 పవర్ ప్లాంట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ప్రభుత్వం ప్రకటించిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను ఒకటి తర్వాత ఒకటి అమలు చేస్తున్నామని,ఆర్థిక వ్యవస్థను సరిచేసి ప్రతి లబ్ధిదారుడికి సంక్షేమ ఫలాలు అందిస్తామని తెలిపారు.మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు మాట్లాడుతూ...జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేస్తున్న సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ దాదాపు 15 లక్షల మందికి ఉపయోగపడుతుందని, ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లలేని వారికి ఉచితంగా వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు.ఆసుపత్రి ఏర్పాటు కొరకు ప్రభుత్వం 300 కోట్ల రూపాయలు మంజూరు చేసిందని, 225 పడకలతో మాత శిశు,425 పడకలతో ప్రభుత్వ ఆసుపత్రి కలిపి నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.నాణ్యమైన విద్య, మెరుగైన వైద్యం కొరకు ఈ ప్రాంతం నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లకుండా స్థానికంగా ఇక్కడే పూర్తి స్థాయిలో అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ద్వారా జిల్లాతో పాటు పక్క రాష్ట్రాల నుండి వచ్చే ప్రజలకు సైతం మెరుగైన వైద్య సేవలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్(రెవిన్యూ), మోతిలాల్ మంచిర్యాల, మంచిర్యాల ఆర్డిఓ శ్రీనివాస్,మంచిర్యాల డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ బి హరీష్ రాజ్,మంచిర్యాల ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యం డి సులేమాన్,మంచిర్యాల మెడికల్ ఎమ్ ఎస్ ఈ ఎన్ టి సూపరిండేంట్ హరిష్ చంద్ర రెడ్డి,రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ శాఖ జిల్లా అధ్యక్షుడు గడ్డం త్రిమూర్తి,తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిట్ల సత్యనారాయణ, మంచిర్యాల పట్టణ అధ్యక్షుడు తుమ్మల నరేష్, నస్పూర్ మున్సిపల్ చైర్మన్ సురిమిళ్ళ వేణు నస్పూర్ మున్సిపల్ ఛైర్మన్, మంచిర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ పయ్యావుల పద్మ ముని,లక్షెటిపేట మార్కెట్ కమిటీ చైర్మన్ దాసరి ప్రేమ్ చంద్,33 వ వార్డ్ కౌన్సిలర్ జగ్గరి సుమతి–సంజీవ్,నస్పూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ రజిత, మంచిర్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బదరి సుధాకర్, లక్షెటిపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎండీ ఆరిఫ్,మంచిర్యాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పూదరి తిరుపతి, లక్షెటిపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నలిమెల రాజు, దండేపల్లి మండల అధ్యక్షుడు

అక్కల వెంకటేశ్వర్లు, లక్షెటిపేట మండల అధ్యక్షుడు పింగిళి రమేష్,హాజీపూర్ మండల అధ్యక్షుడు తోట రవి కౌన్సిలర్లు ఎంపీటీసీలు,సర్పంచులు,వార్డ్ నెంబర్స్, సంబంధిత శాఖల అధికారులు,పోలీస్ లు అధికారులు,ప్రజా ప్రతినిధులు,అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో మహిళా సాధికారతకు పెద్దపీట

**సిద్ధమవుతున్న 22 మహిళా శక్తి భవనాలు**

**శిల్పారామంలో 106 స్టాళ్ళతో ఇందిరా మహిళా శక్తి బజార్**

**తొలివిడతలో 1000 మెగా వాట్ల సామర్థ్యం గల సోలార్ ప్లాంట్లు ఏర్పాటు**

**మొదటి దశలో 150 బస్సుల కొనుగోలు**

హైదరాబాద్ నవంబర్ 21: రాష్ట్రంలో మహిళలను కోటీశ్వరులను చేయాలన్న ముఖ్యమంత్రి సంకల్పంలో భాగంగా మహిళా స్వయం సహాయక బృందాలచే బస్సుల కొనుగోలు, సోలార్ ప్లాంట్ ల ఏర్పాటు, శిల్పా రామంలో ఇందిరా మహిళా శక్తి బజార్ ల ఏర్పాటు పనులు ముమ్మరం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం అమలుపై నేడు సచివాలయంలో ఉన్నతస్థాయి సమావేశంలో సమీక్షించారు. ఈ సందర్భంగా సి.ఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ, 22 ఇందిరా మహిళ శక్తి భవనాల నిర్మాణం పనులు మొదలుపెట్టి, 8 మాసాలలో పూర్తి చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలోని స్వయం సహాయక మహిళల ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పించడానికై శిల్పారామంలో ఇందిరా మహిళా శక్తి బజార్ ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. దాదాపు 106 షాప్ లతో ఏర్పాటు చేస్తున్న ఈ బాజార్ నిర్మాణ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయని, డిసెంబర్ మొదటి వారంలోగా ఈ పనులు పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని పేర్కొన్నారు. ఈ ఇందిరా మహిళా శక్తి బజార్లో నిత్యం వివిధ సాంస్కృతిక సామాజిక కార్యక్రమాలు చేయటానికి మహిళలకు ఆర్థిక చేయూతకై నగరంలోని ఐ.టి సంస్థలు, ఇతర ప్రముఖ వాణిజ్య, వ్యాపార సంస్థలకు భాగస్వామ్యంకల్పించాలని రాష్ట్రంలో అద్భుతంగా పొదుపు సంఘాలను నిర్వహిస్తూ, అధిక మొత్తంలో డబ్బును పొదుపు చేసిన మహిళా సంఘాలచే బస్సులను కొనుగోలు చేయించి వాటిని టీ.ఎస్.ఆర్.టీ.సి ద్వారా నిర్వహించేందుకు తగు ప్రణాళిక రూపొందించాలని కోరారు. ఈ సంఘాల ద్వారా మొత్తం 600 బస్సులను కొనుగోలు చేయించనుండగా, దీనిలో భాగంగా మొదటి దశలో 150 బస్సుల కొనుగోలును వెంటనే చేపట్టనున్నట్టు స్పష్టం చేశారు. ఈ బస్సుల నిర్వహణ భాద్యతలను ఆర్టీసీ చేపడుతుందని అన్నారు. వీటితో పాటు, మహిళా సంఘాల ద్వారా 4000 మేఘావాట్ల సామర్థ్యం గల సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేయించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, మొదటి దశలో 1000 మెగా వాట్ల సామర్థ్యం గల సోలార్ ప్లాంట్ల ఏర్పాటు చేయిస్తున్నామని వివరించారు. ఈ ప్లాంట్లను నీటిపారుదల శాఖ, దేవాదాయ, అటవీ శాఖలో నిరుపయోగంగా ఉన్న కాళీ భూములను లీజ్ పద్ధతిన సేకరించి ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఈ సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు మహిళా సంఘాలకు జీరో వడ్డీ రుణాలను కూడా అందిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్లాంట్ల ఏర్పాటు అనంతరం వీటి నిర్వహణా భాద్యతలను తెలంగాణ రెడ్కో, విద్యుత్ డిస్కం లు చేపడుతాయని స్పష్టం చేశారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా చేపడుతున్న ఈ ప్రాజెక్టుల ద్వారా స్వయం సహాయక మహిళా సంఘాల మహిళలకు పెద్ద మొత్తంలో ఆదాయం లభిస్తుందని సి.ఎస్ తెలిపారు. రవాణా, రోడ్లు, భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, ఖఅఅఅ ఆర్.యం.డోబ్రియల్, రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, ఎండోమెంట్స్ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, పర్యావరణ, అటవీ శాఖ కార్యదర్శి అహ్మద్ నదీమ్, నీటిపారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా, పంచాయత్ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి డి.ఎస్.లోకేష్ కుమార్, గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి శరత్, సెర్ప్ సీఈవో దివ్య తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్ రెండో వారం నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు

హైదరాబాద్ నవంబర్ 21 తెలంగాణ అసెంబ్లీ సమావేశాలకు ముహూర్తం ఫిక్స్ అయింది. తెలంగాణ అసెంబ్లీ శీతాకాల సమావేశాలు డిసెంబర్ రెండో వారం నుంచి జరుగనున్నాయి. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన పగ్గాలు చేపట్టి ఏడాది పూర్తి కానున్న తరుణంలో ఈ అసెంబ్లీ సమావేశాలు జరుగబోతున్నాయి. ఏడాది కాలంలో సాధించిన అభివృద్ధి కార్యక్రమాలు, రానున్న కాలంలో చేపట్టబోయే సంక్షేమ పథకాల గురించి అసెంబ్లీలో చర్చించడానికి రంగం సిద్ధమవుతోంది. ప్రతిపక్షాలు కూడా కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలు, ఎన్నికల హామీల గురించి నిలదీసేందుకు సిద్ధంగా ఉన్నాయి.

# పట్టణ మహిళలపై గాలి కాలుష్య దుష్ప్రభావాలు

ఢిల్లీ, ముంబాయి లాంటి భారత మహానగరాలు గాలి కాలుష్య కుంపట్ల వలె మారాయని, అలాంటి గరళ గాలి కాలుష్యాలతో నగరవాసులు ఊపిరి బిగబట్టుకొని బతుకులు ఈడుస్తున్నారని స్పష్టం అవుతున్నది. అత్యంత తీవ్రమైన గాలి కాలుష్య నగరాల్లో భారతదేశ మహానగరాలే ముందు వరుసలో ఉంటున్నాయి. శీతాకాలం సమీపిస్తున్న వేళ మహానగరాల గాలి కాలుష్యం జడలు విప్పనుంది. ప్రమాదకర స్థాయిలో గాలి కలుషితం రావడంతో వాహనాల నియంత్రణ లేదా రద్దు చేయడం లాంటి చర్యలు కొంత వరకు మాత్రమే ఫలితాలను ఇస్తున్నాయి. నగరాల సమీప వ్యవసాయ క్షేత్రాల్లో పెద్ద ఎత్తున వ్యర్థాలను కాల్చడంతో పిఎమ్ 2.5 కాలుష్యం తీవ్రరూపం దాల్చుతున్నది. నగర పురుషులు, మహిళలు సమానంగా కాలుష్యం బారిన పడినప్పటికీ స్త్రీలపై గాలి కాలుష్య దుష్ప్రభావాలు మరింత భయపెడుతున్నాయి.

గర్భిణి స్త్రీలు కలుషిత గాలి పీల్చడంతో కడుపులో ఉన్న బిడ్డ ఎదుగుదలపై కూడా ప్రతికూల ప్రభావం పడుతున్నది. దాని ప్రభావంతో మిస్‌క్యారేజ్ లేదా అబార్షన్ కావడం, నెలలు నిండాకుండానే ప్రసవాలు, తక్కువ బరువు కలిగిన శిశువులు పుట్టడం, ప్రసవానంతర తల్లిబిడ్డల అనారోగ్యాలు జరుగుట గమనించారు. తక్కువ బరువుతో పుట్టిన పిల్లల్లో మరణాల రేటు 20 రెట్లు అధికంగా ఉంటాయని, అసంక్రమిక వ్యాధులు పెరగవచ్చని వింటున్నాం. మహిళా కార్మికుల సంఖ్య క్రమంగా పెరుగుతున్న వేళ వారిపై గాలి కాలుష్య ప్రభావం పెరిగి రేపటి తరం భవిత సన్నబారుతున్నట్లు తేలింది. ఇంట్లో వంట చెరుకు, పిడకలు లేదా బొగ్గుతో వంట చేసే మహిళల ఆరోగ్యంపై గాలి కాలుష్య ప్రభావం, గోరు చుట్టలపై రోకలి పోటు వలె, అనేక రెట్లు పెరుగుట గమనించారు. హృదయనాళ సంబంధ అనారోగ్యాలు, ఫర్టిలిటీ (వంధ్యత్వం) సమస్యలు, మానసిక అనారోగ్యాలు, ఏకాగ్రత లోపాలు, ఊపిరితిత్తుల క్యాన్సర్, శ్వాసకోశ వ్యాధులు, ఆటిజమ్ లేదా మూగవ్యాధి లాంటివి మహిళల్లో గాలి కాలుష్యంతో పెరుగుతున్నాయి. వ్యవసాయం లేదా భవన నిర్మాణ రణగాల్లో పని చేస్తున్న మహిళల దుస్థితి వర్ణనాతీతం. రుతుస్రావం ఆగిన మహిళల్లో గాలి కాలుష్యంతో ఎముకల సాంద్రత తగ్గడం, గర్భాషయంపై ప్రతికూల ప్రభావాలు, ఎదుగుదల ఆగిపోవడం, అలర్జీ, అస్తమా, న్యుమోనియా, టిబి లాంటి ప్రమాదకర వ్యాధులు జడలు విప్పుతున్నాయి. మహిళా సఫాయి కార్మికులపై గాలి కాలుష్య ప్రభావం ఆరు రెట్లు అధికంగా నమోదు కావడంతో శ్వాసకోశ అనారోగ్యాలు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా గర్భిణి స్త్రీలు, పాలిచ్చే తల్లులపై గాలి కాలుష్యం ఏదో తెలియని పగ తీర్చుకుంటున్నది. గాలి కాలుష్య దుష్ప్రభావాలను కట్టడి చేయడానికి ఎక్కువ నీరు తాగడం, అనారోగ్యం బారిన పడిన వెంటనే వైద్యులను సంప్రదించడం, మాస్కులు ధరించడం, యూవి కాంతికి దూరంగా ఉండడం, కొన్ని రకాల మొక్కలను ఇంట్లో పెంచకుండా ఉండడం, ఎయిర్ ప్యూరిఫైయర్లను వాడుకోవడం, కలుషిత గాలికి వీలైనంత వరకు దూరంగా ఉండడం లాంటివి నేటి నగర మహిళలు పాటించాలి. గర్భిణి స్త్రీలకు క్రమం తప్పకుండా పరీక్షలు చేయడం, అదనపు పోషకాహారం అందించడం, పని గంటలను పునర్ సమీక్షించడం, అవసరమైన విశ్రాంతిని అందించడం లాంటివి సత్ఫలితాలను ఇవ్వవచ్చు. మహిళలకు గాలి కాలుష్యం పట్ల అవగాహన చాలా స్వల్పంగా ఉండడంతో పెను ప్రమాదాలు పొంచి ఉన్నట్లు పేర్కొంటున్నారు. మహానగరాల రేపటి పౌరులు గాలి కాలుష్యం బారినపడి బక్కచిక్కిన బతుకులను ఈడ్చుతూ, పుట్టబోయే బిడ్డలు సహితం అనారోగ్యాలతో పుట్టడం, శిశు మరణాలు కూడా నమోదు కావడం విచారకరం. ఈ విధంగా గాలి కాలుష్య ప్రభావాన్ని తెలుసుకుంటూ జాగ్రత్తగా రేపటి అడుగులు వేయాలని కోరుకుందాం.

# శ్రీలంక ఎన్నికల్లో వామపక్షం రికార్డు

సెప్టెంబరు 21న జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో తొలిసారిగా వామపక్ష నేత అనుర కుమార దిశనాయకే విజయం ఒక పెద్ద మలుపు.నవంబరు 14న జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో గత అనేక రికార్డులను బద్దలు కొట్టి నేషనల్ పీపుల్స్ పవర్(ఎన్‌పిపి) మూడింట రెండొంతుల మెజారిటీతో 225కు గాను 159 సాధించి లంక చరిత్రలో సరికొత్త రికార్డు నమోదు చేసింది. ఈ పార్టీకి గరిష్టంగా 130 స్థానాలు వస్తాయని ఎన్నికల పండితులు అంచనాలు వేశారు. జనతా విముక్తి పెరుమన(సంఘటన), దానితో పాటు మరో 27 వామపక్ష పార్టీలు, సంస్థలు, ప్రజా సంఘాలు కలసి నేషనల్ పీపుల్స్ పవర్(ఎన్‌పిపి) పేరుతో ఒక కూటమిగా పోటీ చేశాయి. అన్నింటికంటే ముఖ్య అంశం తమిళ, ముస్లిం మైనారిటీలు అధికంగా ఉన్న ప్రాంతాల్లో ఆ పార్టీ చొచ్చుకుపోవటం ఎవరూ ఊహించని పరిణామం. సోమవారం నాడు కొత్త మంత్రివర్గం కొలువు తీరింది. లంక ఎదుర్కొంటున్న ఆర్థిక సంక్షోభాన్ని నూతన ప్రభుత్వం ఎలా పరిష్కరిస్తుందో అన్న అనుమానాలను పరిశీలకులు వ్యక్తం చేస్తుండగా వామపక్ష ప్రభుత్వంపై పెద్ద ఎత్తున ఆశలు, విశ్వాసం ప్రజల్లో వ్యక్తమైంది. గత ప్రభుత్వం ఐఎంఎఫ్‌తో కుదుర్చుకున్న ఒప్పందాల అమలు ప్రజల్లో వ్యతిరేకతను పెంచటం కూడా ఎన్‌పిపి విజయానికి దోహదం చేసిందని చెప్పవచ్చు. అధ్యక్ష ఎన్నికల్లో అనుర కుమారకు 42.3శాతం ఓట్లు రాగా పార్లమెంటు ఎన్నికల్లో 61.68శాతం వచ్చాయి. 2010 ఎన్నికల్లో మహింద్ర రాజపక్సే పార్టీకి 60.33శాతమే ఇప్పటి వరకు రికార్డు. అదే విధంగా పార్లమెంటులో 2020ఎన్నికల్లో అదే పార్టీకి 145 సీట్ల రికార్డును 159తో ఎన్‌పిపి బద్దలు కొట్టింది.ఇరవై రెండు జిల్లాలకు గాను 2010రాజపక్సే 19చోట్ల ఎక్కువ సీట్లు సంపాదించగా ఈసారి ఎన్‌పిపి 21 జిల్లాల్లో మెజారిటీ సాధించింది. తమిళులు మెజారిటీగా ఉన్న బట్టికలోవాలో మాత్రమే రెండోస్థానంలో ఉంది. వీటన్నింటిని చూసినపుడు కేవలం మెజారిటీ సింహళీయుల, మైనార్టీ వ్యతిరేకుల పార్టీ అన్న ముద్రను ఎన్‌పిపి పోగొట్టుకుంది. ఇది ఎలా జరిగింది, కారణాలేమిటి? అన్న విశ్లేషణలు జరుగుతున్నాయి.

జాతుల పరంగా మెజారిటీ, మైనార్టీ సామాజిక తరగతుల ఛాంపియన్లుగా తరతరాలుగా ముద్ర పడిన పార్టీల మీద జనం విశ్వాసం కోల్పోవటమే దీనికి ప్రధాన కారణం. కరోనాకు ముందు దీర్ఘకాలం ఉన్న ఉగ్రవాద సమస్య, తరువాత తలెత్తిన ఆర్థిక సంక్షోభాలతో అందరూ దెబ్బతిన్నారు. దుర్భరపరిస్థితుల నుంచి సాంప్రదాయ పార్టీలేవీ గట్టెంకించలేవన్న భావన ఓటర్లలో బలంగా తలెత్తింది. అధ్యక్ష ఎన్నికల తరువాత ఎస్‌జెపి అనురకుమారను వ్యతిరేకించే శక్తులు చేతులు కలిపితే పార్లమెంటులో మెజారిటీ సాధిస్తారని వేసిన అంచనాలన్నీ తప్పాయి. లంక రాజ్యాంగం ప్రకారం 225 స్థానాలలో 196 మందిని నియోజకవర్గాల ప్రాతిపదికన ఎన్నుకుంటారు.మరో 29 స్థానాలను పార్టీలకు వచ్చిన ఓట్ల దామాషా ప్రకారం వాటికి సీట్లు కేటాయిస్తారు. ఎన్‌పిపి 141నియోజవర్గాల్లో గెలవగా దామాషా ఓట్లతో 18 స్వంతం చేసుకుంది. 2020 ఎన్నికలలో ఎన్‌పిపికి కేవలం మూడు స్థానాలు మాత్రమే వచ్చాయి. ఐదేండ్ల క్రితం కేవలం 3.16శాతం ఓట్లు తెచ్చుకున్న వామపక్ష నేత 42.3శాతం ఓట్లతో ప్రథమ స్థానంలో నిలవటం, రెండవ ప్రాధాన్యతా ఓట్లలెక్కింపులో 55.89శాతం ఓట్లతో విజయం సాధించటం తెలిసిందే.ఆ ఎన్నికల్లో ప్రతిపక్ష పార్టీ ఎస్‌జెపి అభ్యర్థి సాజిత్ ప్రేమదాస 32.76శాతం, అధ్యక్షుడు రానిల్ విక్రమ సింఘే(ఎన్‌డిఎఫ్) స్వతంత్ర అభ్యర్థిగా 17.27శాతం ఓట్లతో మూడో స్థానంలో ఉన్నారు. మిగిలిన ఓట్లను 35 మంది ఇతర అభ్యర్థులు తెచ్చుకున్నారు. అక్కడి విధానం ప్రకారం అధ్యక్ష పదవికి ఎందరైనా పోటీ పడవచ్చు. ప్రతి ఓటరూ ముగ్గురికి ప్రాధాన్యతా క్రమంలో ఓటు వేయవచ్చు.నిబంధన ప్రకారం 50శాతం పైగా ఓట్లు తెచ్చుకున్నవారినే విజేతగా ప్రకటిస్తారు. అలా రాని పక్షంలో మొదటి ఇద్దరిని మినహాయించి మిగిలిన వారిని పోటీ నుంచి తొలగిస్తారు.

వారికి వచ్చిన ఓట్లలో రెండో ప్రాధాన్యతా ఓట్లు ఎవరికి ఉంటాయో వారికి కలిపి 50శాతంపైగా తెచ్చుకున్నవారిని విజేతగా నిర్ధారిస్తారు. ఆ ప్రకారం వామపక్ష నేతకు 55.89 శాతం వచ్చాయి. శ్రీలంక నూతన రాజ్యాంగం ప్రకారం 1982 తరువాత జరిగిన ఎన్నికల న్నింటిలో గెలిచిన వారందరూ మొదటి రౌండులోనే 50శాతం పైగా సంపాదించుకొని గెలి చారు. తొలిసారిగా రెండో ప్రాధా న్యత ఓటును పరిగణన లోకి తీసుకొని విజేతను నిర్ణయిం చారు. ముందే చెప్పు కున్నట్లు పార్లమెంటు ఎన్నికల్లో కూడా కొత్త రికార్డులు నమోద య్యా యి. వామపక్ష ఎన్‌పిపికి వ్యతి రేకంగా సాజిత్ ప్రేమదాస, రానిల్ విక్రమసింఘే తమ విబేధాలను పక్కన పెట్టి ఒకే అభ్యర్థిని నిలిపారు. అయినప్పటికీ ఫలితం లేకపోయింది. అధ్యక్ష ఎన్నికల్లో ఆ రెండు పార్టీలకు కలిపి 50శాతంపైగా ఓట్లు వచ్చాయి. అదే పార్లమెంటు ఎన్నికలలో ఎస్‌జెపికి 17.66. ఎన్‌డిఎఫ్‌కు 4.49శాతం చొప్పున ఓట్లు వచ్చాయి. ఎస్‌జెపికి అంతకు ముందు 54 సీట్లు ఉండగా ఈసారి 40కి తగ్గాయి. ఎన్‌డిఎఫ్‌కు కొత్తగా ఐదు సీట్లు వచ్చాయి. తిరుగులేని సోదరులుగా పేరుతెచ్చుకొని, అత్యంత హీన చరిత్రను మూటగట్టుకున్న శ్రీలంక పొడుజన పెరుమన(ఎస్‌ఎల్‌పిపి)కి గత ఎన్నికల్లో 59శాతం ఓట్లు తెచ్చుకోగా తాజా ఎన్నికల్లో 2.57శాతం మాత్రమే తెచ్చుకొని పోటీ నుంచి వైదొలగాల్సి వచ్చింది. అదే పార్లమెంటు ఎన్నికల్లో 3.14శాతం ఓట్లతో 145లో 142 పోగొట్టుకొని కేవలం మూడు సీట్లు మాత్రమే తెచ్చుకుంది. శ్రీలంక 74 సంవత్సరాల స్వాతంత్ర్య చరిత్రలో 38 ఏండ్ల పాటు అధికారంలో ఉండి చరిత్ర సృష్టించిన యుఎన్‌పి 0.59శాతం ఓట్లు తెచ్చుకొని ఒక్క సీటుకు పరిమితమైంది.

అనూహ్యమైన అనుర కుమార విజయం తరువాత ఎన్‌పిపిలో ప్రధాన భాగస్వామిగా ఉన్న జనతా విముక్తి పెరుమన (జెవిపి) వైఖరిలో వచ్చిన మార్పు లేదా ఎత్తుగడల్లో భాగంగా అన్ని సామాజిక తరగుతులకు అది దగ్గరైంది. వారి విశ్వాసాన్ని చూర గొంది. అధ్యక్ష-పార్లమెంటు ఎన్నికల మధ్య ఉన్న రెండునెలల వ్యవధిని అది ఉపయోగించుకుంది. తమిళులు, ముస్లింలు గణనీయంగా ఉన్న ఉత్తర, తూర్పు ప్రాంతాలలో ఆ సామాజిక తరగతులకు చెందిన వారినే అభ్యర్థులుగా నిలిపారు. ఆ స్థానాల్లో అంతకు ముందు పాతుకుపోయిన నేతలందరినీ చిత్తు చిత్తుగా ఓడించారు. తమిళులు ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో ఇలంకారు తమిళ అరసు కచ్చి(ఐటిఎకె) పార్టీ 1949 నుంచి పని చేస్తున్నది. తమిళులు ఎక్కువగా ఉన్న జాఫ్నా జిల్లాలోని నాలుగు సీట్లలో దీనికి ఒక సీటు రాగా ఎన్‌పిపి మూడు తెచ్చుకుంది. ఇలాంటిదే మరో జిల్లా బట్టికలోవాలో ఎన్‌పిపికి ఒకటి, ఐటిఏకి మూడు వచ్చాయి. ఇక్కడ మాత్రమే ఎన్‌పిపి వెనుకబడింది. పార్లమెంటు ఎన్నికల్లో 2.31శాతం ఓట్లు, ఎనిమిది సీట్లతో మూడోస్థానంలో ఉంది. అధ్యక్ష ఎన్నికల్లో తమిళులు ఉండే ప్రాంతాలలో కేవలం పదిశాతం అంతకంటే తక్కువ ఓట్లు తెచ్చుకున్న ఎన్‌పిపి పార్లమెంటు ఎన్నికలకు వచ్చేసరికి 25 నుంచి 42శాతం వరకు పెంచుకుంది. ఎన్‌పిపికి తిరుగులేని మెజారిటీ వచ్చిన కారణంగా అనేక పార్టీల మాదిరి అది కూడా నిరంకుశంగా వ్యవహరిస్తుందా అన్న చర్చను కూడా కొందరు లేవనెత్తుతున్నారు. లంక అధ్యక్షుడికి కార్యనిర్వాహక అధికారాలు ఉన్న కారణంగా గత పాలకులు అడ్డగోలుగా వ్యవహరించారు. దానికి పార్లమెంటులో మెజారిటీ కూడా తోడైంది. ఈ కారణంగానే అధ్యక్షుడు గొటబయ రాజపక్సే ప్రజావ్యతిరేక నిర్ణయాలు తీసుకోవటంతో తలెత్తిన నిరసన కారణంగా అధ్యక్ష భవనంపై దాడితో మిలిటరీ రక్షణతో దేశం వదలి పారిపోవాల్సి వచ్చింది. నూతన రాజ్యాంగాన్ని తీసుకువచ్చి అధ్యక్షుడికి ఉన్న అపరిమిత అధికారాలను తొలగిస్తామని గతంలో వాగ్దానం చేసిన పార్టీలేవీ నిలబెట్టుకోలేదు. ఇప్పుడు ఎన్‌పిపి కూడా అదే వాగ్దానం చేసింది.ఇది కూడా కొత్త రాజ్యాంగాన్ని తెస్తుందా, ఇతర పార్టీల బాటలోనే ఉన్నదాన్నే కొనసాగిస్తుందా అన్న అనుమానాలు ఉన్నాయి.లాటిన్ అమెరికాలో వామపక్షాలు అధ్యక్ష, ప్రధాని పదవులు పొందుతున్నప్పటికీ పార్లమెంట్లలో మెజారిటీ తెచ్చుకోలేని కారణంగా అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయి. ఇప్పుడు లంకలో అలాంటి పరిస్థితి ఏర్పడకుండా స్పష్టమైన తీర్పు వచ్చింది. అందువలన ఎన్‌పిపి తన అజెండాను అమలు జరిపేందుకు ఎలాంటి చట్టపరమైన ఇబ్బందులు ఉండవు. లాటిన్ అమెరికా వామపక్షాల మాదిరే ఉన్న వ్యవస్థపునాదుల మీదనే సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందా లేక వ్యవస్థను మార్చేందుకు ప్రయత్నిస్తుందా అన్నది చూడాల్సి ఉంది.2022లో అధికారానికి వచ్చిన ప్రభుత్వం ఐఎంఎఫ్, ఇతర అంతర్జాతీయ సంస్థల షరతులన్నింటికీ తలవూపి రుణాలు తీసుకుంది. దాని వలన పౌర సంక్షేమానికి నిధుల కోత ఒకటైతే, భారాలు మరొకటి. ఐఎంఎఫ్ ఒప్పందాల నుంచి తక్షణమే వైదొలిగితే మరోసారి లంక చెల్లింపులతో పాటు ఇతర ఆర్థిక సమస్యలను ఎదుర్కొంటుంది. దాని షరతుల నుంచి ఉపశమనం కలిగించకపోతే జనంలో అసంతృప్తి తలెత్తటం అనివార్యం. ప్రపంచబ్యాంకు, ఐఎంఎఫ్ షరతులను ఒకవైపు అమలు జరుపుతూ, మరోవైపు సంక్షేమ చర్యలను కొనసాగించిన దేశాలు దాదాపు లేవు. ఐఎంఎఫ్ షరతుల నుంచి పేదలను రక్షిస్తానని అధ్యక్షుడు దిశనాయకే ప్రకటించినప్పటికీ నిలబెట్టుకుంటారా అన్నది ప్రశ్న. గత ప్రభుత్వం అంగీకరించిన మేరకు నాలుగు వందల ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటీకరించటం లేదా పునర్ వ్యవస్తీకరించాలి.

ఏది జరిగినా లక్షల ఉద్యోగాలు పోతాయి.పౌరుల మీద పన్నులు పెంచాలి, ఉచిత విద్య, వైద్యం వంటి సేవల నుంచి ప్రభుత్వం వైదొలగాలి లేదా గణనీయంగా వాటి ఖర్చుకోత పెట్టాలి. మరోవైపు విదేశాంగ విధానం ఒక సవాలుగా మారనుంది. ఇప్పటి వరకు చైనా అనుకూల దేశంగా లంకకు ముద్రపడింది. దాన్నుంచి తన ప్రభావంలోకి తెచ్చుకొనేందుకు భారత్ ప్రయత్నిస్తోందన్నది ఒక అభిప్రాయం.

# చిన్నారులకు గుండెపోట్లు ఎందుకు,,

గుండెపోటు గతంలో వృద్ధుల వ్యాధిగా పరిగణించేవారు. కానీ ఇప్పుడు 10 ఏళ్ల లోపు పిల్లలు హఠాత్తుగా చనిపోతున్నారు. 20 నుంచి 40 ఏళ్ల యువకులు కూడా గుండె పోటు బారిన పడుతున్నారు. ప్రతి ఐదుగురు రోగులలో ఒకరు 40 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్నవారు ఉండటం గమనార్హం. గుండెకు శత్రువులు.. రక్తపోటు, మధుమేహం. కానీ, ఇటీవలి కాలంలో ఈ రెండు సమస్యలూ లేకపోయినా గుండెపోటు బారినపడుతున్నారు చాలామంది. దీనికి ప్రధాన కారణం మారుతున్న జీవన శైలి, ఆహారపు అలవాట్లు, శారీరక శ్రమ లోపించడం, వ్యాయామం లేకపోవడం. గత పదేండ్లలో ఆహారపు అలవాట్లు చాలా మారి పోయాయి. తాజా కూరగాయలు, పండ్లు తీసుకొనే అలవాటు తగ్గిపోయింది. డీప్ ఫ్రై చేసిన పదార్థాలు, బేకరీ ఐటమ్స్, ప్రాసెస్డ్ ఫుడ్ ఆరగించడం ఫ్యాషన్‌గా మారింది. దీనివల్ల బరువు పెరుగుతున్నది. కొలెస్ట్రాల్, షుగర్ స్థాయులూ హద్దుమీరుతున్నాయి.అధిక రక్తపోటు, మధుమేహం, చెడు కొలెస్ట్రాల్‌కు ప్రధాన కారణం.. బరువు పెరగడమే. ఒక వ్యక్తి సాధారణ స్థాయి కంటే ఎక్కువ బరువు ఉన్నాడంటే దాన్ని బీపీ, షుగర్‌లకు ప్రారంభ దశగా భావించాలి. ఊబకాయం హఠాత్తుగా రాదు. బరువు క్రమంగానే పెరుగుతుంది. తొలి దశలోనే నియంత్రించడం ఉత్తమం.శారీరక శ్రమ తగ్గిపోయింది. వర్క్ ఫ్రమ్ హోమ్ వల్ల చాలామంది గంటల తరబడి కదలకుండా పనిచేస్తున్నారు. సమయాభావం సాకుతో హెల్త్ చెకప్‌లకు దూరం అవుతున్నారు. దీంతో యువతలో బీపీ, షుగర్, కొలెస్ట్రాల్ స్థాయులు పెరిగిపోతున్నాయి. అంతిమంగా గుండెపోటుకు దారితీస్తున్నాయి.కొన్నిసార్లు మితిమీరిన కసరత్తూ ఓ కారణం కావచ్చు. యువతరం గుండెచుట్టూ కాపుకాసిన శత్రువులు ఇవే..గుండె పోటు వచ్చే వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. జిమ్‌లో గుండెపోటు రావడం, వంటి వార్తలు వస్తున్నాయి..హైపర్ట్రోఫిక్ కార్డియోమయోపతి అనేది ఒక వైద్య పరిస్థితి. ఇది జన్యుపరమైన వ్యాధి.ఈ స్థితిలో యువత తరచుగా ఆడుతూ, జిమ్ చేస్తూ గుండెపోటుతో మరణిస్తున్నారు. ఇది గుండె కండరాలు గట్టిపడటానికి కారణమయ్యే పరిస్థితి.సాధారణంగా ఇది పేలవమైన జీవనశైలి కారణంగా జరుగుతుంది. గుండె కండరాలు మందంగా ఉండడం వల్ల గుండెకు రక్తాన్ని పంప్ చేయడం కష్టమవుతుంది. గుండె గదుల గోడలు మందంగా, గట్టిపడతాయి. రక్త పరిమాణాన్ని తగ్గిస్తాయి.హైపర్ట్రోఫిక్ కార్డియోమయోపతి పరిస్థితి ఉన్న కొందరిలో లక్షణాలు కనిపించవు. మరికొందరికి వ్యాయామం చేసేటప్పుడు లక్షణాలు కనిపించవచ్చు.కొందరిలో రక్తనాళం అప్పటికే గట్టిగా ఉన్నప్పుడు లక్షణాలు కనిపిస్తాయి. వారికి సాధారణంగా ఛాతీ నొప్పి లేదా శారీరక శ్రమతో అసౌకర్యం ఉంటుంది. గుండె కొట్టుకోవడం అసాధారణంగా మారుతుంది. విపరీతమైన అలసట ఏర్పడుతుంది. వారు స్పృహ కోల్పోయి ఎక్కడయినా పడిపోతారు. కానీ ప్రతిసారీ జన్యు పరంగా మాత్రమే గుండెపోటుకు కారణం కాదు. ఇతర కారణాలు కూడా ఉంటాయి. మధుమేహం ఇప్పుడు ప్రారంభ గుండెపోటుకు ప్రధాన ప్రమాద కారకంగా అభివృద్ధి చెందుతోంది. మీకు డయాబెటిస్ ఉన్నట్లయితే, మీకు గుండె జబ్బులు వచ్చే అవకాశం లేనివారి కంటే 4 రెట్లు ఎక్కువ. అధిక రక్త చక్కెర స్థాయి మీ రక్తనాళాలను దెబ్బతీస్తుందనేది వాస్తవం. క్రమంగా, ధమనులలో కొవ్వు పేరుకుపోయే అవకాశాలు పెరుగుతాయి. మధుమేహ వ్యాధిగ్రస్తులకు అధిక రక్తపోటు, అధిక కొలెస్ట్రాల్ వంటి ఇతర వ్యాధులు కూడా వచ్చే అవకాశం ఉంది. ఈ రోజుల్లో అధిక రక్తపోటు సమస్య వృద్ధుల కంటే యువతలోనే ఎక్కువగా కనిపిస్తోంది. అధిక రక్తపోటు కారణంగా, గుండె కండరాలు మందంగా మారుతాయి , అది సరిగ్గా పనిచేయదు. ఇది రక్తనాళాన్ని కూడా దెబ్బతీస్తుంది , ప్రక్రియలో గుండెపోటు ప్రమాదాన్ని పెంచుతుంది. మీరు ఆరోగ్యంగా ఉండవచ్చు. కానీ మీ బరువు అవసరమైన దానికంటే ఎక్కువగా ఉంటే, మీరు మీ అన్ని అవయవాలపై ఎక్కువ పని చేయడానికి ఎక్కువ ఒత్తిడి తెస్తున్నారు. ఇందులో మీ హృదయం కూడా ఉంటుంది. మీరు వేగంగా లేదా ప్రాసెస్ చేసిన ఆహారాన్ని తినడం అలవాటు చేసుకోవడం వల్ల చాలా మంది లావుగా మారతారు. మాంసాహారం ఎక్కువగా తీసుకోవడం, నూనెలో వేయించిన పదార్థాలు తినడం ద్వారా రక్త నాళాలలో తక్కువ సాంద్రత కలిగిన లిపోప్రొటీన్ లేదా చెడు కొలెస్ట్రాల్ చేరడం వేగవంతం చేస్తుంది. అందుకే ఫైబర్ అధికంగా ఉండే పండ్లు , కూరగాయలు మీ ప్లేట్‌లో ఎక్కువ భాగం ఉండేలా చూసుకోండి యువకులలో గుండెపోటుకు ప్రధాన ప్రమాద కారకం సిగరెట్. ధూమపానం చేయని వారితో పోలిస్తే రోజుకు ఒక ప్యాక్ తాగడం వల్ల గుండెపోటు వచ్చే ప్రమాదం రెట్టింపు అవుతుంది. సిగరెట్ పొగలోని రసాయనాలు రక్తం చిక్కగా , ధమనుల లోపల గడ్డలను ఏర్పరుస్తాయిజిమ్ , వ్యాయామం కూడా బాధ్యత వహిస్తాయి: చాలా మంది ప్రజలు తమ శరీర ఆకృతిని పొందడానికి జిమ్‌కు వెళ్తున్నారని భావిస్తారు, అయితే చాలా మంది జిమ్ ట్రైనర్‌లకు అర్హత లేదని కొట్టిపారేయలేము. వారికి ఆరోగ్య పరిస్థితి, వ్యాయామం గురించి తెలియదు. ప్రతిరోజూ ఎక్కువ జిమ్ చేయమని వారు మీకు సలహా ఇస్తున్నారు, ఇది మీకు సరికాదు.ఇదే కాకుండా, చక్కెర, సంతృప్త కొవ్వు , మీ గుండెకు హాని కలిగించే అనేక ఇతర టాక్సిన్స్ కలిగి ఉన్న అనేక ప్రోటీన్లను తీసుకోవాలని మీకు సలహా ఇస్తారు.ఎప్పటికప్పుడు స్క్రీనింగ్ పరీక్షను పూర్తి చేయండి కుటుంబ చరిత్రను ఎప్పుడూ విస్మరించవద్దు.. జిమ్ మెంబర్‌షిప్‌ని మీ మెడికల్ టెస్ట్‌కి జత చేయాలి. అర్హత కలిగిన జిమ్ ట్రైనర్‌ని మాత్రమే ఎంచుకోండి.


## రామ్ చరణ్ వెంటనే బహిరంగ క్షమాపణలు చెప్పాలి అయ్యప్ప జేఏసీ

హైదరాబాదం నటుడు రామ్ చరణ్ వేంటనే బహిరంగ క్షమాపణలు చెప్పాలని తెలంగాణ అయ్యప్ప జేఏసీ డిమాండ్ చేసింది. అయ్యప్ప మాలలో ఉండి దర్గాకు ఎలా వెళ్తారు ? ఏ ఆర్ రెహమాన్ కుట్ర పూర్వకంగానే రామ్ చరణ్ ని దర్గాకు వెళ్లమన్నారు. రామ్ చరణ్ రెహమాన్ ని కూడా తిరుపతి, శబరి లకు తీసుకరాగలరా ? ఒకపక్క పవన్ కళ్యాణ్ సనాతన ధర్మం గురించి పోరాడుతుంటే ఇంకోపక్క వాళ్ల అబ్బాయి అయ్యప్ప మాలలో దర్గాకు వెళ్ళాడు. రామ్ చరణ్ నుంచి సమాధానం కోసం నాలుగైదు రోజులు ఎదురు చూస్తాం. ఎలాంటి స్పందన లేకపోతే మా ఆందోళనను ఉధృతం చేస్తామని తెలంగాణ అయ్యప్ప జేఏసీ హెచ్చరించింది.

## మైండ్ స్పేస్ బిల్డింగ్ పై నుండి దూకి సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ ఆత్మహత్య

హైదరాబాద్- మాదాపూర్లో నవీన్ రెడ్డి అనే సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ మైండ్ స్పేస్ 13వ అంతస్తు పైనుంచి దూకేశాడు.
ఈ క్రమంలో అతడు అక్కడిక్కడే ప్రాణాలు విడిచాడు.. స్థానికుల సమాచారం మేరకు ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని పరిశీలించారు.
ఆత్మహత్యకు పాల్పడడానికి గల కారణాలపై ఆరా తీస్తున్నారు.
ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది

# కూటమికి కలిసొచ్చిన సమావేశాలు
# నిలదీసే అవకాశాన్ని వదులుకున్న ప్రతిపక్షం



అమరావతి, నవంబర్ 21, ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ముగిసాయి. సభకు వెళ్లినా ప్రధాన ప్రతిపక్షంగా గుర్తించకపోతే తమకు మాట్లాడే అవకాశం రాదు కాబట్టి సమావేశాలకు వెళ్లాల్సిన అవసరం లేదని వైసీపీ సమావేశాలను బహిష్కరించింది. దీంతో విపక్షం లేకుండానే ఏపీ అసెంబ్లీ సమావేశాలు పూర్తయ్యాయి. మండలిలో వైసీపీకి బలం ఉండటంతో బొత్స సత్యనారాయణ ఆధ్వర్యంలో ఆ పార్టీ సభ్యులు అసెంబ్లీ సమావేశాలకు హాజరయ్యారు. ఏపీ అసెంబ్లీ సమావేశాలకు హాజరు కాకూడదని వైసీపీ చివరి నిమిషంలో నిర్ణయం తీసుకుంది. గత ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో వైఎస్సార్సీపీ పార్టీ తరపున పోటీ చేసిన వారిలో కేవలం 11మంది సభ్యులు మాత్రమే గెలుపొందారు. ఎన్డీఏ కూటమి తరపున 164మంది గెలుపొందారు. ఏపీ అసెంబ్లీలో టీడీపీతో పాటు జనసేన, బీజేపీలకు కూడా ప్రాతినిథ్యం ఉంది. మూడు పార్టీలు కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయి. వైసీపీ తరపున 11మంది మాత్రమే సభ్యులు ఉండటంతో తమకు ప్రధాన ప్రతిపక్ష హోదా కావాలని ఆ పార్టీ డిమాండ్ చేసింది. ప్రతిపక్ష హోదాకు తగినంత మంది సభ్యుల బలం లేకపోవడంతో వైసీపీ తరపున గెలిచిన వారికి? సాధారణ ఎమ్మెల్యే హోదా మాత్రమే వర్తిస్తుందని అధికార పక్షం తేల్చేసింది. ప్రతిపక్ష హోదా కూడా లేకుండా సభకు హాజరు కావడానికి వైసీపీ విముఖత చూపింది. దీనికి తోడు అసెంబ్లీలో అధికార పార్టీ తమపై ప్రతీకారం తీర్చుకుంటుందనే అనుమానం ఆ పార్టీ బాధ్యుల్లో ఉంది. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా సభలో మాట్లాడే అవకాశం ఇవ్వరని, అధికార పార్టీ అడ్డు తగులుతుందనే అనుమానం ఆ పార్టీలో ఉంది. ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత 2014లో టీడీపీ, బీజేపీలు తొలి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయి. అప్పట్లో వైసీపీకి తగినంత బలం ఉన్నా ఆ పార్టీ నుంచి 23 మంది సభ్యులు టీడీపీలో చేరారు. 2019లో వైసీపీకి ఏకపక్షంగా మెజార్టీ లభించింది. 151 స్థానాల్లో వైసీపీ ఎమ్మెల్యేలు గెలుపొందారు. టీడీపీ నుంచి గెలిచిన వారిలో నలుగురు వైసీపీ పక్షం చేరిపోయారు. టీడీపీ కేవలం 23మందితో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. జనసేన నుంచి గెలిచిన ఒక్క సభ్యుడు కూడా అప్పట్లో వైసీపీ పక్షాన చేరిపోయాడు. 2019-24 మధ్య ఏపీ అసెంబ్లీలో వైసీపీ బలం ఏకపక్షంగా ఉండటంతో టీడీపీ మీద దూకుడుగా వ్యవహరించేవారు. వైసీపీ తీసుకునే ప్రతి నిర్ణయాన్ని టీడీపీ విమర్శించడం, న్యాయపరమైన అవరోధాలు కల్పించడం, శాసనసభలో వైసీపీ అమోదించిన బిల్లుల్ని మండలిలో బలమున్న టీడీపీ అడ్డుకోవడం సాధారణంగా జరిగేవి. ఓ దశలో ఏపీ అసెంబ్లీలో తమ బలం ఉన్నా మండలిలో మాట నెగ్గడం లేదని ఏకంగా శాసన మండలిని రద్దు చేయాలని జగన్ భావించారు. మండలితో వృధా ఖర్చు తప్ప ప్రజలకు ఉపయోగం లేదని తీర్మానం చేశారు. మండలి రద్దు నిర్ణయానికి కేంద్రం నుంచి సానుకూల స్పందన రాకపోవడంతో వెనక్కి తగ్గాల్సి వచ్చింది. మరోవైపు ఏపీలో ఘనమైన విజయాన్ని దక్కించుకున్నా రాజకీయంగా టీడీపీ మీద పోరాటంలో వైసీపీకి ఇబ్బందులు తప్పేవి కాదు. దీంతో విమర్శలు, ఆరోపణలు శృతి మించేవి. చివరకు 2021 నవంబర్‌లో ఏపీ అసెంబ్లీ సమావేశాలకు రానని, ముఖ్యమంత్రిగానే మళ్లీ సభలో అడుగుపెడతానని టీడీపీ అధ్యక్షుడు సభ నుంచి వాకౌట్ చేశారు. రెండున్నరేళ్ల తర్వాత 2024ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత అసెంబ్లీలో అడుగుపెట్టారు. ఏపీ అసెంబ్లీలో గతంలో జరిగిన పరిణామాలు పునరావృతం అవుతాయనే ఉద్దేశమో మరో కారణమేదైనా ఉందో స్పష్టంగా వెల్లడించకపోయినా శాసనసభకు రావడానికి జగన్ విముఖత చూపారు. అసెంబ్లీలో ఎమ్మెల్యేగా ప్రమాణం చేయడానికి కూడా అతి కష్టమ్మీద హాజరయ్యారు. సభలో తనను టీడీపీ అవమానించేలా వ్యవహరిస్తుందనే ఆలోచనతో ఆయన వారికి ఎదురు పడటానికి కూడా ఆసక్తి చూపలేదుతాజాగా ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా సభలో బడ్జెట్ కేటాయింపులు, పథకాల అమలు తీరును నిలదీసే అవకాశాన్ని కూడా జగన్ వదులుకున్నారు. అసెంబ్లీ జరిగే సమయంలో ప్రతిరోజు మీడియా సమావేశాలను నిర్వహిస్తానని ప్రకటించారు. సభలో తమకు మాట్లాడే అవకాశం ఎటూ ఇవ్వరు కాబట్టి తమ గొంతు బయట వినిపిస్తామని ప్రకటించారు. అయితే దానిని కూడా జగన్ ఆచరణలో అమలు చేయలేదు. అసెంబ్లీ సమావేశాలకు జగన్ హాజరై ఉంటే పరిస్థితి మరో రకంగా ఉండేది. సభలో మాట్లాడే అవకాశం వచ్చేదా లేదా అన్నది పక్కన పెడితే అధికారాన్ని కోల్పోయిన తర్వాత తొలిసారి సభలో కూటమి ప్రభుత్వాన్ని నిలదీసే అవకాశాన్ని మాత్రం జగన్ జారవిడుచుకున్నారు. అసెంబ్లీ సమావేశాలకు రాకుండా అసెంబ్లీ వెలుపల కూటమిపై విమర్శల దాడి చేయకుండా టీడీపీ పన్నిన వ్యూహంలో జగన్ శిబిరం చిక్కుకుంది. గత కొద్ది రోజులుగా పెద్ద సంఖ్యలో జరుగుతున్న సోషల్ మీడియా కార్యకర్తల అరెస్టులతో వైసీపీ ఉక్కిరిబిక్కిరి అవుతోంది. ఆ పార్టీ కోసం సోషల్‌మీడియాలో ప్రత్యర్థులపై దాడి చేసే ప్రధానమైన వారిని గుర్తించి కేసులు పెట్టడంతో వైసీపీ ఆత్మరక్షణలో పడింది. దీంతో ఏపీ అసెంబ్లీ - బడ్జెట్ అంశం పక్కదారి పట్టింది. ఓ దశలో వైసీపీ కార్యకర్తల కోసం బాధితులను పరామర్శించేందుకు జగన్ రెడీ అయినట్టు కూడా ప్రచారం జరిగినా ఆ తర్వాత జిల్లాల వారీగా ముఖ్య నాయకులకు ఆ బాధ్యతలు అప్పగించారు. జగన్ అసెంబ్లీకి రాక పోవడంతో సభలో పోరాడే అవకాశాన్ని విడుచుకున్నారు. అసెంబ్లీలో పోరాడి, మైక్ ఇవ్వకపోతే అప్పుడు తను సభ నుంచి వెళ్లిపోతే కనీసం పోరాడినట్టు చెప్పుకోవడానికి ఉండేది. ముందే అస్త్ర సన్యాసం చేశాడు. దీనికి తోడు జగన్ రాకపోవడంతో సభలో దూషణలు, బూతులు లేకుండా చర్చ జరుగుతోందని అధికార పార్టీ చెప్పుకోడానికి అవకాశం దొరికింది. బడ్జెట్‌లో టీడీపీ కూటమి కీలక హామీల కేటాయింపుల విషయం వాస్తవానికి రచ్చ జరుగుతుంది. కానీ ఈ సారి దాని గురించి మాట్లాడలేదు. జనంలో కూడా ఎన్నికల హామీల అమలుపై పెద్దగా చర్చకు రాలేదు. దీంతో టీడీపీ కూటమి ఊపిరి తీసుకునే అవకాశం దొరికినట్టైంది. సోషల్ మీడియా అరెస్టులు వైసీపీపై చాలా ప్రభావం చూపించాయి. చాలా మంది తమ అకౌంట్లు క్లోజ్ చేశారు. బహిరంగ క్షమాపణలు చెప్పారు. చంద్రబాబు అసెంబ్లీ సమావేశాల సమయంలోనే సోషల్ మీడియా కార్యకర్తల అరెస్టుల అంశం ఎత్తుకోకపోయినా జగన్ సభకు రాకపోవడం, అరెస్టులు ఏకకాలంలో కూటమి కలిసొచ్చాయి.

# రోజాకు రియల్ సినిమా..



తిరుపతి, నవంబర్ 21, మాజీమంత్రి ఆర్కే రోజా మరోసారి వార్తల్లోకి ఎక్కారట. ఆమె గతంలో పనిచేసిన పర్యాటక శాఖలోని అవకతవకలు ఒక్కొక్కటిగా బయటకు రావటంతో? ఆ శాఖ ఇమేజ్ దెబ్బతిందనే వార్తలు గుప్పుమంటున్నాయి. 2019లో ఎమ్మెల్యేగా గెలిచాక.. రోజాకు ఏపీఐఐసీ ఛైర్మన్‌గా రెండున్నర సంవత్సరాలు అవకాశాన్ని జగన్ కల్పించారు. అనంతరం రెండున్నర ఏళ్ల తర్వాత మంత్రివర్గాన్ని మార్చిన జగన్.. రోజాకు టూరిజం, క్రీడాశాఖ మంత్రిగా ప్రమోషన్ ఇచ్చారు. ఇంత అవకాశం ఉన్నా.. రోజా.. తన పదవీ కాలంలో అటు నియోజకవర్గానికి గానీ.. ఇటు రాష్ట్రానికి కానీ.. తన శాఖ ద్వారా ప్రగతి చూపలేదనే విమర్శలను మూటగట్టుకున్నారట. మంత్రి హయాంలో మేడమ్.. తిరుమలకు దర్శనానికి రావడం.. బయటకు వచ్చిన తర్వాత చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లపై తీవ్రస్థాయిలో విరుచుకుపడటం తప్ప చేసిందేమీ లేదనే వాదనలు.. సొంత పార్టీలోనే వినిపించాయట. తిరుమల కొండపై రాజకీయాలు మాట్లాడితే కేసులు పెట్టాలని ఏకంగా పాలకమండలి సమావేశంలో తీర్మానం పెట్టేంత పరిస్థితి వచ్చిందంటే.. పరిస్థితి అర్థం చేసుకోవచ్చని రాజకీయవర్గాలూ ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నాయి. దీనికి తోడు ఆమె వ్యక్తిగత ఫోటోగ్రాఫర్ గొల్ల మండపం వద్ద శిలువ ధరించటమే కాకుండా.. దానిని ఆలయం ఎదుట ప్రదర్శించినా కనీసం దీనిని ఖండించలేదనే ఆరోపణలు ఉన్నాయి. దీంతో పాటు టూరిజంశాఖ మంత్రిగా.. తిరుపతిలోని శ్రీవారి పాదాల చెంత టూరిజం కార్యాలయంలో.. క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని వివాదాలకు కేంద్ర బిందువు అయ్యారనే అపవాదనూ మూటగట్టుకున్నారని సొంత పార్టీలోనే చర్చ సాగిందట. దీనికి తోడు ఆమె మంత్రిగా ఉన్న సమయంలో ఏడు కొండల కింద ముంతాజ్ అనే స్టార్ హోటల్‌కు అనుమతులు మంజూరు చేసి మరో వివాదంలో రోజా ఇరుక్కున్నారట. అన్నింటికంటే మరో వివాదం ఆమెపై ఉందని పొలిటికల్ వర్గాల్లో చర్చసాగుతోందట. తిరుమల శ్రీవారి దర్శనానికి సంబంధించి.. ఏపీ, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక రాష్టాలకు చెందిన టూరిజం శాఖకు 300 రూపాయల ప్రత్యేక ప్రవేశదర్శనం టికెట్లను.. ప్రతిరోజూ 3వేల500 కేటాయించే వారు. ఎక్కువగా తమిళనాడు, కర్ణాటక భక్తులు వచ్చే వారట. దీంతో ఏపీ టూరిజం అనేక అక్రమాలకు పాల్పడిందని విజిలెన్స్.. రాష్ట ప్రభుత్వానికి ఇచ్చిన నివేదికలో బయటపడిందట. దీనిపై అప్రమత్తం అయిన నాటి పాలక మండలి వాటిని పూర్తిగా రద్దు చేసిందట. మరోవైపు.. టూరిజంశాఖకు లీజు బస్సులు నడుస్తున్నాయి. ఇవి చాలా వరకూ ఎక్కడా తిరగడం లేదని సమాచారం. కేవలం తిరుమల టికెట్లు బుక్ చేసి.. బస్సులు తిప్పినట్లు.. దానికోసం అద్దెలు పెద్ద ఎత్తున చెల్లించినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయట. మాజీ సీఎం జగన్‌కు అత్యంత సన్నిహితుడిగా ఉన్న ధనుంజయ్‌రెడ్డి బావమరిది గిరిధర్ రెడ్డి..తిరుపతి జిల్లా టూరిజం శాఖ అధికారిగా ఉంటూ.. అనేక దందాలు సాగించారనే ఆరోపణలూ ఉన్నాయి. ఆర్టీసీ డిపో మేనేజర్ అయిన సదరు ఉద్యోగిని డిప్యూటేషన్‌పై టూరిజంశాఖ తీసుకువచ్చారట. ఆయనతో పాటు ఉమ్మడి చిత్తూరు, కడప జిల్లాల రీజియన్ అదికారిగా.. పుంగనూరు నియోజకవర్గానికి చెందిన ఓఖఆను నియమించటంతో.. ఇద్దరూ అడ్డగోలుగా దందాలు చేశారని అనేక ఫిర్యాదులు ఉన్నాయట. తిరుమల శ్రీవారి దర్శనం ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్లు బుక్ చేసుకున్న వారితో పాటు రాయచోటికి కూడా టూరిజం బస్సులు నడిపినట్లు లెక్కలు చూపించారట. దీంతో ఎన్నడూ లేని విధంగా కొత్త విషయాలు బయటకు రావటంతో.. సొంత పార్టీలో నాడు చర్చలు సాగాయనే టాక్ నడిచినట్లు తెలుస్తోంది. దీపం ఉండగానే ఇళ్లు చక్కబెట్టుకోవాలనే విధంగా వీరంతా వ్యవహరించనట్లు ఆధారాలతో సహా బయటకు రావటంతో.. రోజా మరిన్ని చిక్కుల్లో పడ్డారట. టూరిజం శాఖ నుంచి ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్లు.. మొదటినుంచి స్కామ్‌లా మారాయనే ఆరోపణలు ఉన్నాయట. చివరికి ఆర్టీసీ ని కూడా ఇందులో భాగం చేశారనే అపవాదు ఉందట. రాష్టంలోని వివిధ ప్రాంతాల నుంచి టికెట్లు బుక్ చేసుకున్న రికార్డులు క్రియేట్ చేసి.. అప్‌అండ్ డౌన్ ఛార్జీలతో పాటు శ్రీవారి దర్శనం టికెట్‌ను ఇందులో కలిపారట. ఈ విధంగా టికెట్లు బుక్ చేసుకున్న వారు చాలామందీ.. స్వామి వారి దర్శనానికి మాత్రమే వచ్చి బస్సుల్లో మాత్రం ప్రయాణం చేసేవారు కాదట. ఈ టికెట్లను టూరిజం సిబ్బంది.. అయా బస్సు డ్రైవర్ కండక్టర్లతో ముందుగానే అందించి.. పాత టిక్కెట్ల రసీదులతో సొమ్ములు దోచుకున్నారనే వార్తలు కూడా గుప్పుమంటున్నాయి. ఈ విధంగా ఖీఅ ఆదాయానికీ.. గండికొట్టినట్లు ఆరోపణలు ఉన్నాయట. అదే విధంగా అద్దె బస్సులు నడిపినట్లు రికార్డులు చూపించి..డబ్బులు దండుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ముఖ్యంగా చెన్నై, హైదరాబాద్‌తో పాటు తిరుపతిలో ప్రత్యేకంగా కౌంటర్లు పెట్టి ఈ వ్యవహారం నడిపినట్లు విజిలెన్స్ విచారణలో బయటపడటంతో ప్రభుత్వ పెద్దలే నాడు కంగుతిన్నారనే వార్తలు వినిపించాయి. శిల్పారామంలో అక్రమదందాలు, టూరిజం హోటల్స్, బార్లులో అడ్డగోలు వ్యవహారాలు నడిచినా.. ఏ రోజూ తన శాఖలపై నాటి మంత్రి రోజా.. రివ్యూ చేసిన దాఖలాలు కూడా లేవనే టాక్ నడుస్తోంది. దీంతో ఇష్టారాజ్యంగా సిబ్బంది. దందాలు నడిపిన పరిస్థితి ఏర్పడిందని తెలుగుదేశం నేతలు ఆరోపిస్తున్నారు. ఏపీ టూరిజం శాఖ ఎఫెక్ట్.. మిగతా రాష్ట్రాల భక్తులకు శాపంలా మారిందట. మిగతా రాష్టాలకు చెందిన భక్తులకు ప్రత్యేక ప్రవేశ దర్శనాలు రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంది. మరోవైపు.. తిరుమల శ్రీవారి పాదాలచెంత గతంలో కిరణ్ కూమార్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు దేవలోక్ ప్రాజెక్టుకు.. తిరుమల కొండల కింద జూపార్క్ కోసం అలిపిరికి మధ్యలో 22 ఎకరాలు కేటాయించారు. అయినా ప్రాజెక్టు నిర్వహణ ప్రారంభం కాలేదు. అప్పట్లో కిరణ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో జూపార్క్ సమీపంలో శంకుస్థాపన కూడా చేశారట. ఐతే.. ఈ ప్రాంతంలో విలువైన ఎర్రచందనం చెట్లు నరికివేశారట. దేవలోక్ రాలేదు..స్టేడియం కట్టింది లేదు. తర్వాత ఆ భూముల్లోని ఏడు ఎకరాలను ఏకంగా ముంతాజ్ పేరుతో హోటల్ నిర్మించడానికి అనుమతులు ఇచ్చారట. దీంతో వివాదం కాస్తా ముదిరి పాకాన పడిందనేది రాజకీయవర్గాల మాట. మొదట ఆ భూముల్ని ఒబెరాయ్ గ్రూప్‌కు ఇస్తున్నట్లు టూరిజం శాఖ వెల్లడించిందట. తర్వాత ఆ ప్రాంతంలో ముంతాజ్ పేరుతో హోటల్ నిర్మాణం చేస్తూ బోర్డు పెట్టడంతో భక్తులు అవాక్కు అయ్యారట. ఆన్‌లైన్‌లో అప్పటి సీఎం శంకుస్థాపన కూడా చేసేశారట. అయితే స్టార్ హోటల్ పేరు ముంతాజ్ కావడం అందులోనూ.. స్పా సెంటర్‌తో పాటు బార్ అండ్ రెస్టారెంట్, నాన్ వెజ్ హోటల్ అని తెలియటంతో స్వామివారి భక్తులతో పాటు హిందూ ధార్మిక సంఘాలు కూడా గళం విప్పాయట. ఇన్ని తెలిసినా.. వారానికి ఓసారి శ్రీవారికి పరమభక్తురాలిగా ఉండే రోజా.. దర్శనానికి వచ్చి కనీసం అభ్యంతరం చెప్పలేదని.. సొంతపార్టీలోనే వార్తలు గుప్పుమన్నాయట. అధికారం మారడంతో ముంతాజ్ హోటల్స్‌పై.. తీవ్రమైన చర్చ సాగింది. అనంతరం ముంతాజ్ పేరు తొలగించి.. ట్రెండింట్ పేరుతో హోటల్ నిర్మాణాన్ని ఒబెరాయ్ గ్రూప్ మొదలపెట్టింది. ముంతాజ్ అనే పేరు ఉన్నప్పుడు ఆ శాఖ మంత్రిగా రోజా.. ఏనాడూ స్పందించిన దాఖలాలు లేవని? చాలామంది భక్తులూ పెదవివిరిచారు. దీనిపై మంత్రిగా ఉన్న రోజా ఎందుకు మౌనం వహించారో.. తెలియదంటూ రాజకీయవర్గాలూ ప్రశ్నిస్తున్నారు. ఏపీఐఐసీ ఛైర్మన్‌గా ఉన్నప్పుడు.. సొంత నియోజకవర్గంలోని వడమాలపేట, విజయపురం మండలాల్లో పరిశ్రమల కోసం స్థల సేకరణ చేయించారు. అయినా అక్కడకు ఒక్కటంటే ఒక్క పరిశ్రమ వచ్చిన దాఖలాలు లేవు. ఉన్న పరిశ్రమలు కూడా పోయాయని స్థానికులే ఆవేదన వ్యక్తం చేస్తున్నారట. దీంతో పాటు వడమాలపేట మండలంలోని భూములను.. తిరుమల తిరుపతి దేవస్థానం ఉద్యోగస్థుల కోసం కేటాయించారు. మరోవైపు.. నాడు మంత్రిగా ఉన్న రోజా.. కార్యాలయానికి ఎయిర్ పోర్టు వద్ద రెండు ఎకరాల భూమి కేటాయించారనే విమర్శలనూ ఎదుర్కొన్నారు. క్రీడాశాఖ మంత్రిగా పనిచేసిన రోజా.. జగన్.. జన్మదినోత్సవాలకు అడుదాం ఆంధ్రా పేరుతో హడావిడి చేయడం తప్ప.. రాష్ట స్థాయిలో క్రీడాకారులకు సరైన శిక్షణ శిబిరాలు నిర్వహించనే లేదట. ఫెడరేషన్ పేరుతో క్రీడలు నిర్వహించినా ఎక్కడా వాటికి గుర్తింపు లభించలేదట. చాలామంది క్రీడాకారులు పోటీలో పాల్గొని విజయం సాధించినా.. వారికి ఎలాంటి గుర్తింపులేదని.. చివరకు ఉన్నతచదువులకు కూడా ఇవి ఉపయోగపడలేదని చాలా మందీ ఆవేదవ వ్యక్తం చేశారట. మొత్తంమీద మాజీమంత్రి రోజా ఎఫెక్ట్‌తో సీరియస్‌గా స్పందించాల్సిన పరిస్థితి ఏర్పడిందని రాజకీయ నిపుణులు చెబుతున్నారు. అటు శాఖమీద పట్టు తెచ్చుకోలేకపోగా.. నోటి దురుసుతో పార్టీకి నష్టం చేకూర్చారని అటు పార్టీలోనూ చర్చ సాగుతోందట. భవిష్యత్‌లో మరెన్ని వివాదాలు బయటకు వస్తాయోనని పార్టీ వర్గాల్లోనూ చర్చ సాగుతోంది.

# వలంటీర్ వ్యవస్థ కథ ముగిసినట్టే

గుంటూరు నవంబర్ 21,ఆంధ్రప్రదేశ్‌లో వలంటీర్ల వ్యవస్థ ఉనికిపై ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. అసలు ఆ వ్యవస్థ ఉనికిలో లేదని తేల్చి చెప్పింది. 2023 సెప్టెంబర్‌లో రెన్యువల్ చేయాల్సి ఉన్నప్పటికీ అప్పటి ప్రభుత్వం పట్టించుకోలేదని అన్నారు. జగన్ ప్రభుత్వమే ఆ వ్యవస్థను నాశనం చేసిందని మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి చెప్పుకొచ్చారు. శాసన మండలిలో వలంటీర్ వ్యవస్థపై తీవ్ర చర్చ జరిగింది. అధికార ప్రతిపక్షాల మధ్య వాదోపవాదాలు జరిగాయి. మంత్రి విరాంజనేయస్వామి, మాజీ మంత్రి, మండలిలో ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ మధ్య హీట్ డిస్కషన్ నడిచింది. వలంటీర్ల వ్యవస్థ, వారికి ఇవాల్సిన జీతాలపై వైసీపీ సభ్యులు ప్రశ్నలు అడిగారు. ఈ వ్యవస్థను వైసీపీ ప్రభుత్వం జీవో 5 ద్వారా తీసుకొచ్చారని మంత్రి వివరించారు. 2023 సెప్టెంబర్ అసలు జీవోనే ఇష్యూ చేయలేదని తెలిపారు. అప్పటి వరకు ప్రతి ఏడాది రెన్యువల్ చేస్తూ వచ్చిన ప్రభుత్వం 2023లో మాత్రం రెన్యువల్ చేయలేదని వివరించారు. అసలు ఆ వ్యవస్థనే కొనసాగించలేదు. లేని వారితో రాజీనామాలు చేయించారన్నారు. లేని వాళ్లను చూపించి ఎన్నికల కోడ్ పేరుతో డ్రామాలు ఆడారన్నారు. రెన్యువల్ చేసి జీతాలు పెంపును అమలు చేద్దామని చూస్తే అసలు విషయం వెలుగులోకి వచ్చిందన్నారు మంత్రి డోలా. ఇప్పుడు సాంకేతిక కారణాలతో వారిని కొనసాగించలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. వారు ఉద్యోగాల్లో లేకపోయినప్పటికీ మే నెల వరకు జీతాలు ప్రభుత్వం ఖజానా నుంచి ఇచ్చారని తెలిపారు. బొత్స సత్యనారాయణ స్పందిస్తూ... వ్యవస్థ ఉందని దాన్ని రెన్యువల్ చేస్తే సరిపోతుందని అన్నారు. ఎన్నికల కారణంగా ఉత్తర్వులు ఇవ్వలేకపోయి ఉండొచ్చని దాన్ని ఇప్పటి ప్రభుత్వం కొనసాగించడంలో అభ్యంతరం ఏంటని ప్రశ్నించారు. దానికి స్పందించిన మంత్రి డోలా... 2020 నుంచి ఏటా రెన్యువల్ జీవోలు ఇస్తూ వచ్చిన జగన్ ప్రభుత్వం 2023లో జీవో ఇవ్వడానికి వచ్చిన అభ్యంతరం ఏంటని ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో ఓడిపోతామని ముందే జగన్ గ్రహించారని అందుకే జీవో ఇవ్వలేదని అన్నారు.

## వలస కార్మికులకు ప్రత్యేక వైద్య శిబిరం

నల్గొండ నకిరేకల్ ప్రభుత్వ ఆసుపత్రిలో వచ్చేవారం ఇతర ప్రాంతాల నుండి వచ్చిన వలస కార్మికుల కు ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి నకిరేకల్ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ ను ఆదేశించారు. బుధవారం సాయంత్రం ఆమె నకిరేకల్ లోని ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ఆసుపత్రిలోని క్యాజువల్టీని సందర్శించి రికార్డులను తనిఖీ చేశారు. ప్రతిరోజు ఆసుపత్రికి వస్తున్న ఇన్ పేషెంట్ల సంఖ్య ,అవుట్ పేషెంట్లు, ఎమర్జెన్సీలో చేరుతున్నవారి సంఖ్య, తదితరు వివరాలను ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శోభారాణిని అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి రిజిస్టర్లు నిర్వహిస్తున్నారని, ఆసుపత్రి సేవలు ఎలా అందిస్తున్నారని తెలుసుకున్నారు . అనంతరం లేబర్ రూమ్ ను సందర్శించి ప్రసవాల పరిస్థితిపై ఆరా తీశారు. ప్రసవం ముందు గర్భిణీల కు ఇస్తున్న కౌన్సిలింగ్, సాధారణ, సిజేరియన్ ప్రసవాలపై వివరాలను అడిగారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆసుపత్రి మొత్తాన్ని పరిశీలించారు. ఇతర ప్రాంతాల నుండి నకిరేకల్ పరిసర ప్రాంతాలలో కంపెనీలలో పనిచేస్తున్న కార్మికుల కోసం ప్రత్యేకించి వచ్చేవారం ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయాలని, ఈ శిబిరంలో అన్ని రకాల పరీక్షలు నిర్వహించాలని డాక్టర్లను ఆదేశించారు.
అనంతరం పక్కనే నిర్మాణంలో ఉన్న నూతన ఆసుపత్రి భవనాన్ని పరిశీలించారు. కొత్త భవన నిర్మాణాన్ని వేగవంతం చేసి సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు . తహసిల్దార్ జమీరుద్దీన్, ఆసుపత్రి వైద్యులు, తదితరులు ఉన్నారు

## ప్రాణం పోతుంది రక్షించండి అని వేడుకున్నా సహాయం చేయని జనం
## వీడియోలు, ఫోటోలు తీసుకుంటు టైం పాస్
## నిండు ప్రాణం బలి

మేడ్చల్ హైదరాబాద్ - కీసర ఔటర్ రింగ్ రోడ్డు సమీపంలో రాంపల్లి చౌరస్తా వద్ద వరంగల్ జిల్లాకి చెందిన ఎలందర్ (35) అనే వ్యక్తి తాను నిర్మిస్తున్న ఇంటిని చూసేందుకు స్కూటీ పై వెళ్తుండగా వెనుక నుండి వచ్చిన లారీ ఢీ కొట్టి కింద పడ్డాడు. స్థానికులు గమనించి కేకలు లారీని ఒక్కసారిగా రివర్స్ చేయడంతో ఎలందర్ రెండు కాళ్ల పై నుండి వెళ్ళింది, రెండు కాళ్ళు నుజ్జు నుజ్జు అయ్యాయి. రక్తం మడుగులో ఉన్న ఎలందర్ నొప్పితో అల్లాడుతూ తనను కాపాడమని వేడుకున్నాడు అక్కడ ఉన్న జనం ఫోటోలు, వీడియోలు తీస్తూ 108 వెహికల్ వచ్చే వరకు గడిపారు. 108 వచ్చి ఆసుపత్రికి తరలించే లోపు ఎలందర్ మృతి చెందాడు. మృతునికి ఇద్దరు చిన్నపిల్లలు, భార్య ఉన్నారు.

# కిమిడికి జిల్లా పరిషత్..?



విజయనగరం, నవంబర్ 21,కిమిడి నాగార్జున.. ఉమ్మడి విజయనగరం రాజకీయాల్లో ఆయన పేరు తెలియని వారు ఉండరంటే అతిశయోక్తి కాదు. 2019లో చీపురుపల్లిలో టీడీపీ నుంచి మాజీ మంత్రి, ప్రస్తుత శాసనమండలి విపక్ష నాయకుడు బొత్స సత్యనారాయణపై పోటీ చేసి ఓడిపోయిన నాగార్జున.. వైసీపీ వేధింపులను తట్టుకుంటూ అయిదేళ్లు అక్కడ బొత్స అక్రమాలను ఎండగడుతూ పార్టీ బలోపేతానికి క?షి చేశారు. 2014లో అదే చీపురపల్లి నుంచి బొత్సపై గెలిచి మంత్రిగా పని చేసిన కిమిడి మృణాళిని రాజకీయ వారసత్వాన్ని అంది పుచ్చుకున్న ఆయన గత ఎన్నికల్లో విజయం సాధించడానికి పెద్ద కసరత్తే చేశారు.విజయనగరం జిల్లా టీడీపీ అధ్యక్షుడిగా జిల్లాలో బొత్స ఆధిపత్యానికి గండి కొట్టడానికి అలుపెరుగని పోరాటం చేసిన కిమిడి నాగార్జునకు గత ఎన్నికల్లో టీడీపీ టికెట్ ఖాయమని, ఖచ్చితంగా ఆ యువనేత. బొత్సాకి చెక్ పెడతారని తెలుగుతమ్ముళ్లు భావించారు. అయితే ఎన్నికలు వచ్చేసరికి పెదనాన్న కిమిడి కళా వెంకట్రావు రూపంలో ఎమ్మెల్యే టికెట్ కి అడ్డుపుల్ల పడింది. తనను కాదని శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్లకు చెందిన కళా వెంకట్రావుకి చీపురుపల్లి టికెట్ ఇవ్వడంతో నాగార్జున తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. నారా లోకేశ్ టీమ్‌లో మెంబర్ అయిన నాగార్జున అధిష్టానం బుజ్జగింపులతో మెత్తబడ్డారు . చంద్రబాబే తమ నాయకుడంటూ.. స్టార్ క్యాంపెయినర్‌గా ఉత్తరాంధ్రలో ప్రచారం చేశారు . పార్టీ అధికారంలోకి వచ్చింది . నాగార్జున నామినేటెడ్ పోస్టు గ్యారంటీ అని భావించారు . ఫస్ట్ లిస్టులోనే కిమిడి నాగార్జున పేరుంటుందని ఆయన అనుచరులు ఆశగా ఎదురు చూశారు. అయితే నామినేటెడ్ పదవుల రెండో జాబితాలో కూడా ఆయనకు స్థానం దక్కలేదు. ఎన్నికల ముందు నాగార్జునకు న్యాయం చేస్తామని స్పష్టమైన హామీ ఇచ్చిన అధిష్టానం ఎలాంటి ప్రాధాన్యత ఇవ్వకపోవడంతో ..దీంతో ఉమ్మడి జిల్లా పొలిటికల్ సర్కిల్స్‌లో ఆయన ఫ్యూచర్‌పై హాట్ హాట్ చర్చలు జరుగుతున్నాయి.ఎక్కడ చూసినా నాగార్జునకి మళ్ళీ అన్యాయం జరిగింది అన్న చర్చ మొదలయింది . విజయనగరం యాస లో చెప్పలంటే పాపం ఆ గుంటడికి మళ్ళీ అన్యాయం జరిగింది. ఈ సారీ ఏటీ ఇవ్వలేదు. నిజంగా పని సేసినోడికి ఎపుడూ న్యాయం జరగదు. ఆల పెదనాన్న కళా వెంకటరావు గానీ సెడ గొడతండేటి అని నాగార్జునపై తెగ జాలి కురిపించేస్తున్నారు. మరోవైపు నాగార్జున ఇటీవల కాలంలో నియోజకవర్గంలో ఎక్కడా కనపడటం లేదు. పూర్తిగా విశాఖకే పరిమితమై, అపుడప్పుడూ జిల్లా పార్టీ అధ్యక్షుని హోదాలో జిల్లాల జరిగే కార్యక్రమాల్లో మాత్రం కనిపిస్తున్నారు.నాగార్జున చీపురుపల్లికి రాకపోవడానికి ఎమ్మెల్యే తనయుడి హోదాలో కిమిడి కళా వెంకటరావు కొడుకు రామ్‌మల్లిక్ నాయుడు నియోజకవర్గాన్ని అంటి పెట్టుకొని ఉండడమే అంటున్నారు . కళా వెంకట్రావు పూర్తిగా రాజాంలో పూర్తిగా మకాం వేస్తే.. రామ్‌మల్లిక్ నియవజకవర్గంలో వ్యవహారాలు చక్కపెడుతున్నారంట . దాంతో అభిప్రాయ భేదాలు ఎందుకులే అనుకున్నారేమో.. నాగార్జున చీపురుపల్లి వైపు కన్నెత్తి చూడడం మానేశారు. ఓ పక్క ఎమ్మెల్యే టికెట్ లేదు, మరోవైపు నామినేటెడ్ పదవీ లేదు , ఇంకో వైపు నియోజకవర్గంలో పర్యటించే అవకాశం లేదు. దీంతో నాగార్జున భవిష్యత్తుపై జిల్లా వ్యాప్తంగా తెగ చర్చించుకుంటున్నారు. అయితే టీడీపీ అధిష్టానం ఆయనకి సరైన సమయంలో సరైన పదవి కట్టబెడుతుందన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది. ప్రజలతో మమేకమయ్యే పదవినే ఇస్తారు తప్ప , కార్పొరేషన్ ఛైర్మన్ పదవులు లాంటివి ఆయన సత్తాకి సరైనవి కాదనే వాదనలు వినిపిస్తున్నాయి. ఆ క్రమంలో వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో జడ్పీ ఛైర్మన్ పదవి ఆయననే వరించే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయనే టాక్ నడుస్తోంది.జిల్లా పార్టీ అధ్యక్షుడిగా ఆయనకు అదే సరైన పదవి అని పార్టీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి . ఒకవేళ జడ్పీ ఛైర్మన్ పదవి రిజర్వ్‌డ్ కోటాలోకి వెళ్లే ఎమ్మెల్సీగా అవకాశం దక్కొచ్చని ఆయన అనుచరవర్గం లెక్కలు వేసుకుంటుంది. . చట్టసభలకి వెళ్లాలని అమెరికాలో ఉద్యోగం కూడా వదులుకొని , పార్టీకోసం శ్రామికుడిలా పని చేసిన నాగార్జునకి కూటమి ప్రభుత్వం ఎలాంటి పదవి కట్టబెడుతుందో అనే ఆసక్తి అందరిలో కనిపిస్తుంది. చూడాలి చంద్రబాబు, లోకేష్ లు నాగార్జునను హీరోని చేస్తారో , జీరోగా మిగుల్చుతారో.

## డ్వాక్రా మహిళలకు డ్రోన్ పైలట్ శిక్షణ

నెల్లూరు, నవంబర్ 21 ఆంధ్రప్రదేశ్‌లో డ్వాక్రా సంఘాలకు డ్రోన్ పైలట్ శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాట్లు పూర్తి చేసింది ప్రభుత్వం. ఈ మధ్య ఏర్పాటు చేసిన డ్రోన్ సదస్సులో హామి ఇచ్చినట్టుగా ప్రతి గ్రామంలో ఎంపిక చేసిన మహిళలను ఇందులో శిక్షణ ఇస్తారు. దీంతో వ్యవసాయ పనుల్లో కూలీల కొరతను అధిగమించడమే కాకుండా, రైతుల డబ్బులు ఆదా చేసేలా యంత్రాగాన్ని సిద్ధం చేస్తోంది. ఈ కాలంలో వ్యవసాయం అంటే చిన్న విషయం కాదు. పంట పండించేందుకు సిద్ధమైనప్పటి నుంచి ఆ పంట ఇంటికి వచ్చే వరకు కూడా ఎన్నో కష్టనష్టాలు ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఖర్చు, కూలీల కొరత, గిట్టుబాటు ధర ఈ మూడే నేటి తరం రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు. వీటి కారణంగానే రైతు వ్యవసాయానికి దూరం అవుతూ వస్తున్నాడు. అందుకే ఇలాంటి పరిస్థితి రాకుండా ఉండేందుకు ప్రభుత్వం సరికొత్త వ్యూహంతో ముందుకెళ్తోంది కూలీల, ఖర్చులు తగ్గించేందుకు ప్లాన్స్ వేస్తోంది. అందులో భాగంగా ఎరువులు పిచికారీ చేయడం లాంటి పనులు చేసే కూలీలు దొరకడం కష్టం. రోజుల తరబడి చేయించాల్సి ఉంటుంది. ఇలాంటి వాటికే కనిపించకుండానే ఖర్చు ఎక్కువ అవుతుంది. అందులో వీటి వాడకం కూడా మోతాదుకు మించడమో లేకపోతే తగ్గడమో జరుగుతుంది. ఇలాంటి బెడద లేకుండా ఉండేందుకు ప్రభుత్వం డ్రోన్‌లను రంగంలోకి దించుతోంది. ప్రతి గ్రామంలో వ్యవసాయ పనులకు డ్రోన్స్ వినియోగించేలా ప్రయత్నాలు ప్రారంభించిది. ఈ బాధ్యతను డ్వాక్రా సంఘాలకు ఇవ్వబోతోంది. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నమో డ్రోన్ దీదీ కార్యక్రమాన్ని పక్కగా అమలు చేయాలని భావిస్తోంది. దీని కోసం డ్వాక్రా సంఘాల్లోని మహిళలను ఎంపిక చేసి డ్రోన్ శిక్షణ ఇవ్వాలని నిర్ణయించింది. ఈ మేరకు లబ్దిదారులను ఎంపిక చేయాలని డీఆర్డీఏ అధికారులకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఇలా ఎంపికైన వారికి రాయితీపై డ్రోన్లు సరఫరా చేయనుంది. ఈ సీజన్ నుంచే డ్రోన్లు మంజూరు చేసే అవకాశముందని తెలుస్తోంది. దీని ద్వారా మహిళలకు జీవనోపాదితోపాటు రైతుల ఖర్చులు కూడా తగ్గుతాయని అంటున్నారు. అంతే కాకుండా మందులు పిచికారీ చేసేటప్పుడు కూలీలు అస్వస్థతకు గురయ్యే ప్రమాదం ఉంది. వాటి బారి నుంచి కూడా రక్షించుకోవచ్చు. కొన్నిసార్లు ఏపుగా పెరిగిన చేల్లోకి రైతులు, కూలీలు వెళ్లి మందులు చేయడం కష్టంతో కూడుకున్న పని. పంట కూడా నాశనం అవుతుంది. డ్రోన్లతో సులభంగా పని పూర్తి చేయవచ్చు. ఎంపిక చేసిన మహిళలకు 15 రోజులపాటు శిక్షణ ఇస్తారు. ఒకరికి రిమోట్ పైలట్‌గా ట్రైనింగ్ ఇస్తే... ఆ కుటుంబంలోనే మరొకరికి ఫిటింగ్, మెకానికల్, మరమ్మతులపై శిక్షణ ఇస్తారు. వారిని డ్రోన్ అసిస్టెంట్ అంటారు. వాళ్లకు ఐదు రోజులు ట్రైనింగ్ ఇస్తారు. ఇలా శిక్షణ తీసుకున్న వాళ్లకు సర్టిఫికేట్స్ కూడా ఇస్తారు. గ్రామంలోని వ్యవసాయ పనులకు ఉపయోగపడేలా వారిని తీర్చిదిద్దుతారు. శిక్షణ పొందిన వాళ్లకు 10 లక్షల విలువ చేసే డ్రోన్‌ను అందిస్తారు. ఇందులో 80 శాతం రాయితీ ఇస్తారు. అంటే లబ్ధిదారులు 2 లక్షలు చెల్లిస్తే మిగతా 8 లక్షలు ప్రభుత్వం చెల్లిస్తుంది. పొలంలో మందులు, ఎరువులు పిచికారీ చేయడం, డ్రోన్లకు అమర్చే కెమెరాలతో ఫొటోలు తీయడం, చీడపీడలను గుర్తించడంపై శిక్షణ ఇస్తారు. ఆ ఫొటోలను వ్యవసాయ అధికారులకు పంపించి సూచనలు తీసుకునేలా వారికి ట్రైనింగ్ ఉంటుంది.

## 5 కోట్ల రేషన్ కార్డులు రద్దు

న్యూఢిల్లీ, నవంబర్ 21, (న్యూస్ పల్స్): ప్రజా పంపిణీ వ్యవస్థలో ఆధార్, ఈ కేవైసీ వెరిఫికేషన్ విధానాన్ని కేంద్రం తెరపైకి తీసుకువచ్చింది. దీని ద్వారా దేశవ్యాప్తంగా ఉన్న 5.8 కోట్ల నకిలీ రేషన్ కార్డులను కేంద్రం తొలగించింది. అయితే ఇప్పటివరకు దాము 80.6 కోట్ల మందికి లబ్ధి కలిగిస్తున్నామని స్పష్టం చేసింది. ఆహార భద్రత విషయంలో ప్రపంచానికే బెంచ్ మార్క్ లాగా నిలిచామని కేంద్రం స్పష్టం చేసింది. ఇప్పటివరకు 20.4 కోట్ల రేషన్ కార్డులను డిజిటలైజ్ చేసామని వివరించింది. వన్ నేషన్, వన్ రేషన్ కార్డు విధానం ద్వారా దేశంలో ఎక్కడైనా ప్రజలకు రేషన్ తీసుకుని అవకాశాన్ని కల్పించామని కేంద్రం పేర్కొంది. “కోవిడ్ కాలంలో దేశ ప్రజలకు ఉచితంగా బియ్యం ఇవ్వడాన్ని ప్రారంభించాం. కోవిడ్ ముగిసిపోయినప్పటికీ దానిని కొనసాగిస్తూనే ఉన్నాం. దేశ ప్రజల ఆహార భద్రత విషయంలో కట్టుబడి ఉన్నాం. ప్రపంచంలో ఏ దేశం చేయని విధంగా ఆహార పదార్థాలను ఉచితంగా ఇస్తూ ప్రజల ఆకలి తీర్చుతున్నామని” కేంద్రం ప్రకటించింది.కేంద్రంపై రాయితీ భారాలు పెరిగిపోయిన నేపథ్యంలో ప్రజలకు ఉచితంగా ఇస్తున్న రేషన్ విషయంలోనూ అక్రమాలు జరుగుతున్నట్టు కేంద్రం గుర్తించింది. అందువల్లే ఆధార్, ఈ కేవైసీ వెరిఫికేషన్ ను తప్పనిసరి చేసింది. కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయం సత్ఫలితాలను ఇస్తోంది. వన్ రేషన్ వన్ నేషన్ విధానాన్ని తెరపైకి తీసుకువచ్చిన కేంద్రం? ఆధార్, ఈ కేవైసీ ద్వారా 5.8 కోట్ల నకిలీ రేషన్ కార్డులను రద్దు చేసింది. అయితే కొన్ని రాష్ట్రాలలో ప్రజల కంటే రేషన్ కార్డులు ఎక్కువ ఉండడాన్ని కేంద్రం గమనించింది. ” రేషన్ కార్డులు ఎన్నికల హామీగా మిగిలిపోయాయి. పార్టీలు అధికారంలోకి రావడానికి అడ్డగోలుగా హామీలు ఇస్తున్నాయి. అందులో రేషన్ కార్డుల జారీ కూడా ఒకటి. కొన్ని రాష్ట్రాలలో ప్రజల కంటే రేషన్ కార్డులు ఎక్కువగా ఉన్నాయి. ఈ విషయం ఈ కేవైసీ, ఆధార్ ద్వారా తెలిసింది. అందువల్లే వాటిని తొలగించాం. అర్హత ఉన్న వారికి రేషన్ అందాలి. ప్రభుత్వం రాయితీ మీద బియ్యం ఇస్తోంది కాబట్టి.. కచ్చితంగా అవి పేదలకు మాత్రమే దక్కాలి. దళారులు మధ్యలో ప్రవేశించి రేషన్ బియ్యాన్ని పక్కదారి పట్టిస్తున్నారు. ఇది చాలా ఇబ్బందికరమైన పరిణామం. అందువల్లే కఠిన చర్యలు తీసుకోవాల్సి వచ్చిందని” కేంద్రం వివరించింది..కాగా, కోవిడ్ సమయంలో ప్రపంచవ్యాప్తంగా దేశాలు ప్రజలను పట్టించుకోకపోతే.. భారత్ మాత్రమే ప్రజల కోసం ఉచితంగా రేషన్ బియ్యాన్ని సరఫరా చేసిందని అప్పట్లో గ్లోబల్ మీడియా వ్యాఖ్యానించింది. ఇదే విషయాన్ని ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం మరోసారి ప్రస్తావించింది.

# తిరుమలలో 44 మంది అన్యమతస్తులు



నెల్లూరు, నవంబర్ 21, తిరుమల తిరుపతి దేవస్థానం ఈ మధ్య తీసుకున్న కీలక నిర్ణయాలలో అన్యమతస్తుల తొలగింపు ఒకటి. తిరుమలలో వివిధ విభాగాల్లో పని చేస్తున్న అన్యమతస్తులను తొలగించే కార్యక్రమాన్ని చేపట్టనుంది. దీనిపై ఇప్పటికే కసరత్తు ప్రారంభించినట్టు తెలుస్తోంది. దీనిపై ప్రభుత్వానికి ఓ సూచన చేసి అలాంటి వారిని గుర్తించి కీలక నిర్ణయం తీసుకోనుంది. తిరుమలలో పని చేస్తున్న అన్యమతస్తులను వేర్వేరు శాఖలకు పంపించడమా లేకుండా వారికి వీఆర్ఎస్ ఇవ్వడమా అనేది ప్రభుత్వం నిర్ణయించనుంది. తిరుమలలో హిందువులు మాత్రమే పనిచేయాలనే డిమాండ్ ఇప్పటిది కాదు. ఎప్పటి నుంచో ఈ నినాదం వినిపిస్తూనే ఉంది. కానీ ఇంత వరకు ఏ ప్రభుత్వం, ఏ టీటీడీ పాలక మండలి కూడా సీరియస్‌గా దీనిపై దృష్టి పెట్టలేదు. కానీ రాష్ట్రంలో మరోసారి అధికారంలోకి వచ్చిన టీడీపీ ప్రభుత్వం మాత్రం ఈ విషయంలో సీరియస్‌గానే ఉన్నట్టు కనిపిస్తోంది. అందులో భాగంగానే టీటీడీ ఎంపిక జరిగిందని అంటున్నారు. టీటీడీ ఛైర్మన్‌గా ఎంపికైన బీఆర్‌నాయుడు తొలి మీటింగ్‌లో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అందులో ఒకటి అన్యమతస్తుల తొలగింపు. దీంతో అసలు తిరుమల వ్యాప్తంగా ఈ అన్యమతస్తులు ఎంత మంది ఉన్నారు. వారు ఎక్కడెక్కడ పని చేస్తున్నారనే చర్చ నడుస్తోంది. అన్యమతస్తులను తొలగించాలన్న నిర్ణయం ఇప్పుడు కొత్తగా తీసుకున్నది మాత్రం కాదు. 2007లోనే హిందువులు కాని వారిని తిరుమలకు సంబంధించిన ఉద్యోగులుగా నియమించకూడదని ఉత్తర్వులు వచ్చాయి. కొత్త నియామకం అయ్యే వారి మత విశ్వాసాలపై ఎంక్వయిరీ చేసి ఉద్యోగాల్లో చేర్చుకోవాలని కూడా అందులో ఉంది. టీటీడీలో భారీ స్థాయిలో అన్యమతస్తులు లేరని అంటున్నారు. తిరుమలలో దాదాపు 7,000 మంది వరకు శాశ్వత ఉద్యోగులు ఉంటే... 14,000 మంది కాంట్రాక్ట్ సిబ్బంది ఉంటారు. వీరిలో కేవలం 40 నుంచి 50 మంది వరకు మాత్రమే హిందూయేతరులు ఇంటారని చెబుతున్నారు. వీళ్ల అసలు తిరుమల పరిసరాల్లో పని చేయరని తిరుమల ఆలయ ప్రాంగణానికి వెలుపల ఆసుపత్రులు, బడుల్లో పని చేస్తూ ఉంటారట. 1989 అక్టోబర్ 24 నుంచి వచ్చిన టీటీడీ సర్వీస్ రూల్స్‌లో హిందూయేతరులను చేర్చుకోవద్దని 2007లో తీర్మానించారు. అప్పటి నుంచి అన్యమతస్తులను చేర్చుకోవడం తగ్గిపోయింది. అప్పటి వరకు నియమితులైన వాళ్లు ఇంకా కొనసాగుతున్నారు. వారిలో చాలా మంది పదవీ విరమణ తీసుకున్నారు. 2017లో నాటి ఓ అధికారిని చర్చిలోకి వెళ్లడం వివాదంగా మారింది. ఆమెపై హిందూ సంఘాలు ఫిర్యాదు చేశాయి. హిందూ సంఘాల ఒత్తిడితో గతంలోనే టీటీడీ ఓ కీలక ప్రకటన చేసింది. తిరుమలలో కేవలం 44 మంది మాత్రమే అన్యమతస్తులు ఉన్నారని వారిలో 39 మంది 2007 కంటే ముందే రిక్రూట్ అయ్యారని పేర్కొంది. వీరిలో ఎక్కువ మంది కారుణ్యనియామకాల కింద రిక్రూట్ అయిన వాళ్లుగా చెప్పుకొచ్చింది. డోర్ టు డోర్ సర్వే చేసి తేల్చిన లెక్క ఇదని టీటీడీ వెల్లడించారు. 44 మంది హిందూయేతర ఉద్యోగులకు నోటీసులు జారీ చేసింది టీటీడీ. వీరంతా డ్రైవర్లు, అటెండర్లు, నర్సులు, పారిశుద్ధ్య కార్మికులుగా పని చేస్తున్నారు. నోటీసులపై వాళ్లంతా హైకోర్టును ఆశ్రయించారు. విచారణ చేపట్టిన న్యాయస్థానం వారికి టీటీడీ ఇచ్చిన నోటీసులపై ఫిబ్రవరి 2018లో స్టే ఇచ్చింది. ఈ తీర్పుతో మతం ఆధారిత నియామకాలు చెల్లుబాటు అవుతాయా కాదా అనే చర్చ మొదలైంది. ఇంతలో ప్రభుత్వం మారిపోయింది. 2019లో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారు. జగన్ అధికారంలోకి వచ్చిన 2 నెలలకే హిందూయేతర టీటీడీ ఉద్యోగులను తొలగిస్తామని అప్పటి ప్రధాన కార్యదర్శి ఎల్వీ సుబ్రహ్మణ్యం ప్రకటించారు. తర్వాత అది అమలుకు నోచుకోలేదు. తర్వాత ఇదే విషయంపై వైసీపీ ప్రభుత్వాన్ని, అప్పటి టీటీడీ ఛైర్మన్‌లను బీజేపీ, హిందూ సంఘాలు టార్గెట్ చేశాయి. ఇప్పుడు కొత్త ప్రభుత్వం రావడంతో కొత్త బోర్డు ఏర్పాటుతో అన్యమతస్తులను తొలగించాలని నిర్ణయించారు. కోర్టు తీర్పు అమలులో ఉండగా ఎలాంటి నిర్ణయం తీసుకుంటారు. ఈ విషయంలో ఎలాంటి పరిణామాలు జరగబోతున్నాయో అన్న ఆసక్తి నెలకొంది.

## మొదటి రోజు నుంచే... ఎన్నికలకు

ఒంగోలు, నవంబర్ 21, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ ఎన్నికల్లో గెలవడం కాదు.. గెలిచిన నాటి నుంచి వచ్చే ఎన్నికలపైనే దృష్టి పెట్టారు. పార్టీని ప్రతి నియోజకవర్గంలో బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నారు. మిత్రపక్షాలకు కేటాయించిన నియోజకవర్గాల్లోనూ టీడీపీ బలపడే విధంగా అన్ని రకాలుగా చంద్రబాబు ప్రయత్నాలు చేస్తున్నారు. వచ్చే ఎన్నికల నాటికి నియోజకవర్గాల సంఖ్య పెరిగే అవకాశముంది. నియోజకవర్గాల పునర్విభజన జరగడంతో 225 నియోజకవర్గాలుగా ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ అవతరించనుంది. ప్రస్తుతం ఉన్న నియోజకవర్గాల సంఖ్య కంటే అదనంగా మరో యాభై శాసనసభ నియోజకవర్గాలు పెరిగే అవకాశాలున్నాయి... దీంతో అన్ని నియోజకవర్గాల్లో పార్టీని బలోపేతం చేయాలని ఆయన డిసైడ్ అయ్యారు. తమ పార్టీని క్షేత్రస్థాయిలో 175 నియోజకవర్గాల్లో బలోపేతం చేసేందుకు అవసరమైన అన్ని చర్యలు ఆయన ఇప్పటి నుంచే ప్రారంభించారు. మొన్నటి ఎన్నికల్లో పోటీ చేయాలన్న చంద్రబాబు ఎన్నికల్లో టిక్కెట్ దక్కని వారికి కూడా వచ్చే ఎన్నికల్లో టిక్కెట్లు కేటాయించే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. త్యాగాలు చేసి పార్టీ కోసం సహకరించిన వారిని పార్టీ వదులుకోదని బలమైన సంకేతాలను చంద్రబాబు ఇస్తున్నారు. అదే సమయంలో సీనియర్ నేతలకు చెక్ పెట్టి కొత్త రక్తానికి ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించారు. సీనియర్లను పార్టీ బలోపేతం కోసం ఉపయోగించుకోవాలని, పార్టీ సేవలకు వారు ఉపయోగపడతారని భావిస్తున్నారు. అయితే అదే సమయంలో చంద్రబాబు నేతలకు, క్యాడర్ కు కూడా ఇప్పటి నుంచే స్పష్టత ఇచ్చే పనిని చేపట్టారు. ఎన్నికలు ఎప్పుడు జరిగినా మూడు పార్టీలు కలసి పోటీ చేస్తాయని పదే పదే చెబుతున్నారు. అంటే జమిలి ఎన్నికలు జరిగినా, 2029 లో సాధారణ ఎన్నికలు జరిగినా.. టీడీపీ, జనసేన, బీజేపీ కలసి పోటీ చేస్తాయని ఆయన చెబుతూ వస్తున్నారు. అంటే ఎవరేమనుకున్నా సరే తాను మాత్రం పొత్తులతోనే ముందుకు వెళతానని ఆయన తెగేసి చెబుతున్నారు. కూటమితోనే ఎన్నికల్లో పోటీ చేయాలన్న చంద్రబాబు నిర్ణయాన్ని నేతలు ఎవరూ వ్యతిరేకించే పరిస్థితి లేకపోయినా కొంత అసంతృప్తి అయితే నేతల్లో ఇప్పటి నుంచే మొదలయింది. గత ఎన్నికల్లో మిత్ర పక్షాలకు కేటాయించిన నియోజకవర్గాలను వాటిని వదులుకునే పరిస్థితి లేదు.. ఉన్న వాటిని వదులుకోకపోగా, కొత్తగా మరికొన్ని స్థానాలను మిత్రపక్షాలను కోరే అవకాశం లేకపోలేదు. చంద్రబాబు కూడా అందుకు తలొగ్గక తప్పని పరిస్థితులు నెలకొన్నాయి. తిరిగి మరోసారి జగన్ అధికారంలోకి రాకుండా నిలువరించాలంటే కూటమితో కలసి వెళ్లడమే మంచిదన్న అభిప్రాయం చంద్రబాబులో ఎక్కువగా కనిపిస్తుంది. అందుకే ఆయన నేతలు ఎవరు ఉన్నా, వెళ్లిపోయినా పెద్దగా కేర్ చేసే పరిస్థితి మాత్రం కనిపించడం లేదు. ఆయన ముందు నుంచే మానసికంగా నేతలను సిద్ధం చేస్తున్నట్లు కనిపిస్తుంది. మరోసారి తాను అధికారంలోకి వచ్చి వైసీపీని పూర్తిగా రాష్ట్రంలో భూస్థాపితం చేయాలన్న లక్ష్యంతో ఉన్న చంద్రబాబుకు తెలుగు తమ్ముళ్లు ఏమేరకు సహకరిస్తారన్నది చూడాల్సి ఉంది.

## 80 వేల చేరువలో బంగారం ధరలు

ముంబై, నవంబర్ 21, (న్యూస్ పల్స్) బంగారం ధరలు ఎప్పటికప్పుడు పెరుగుతూనే ఉంటాయి. ధరల్లో మార్పులు చేర్పులు చోటు చేసుకుంటాయి. నిత్యం బంగారం, వెండి ధరల్లో మార్పులు వినియోగదారులకు షాక్ ఇస్తున్నాయి. గత కొద్ది రోజులుగా బంగారం ధరలు పెరుగుతూనే పోతున్నాయి. మొన్నటి వరకూ తగ్గుముఖం పట్టిన బంగారం ధరలు మూడు రోజుల నుంచి పెరుగుతూ పోతుండటంతో ధరలు అందనంత పైకి ఎగబాకాయి. బంగారం తిరిగి పది గ్రాములు ఎనభై వేలకు చేరువలో ఉండగా, కిలో వెండి ధర లక్ష రూపాయలు దాటేసింది. దీంతో బంగారం, వెండి వస్తువులను కొనుగోలు చేయడంపై వినియోగదారులు ఒకింత డైలమాలో పడినట్లే కనిపిస్తుంది. కొనుగోళ్లు గతం కంటే మందగించాయి. నిజంగా ఈ సీజన్ లో కొనుగోళ్లు విపరీతంగా జరగాల్సి ఉందని వ్యాపార వర్గాలు చెబుతున్నాయి.

అయితే తాము ఆశించిన రీతిలో అమ్మకాలు జరగడం లేదని వ్యాపారులు వాపోతున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా బంగారం, వెండి వస్తువులను కొనుగోలు చేసేందుకు ఎవరూ ముందుకు రావడం లేదు. మదుపరులు కూడా ఇతర మార్గాలలో పెట్టుబడి పెట్టేందుకు ఎక్కువగా ఇష్టపడుతుండటంతో బంగారాన్ని కొనుగోలు చేసే వారు తక్కువయ్యారని వ్యాపారులు చెబు?తన్నారు. అయితే రానున్న కాలంలో బంగారం, వెండి ధరలు మరింత పెరిగే అవకాశముందని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. ట్రంప్ అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత కొంత ధరలు తగ్గినా తిరిగి ధరలు పెరగడం కొంత ఆందోళన కలిగిస్తుంది.అదే బాటలో వెండి ధరలు ధరలు తగ్గినప్పుడే... బంగారం ధరలు తగ్గినప్పుడే కొనుగోలు చేయాలని చూసేవారు ఎక్కువ మంది ఉన్నారు. తక్కువ నగదుతో ఎక్కువ మొత్తంలో బంగారాన్ని కొనుగోలు చేయడానికే వినియోగదారులు ఇష్టపడతారు. అందుకే ధరలు పెరిగినప్పుడు సహజంగా కొనుగోళ్లు తగ్గుతాయి. ఈరోజు దేశంలో బంగారం ధరలు స్వల్పంగా పెరిగాయి. వెండి ధరల్లో కూడా స్వల్పంగానే పెరుగుదల కనిపించింది. హైదరాబాద్ బులియన్ మార్కెట్ లో నేడు బంగారం, వెండి ధరలు ఇలా ఉన్నాయి. 22 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర 71,160 రూపాయలుగా నమోదయింది. 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర 77,630 రూపాయలుగా కొనసాగుతుంది. కిలో వెండి ధర 100,900 రూపాయలకు చేరుకుంది. ఉదయం ఆరు గంటల వరకే ఈ ధరలు నమోదయ్యాయి.మధ్యాహ్నానికి ధరలు పెరగొచ్చు. తగ్గొచ్చు. స్థిరంగా కొనసాగవచ్చని వ్యాపారులు చెబుతున్నారు.

# డాలర్ డ్రీమ్స్ లో తెలుగు వాళ్లదే టాప్

హైదరాబాద్, నవంబర్ 21, యూఎస్ స్టూడెంట్ వీసాలకు రోజు రోజుకు డిమాండ్ భారీ పెరుగుతోంది. ఇందుకు 2023-24లో యూఎస్ వర్సిటీల్లో చేరిన భారతీయ విద్యార్థుల లెక్కలే ఉదాహరణ. అమెరికాలో చదువుల్లో విద్యార్థుల సంఖ్యలో భారత్ చైనాను దాటి అగ్రస్థానంలో నిలిచింది. వీరిలో 56 శాతం తెలుగు విద్యార్థులు ఉన్నారు.చదువుల కోసం అమెరికా బాట పడుతున్న భారతీయ విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. 2023-24లో యూఎస్ యూనివర్సిటీల్లో చేరిన భారతీయ విద్యార్థుల సంఖ్య చైనాను దాటిపోయింది. దీంతో యూఎస్ వర్సిటీల్లో చదువుతున్న ఇతర దేశాల విద్యార్థుల పరంగా భారత్ అగ్రస్థానంలో నిలిచింది. హైదరాబాద్ లోని యూఎస్ కాన్సులేట్ జనరల్ డేటా ప్రకారం, గత సంవత్సరం యూఎస్ వెళ్లిన భారతీయ విద్యార్థులలో దాదాపు 56 శాతం మంది రెండు తెలుగు రాష్ట్రాల నుంచే ఉన్నారు. వీరిలో 34% తెలంగాణ, 22% ఆంధ్రా విద్యార్థులు ఉన్నారు. ఇక భారతీయ విద్యాసంస్థల్లో చేరిన యూఎస్ విద్యార్థుల సంఖ్య గతేడాది కంటే 300 శాతం పెరిగింది.హైదరాబాద్‌లోని యూఎస్ కాన్సులర్ చీఫ్ రెబెకా డ్రామ్, మరో అధికారి అలెగ్జాండర్ మెక్‌లారెన్ విశాఖ పర్యటనలో మీడియాకు తెలిపారు. 2023లో భారతదేశం నుంచి దాదాపు 3.3 లక్షల మంది విద్యార్థులు అమెరికాకు ఉన్నత చదువుల కోసం వెళ్లగా...వీరిలో దాదాపు 1.8 లక్షలు ఏపీ, తెలంగాణ విద్యార్థులు ఉండవచ్చన్నారు. భారతదేశంలో యూఎస్ వీసాల డిమాండ్ అంతకంతకూ పెరుగుతోందని యూఎస్ కాన్సులేట్ అధికారులు తెలిపారు. గత సంవత్సరం 1.4 మిలియన్ వీసాలను ప్రాసెస్ చేశామన్నారు. దేశంలోని మరే ఇతర కాన్సులేట్ ఇన్ని వీసాలు ప్రాసెస్ చేయలేదన్నారు. గత ఏడాదిన్నర కాలంలో హైదరాబాద్‌లో యూఎస్ కాన్సులేట్ సిబ్బంది రెండింతలు పెరిగారన్నారు. 2025 నాటికి వీరి సంఖ్య మూడు రెట్లు అవుతుందన్నారు. తాము రోజుకు 1,600 వీసాలను ప్రాసెస్ చేస్తామన్నారు. ఈ సంఖ్య 2025 జనవరి లేదా ఫిబ్రవరి నాటికి దాదాపు 2,500కి పెరిగే అవకాశం ఉందన్నారు.హైదరాబాద్ కాన్సులేట్ 2024 సమ్మర్ స్టూడెంట్ వీసా సీజన్‌లో 47,000 స్టూడెంట్ వీసా ఇంటర్వ్యూలను నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. ఇది 2023లో 35,000లుగా ఉంది. ఈ ఏడాది అమెరికాకు విద్యార్థులను పంపుతున్న దేశాల్లో భారతదేశం మొదటి స్థానంలో నిలిచిందన్నారు. భారతీయ విద్యార్థులు తమ మాస్టర్స్ డిగ్రీలు, అండర్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్‌ల కోసం యూఎస్ వెళ్తున్నారన్నారు.యూఎస్ లో నివసిస్తున్న వారికోసం ఊ-1ః దేశీయ రీవాలిడేషన్ పైలట్ ప్రోగ్రామ్ అమలుచేశామన్నారు. ఇందులో ఊ-1ః హోల్డర్‌ల కోసం గత మూడు నెలల పాటు 10,000 అపాయింట్‌మెంట్‌లు అందుబాటులో ఉంచామన్నారు. దీంతో యూఎస్ ఉంటున్న భారతీయులు దేశానికి తిరిగి రాకుండానే వారి వీసాలను పునరుద్ధరించుకోవచ్చన్నారు. ఇది పైలెట్ ప్రోగ్రామ్ విజయవంతమైందని యూఎస్ కాన్సులేట్ అధికారులు తెలిపారు. వచ్చే ఏడాది దీనిని సాధారణ కార్యక్రమంగా పునరుద్ధరించే అవకాశం ఉందన్నారు.

# ఢిల్లీలో క్లౌడ్ సీడింగ్ ...

న్యూఢిల్లీ, నవంబర్21, (న్యూస్ పల్స్) ప్రస్తుతం ఢిల్లీ గ్యాస్ ఛాంబర్ గా మారిపోయింది. ఈ రోజుల్లో దేశ రాజధానిలో గాలి నాణ్యత అధ్వాన్నంగా ఉంది. గురువారం ఉదయం 7 గంటలకు ఢిల్లీలోని పలు ప్రాంతాల్లో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ (ఏక్యూఐ) 500 కంటే ఎక్కువ నమోదైంది. ఈ రోజుల్లో ఢిల్లీలోని చాలా ప్రాంతాల పరిస్థితి ఇదే. దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు కూడా ఢిల్లీ కాలుష్యంపై ఓ కన్నేసి ఉంచింది. మరోవైపు కృత్రిమ వర్షం కోసం ఢిల్లీ పర్యావరణ శాఖ మంత్రి గోపాల్ రాయ్ కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాశారు. నగర కాలుష్యంపై గోపాల్ రాయ్ మాట్లాడుతూ ఉత్తర భారతదేశం ప్రస్తుతం పొగ పొరలతో కప్పబడి ఉందని అన్నారు. ఈ పొగమంచు నుంచి బయటపడేందుకు కృత్రిమ వర్షమే ఏకైక పరిష్కారం. ఈ సమయంలో ఢిల్లీలో పరిస్థితిని మెడికల్ ఎమర్జెన్సీగా అభివర్ణించారు. అయితే, ఈలోగా ఈ కృత్రిమ వర్షం ఎలా కురుస్తుంది, దాని కోసం ఎంత ఖర్చవుతుందనేది ఈ వార్తా కథనంలో తెలుసుకుందాం.

కృత్రిమ వర్షం అంటే ఏమిటి?

క్లౌడ్ సీడింగ్ అని కూడా పిలువబడే నకిలీ వర్షాన్ని మేఘాలలో కృత్రిమంగా వర్షాలు కురిపించే ఒక శాస్త్రీయ ప్రక్రియ. ఈ టెక్నిక్ సహజంగా కురిసే వర్షాన్ని పోలి ఉంటుంది. అయితే ఇందులో వర్షం వచ్చేలా మేఘాలకు కృత్రిమ మూలకాలను జోడిస్తారు. ఈ ప్రక్రియలో మేఘాలకు నైట్రియం క్లోరైడ్, సిల్వర్ అయోడైడ్ లేదా పొటాషియం అయోడైడ్ వంటి కృత్రిమ మూలకాలను జోడించడం ద్వారా మేఘాలలో తేమ పరిమాణం పెరుగుతుంది. ఈ మూలకాల ముఖ్య ఉద్దేశ్యం నీటి బిందువులను ఒకదానితో ఒకటి బంధించడం, తద్వారా అవి భారీగా మారతాయి.. తర్వాత భూమిపై పడతాయి.కృత్రిమ వర్షం కురిసే ప్రక్రియను క్లౌడ్ సీడింగ్ అంటారు. మనం శాస్త్రీయంగా అర్థం చేసుకుంటే, ఈ ప్రక్రియ మూడు ప్రధాన దశల్లో జరుగుతుంది.

× మేఘాలను సిద్ధం చేయడం: ముందుగా మేఘాలు వర్షం కురిపించేందుకు సిద్ధంగా ఉన్నాయో లేదో చూడాలి. దీని కోసం వాతావరణ శాఖ ఉపగ్రహాలు, వాతావరణ కేంద్రాల నుండి డేటాను తీసుకుంటుంది. మేఘం ఉష్ణోగ్రత, తేమ గాలి వేగాన్ని పరిశీలించి కృత్రిమ వర్షం ప్రక్రియను ప్రారంభించవచ్చా లేదా అని నిర్ణయించుకుంటారు.

వర్షం: ఈ మూలకాల కారణంగా నీటి బిందువులు సేకరించి వాటి పరిమాణం పెరిగినప్పుడు, అవి బరువుగా మారి భూమిపై పడటం ప్రారంభిస్తాయి. ఈ విధంగా కృత్రిమ వర్షం ప్రక్రియ పూర్తయింది.

కృత్రిమ వర్షం చరిత్ర ఏమిటి?

కృత్రిమ వర్షం సాంకేతికత చాలా పాత చరిత్రను కలిగి ఉంది, దీనిని మొదటిసారిగా 1940లో అమెరికాలో విక్టర్ సడోఫ్స్కీ.. అతని సహచరులు ప్రవేశపెట్టారు. ప్రారంభ ప్రయోగాలలో ఇది హిమపాతాన్ని పెంచడానికి ఉపయోగించబడింది. తద్వారా హిమపాతం సమయంలో ఎక్కువ మంచు పడే అవకాశం ఉంది. తర్వాత వర్షం కోసం కూడా వాడడం మొదలుపెట్టారు. ఈ సాంకేతికత భారతదేశంలో కూడా, ముఖ్యంగా మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, కర్ణాటక, రాజస్థాన్‌లలో క్రమంగా ప్రాచుర్యం పొందింది. ఇప్పుడు ఢిల్లీలో కూడా దీనిని అనుసరించడానికి ప్రణాళికలు రూపొందించబడ్డాయి. పెరుగుతున్న కాలుష్యం, నీటి సంక్షోభాన్ని దృష్టిలో ఉంచుకుని ఢిల్లీ ప్రభుత్వం ఈ సాంకేతికతను ఉపయోగించాలని భావించింది.

కృత్రిమ వర్షానికి ఎంత ఖర్చవుతుంది?

కృత్రిమ వర్షం ఖరీదైన ప్రక్రియ, దీనికి ప్రత్యేక పరికరాలు, శాస్త్రీయ పద్ధతులు అవసరం. భారతదేశంలో ఈ సాంకేతికత అయ్యే ఖర్చు గురించి చెప్పాలంటే.. ఇందులో ప్రధానంగా సీడింగ్ ఏజెంట్లు, విమానాలు/డ్రోన్ల ఎగురుతున్న ఖర్చు ఉంటుంది.

భారతదేశంలో కృత్రిమ వర్షం ఖర్చు ప్రక్రియ హెక్టారుకు రూ. 1 లక్ష నుండి రూ. 3 లక్షల వరకు ఖర్చు అవుతుంది,

ఈ ఖర్చు వాతావరణ పరిస్థితులు, సాంకేతికత రకం, ప్రాంతం పరిమాణంపై ఆధారపడి ఉంటుంది. ఉదాహరణకు, ఢిల్లీ ప్రభుత్వం కృత్రిమ వర్షం కురిపించాలని భావిస్తే, అది మొత్తం నగరంలో అమలు చేయడానికి చాలా ఖర్చు అవుతుంది.

# భారత్ కు ఆర్ధిక నేరగాళ్లు బ్రిటన్ తో మోడీ చర్చలు

న్యూఢిల్లీ, నవంబర్21, (న్యూస్ పల్స్) ప్రస్తుతం నరేంద్ర మోడీ జీ -20 సదస్సులో ఉన్నారు.. బ్రెజిల్ లో జరుగుతున్న ఈ సదస్సులో ప్రధాని ప్రపంచాధినేతలను కలిశారు. బ్రిటన్ ప్రధానమంత్రి కీర్ స్మార్టర్ తో భేటీ అయ్యారు..బ్రిటన్ ప్రధానమంత్రి కీర్ స్మార్టర్ తో భేటీ లో వ్యాపార అంశాలను తర్వాత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆర్థిక నేరగాళ్లపై అప్పగింతపై మాట్లాడారు. విజయ్ మాల్యా, నీరవ్ మోడీ ని అప్పగించాలని కోరారు. దానికి సంబంధించిన చర్యలు తీసుకోవాలని స్మార్టర్ దృష్టికి తీసుకువచ్చారు.. అయితే వారిని చాలా కాలంగా స్వదేశానికి తీసుకురావడానికి భారత్ అనేక ప్రయత్నాలు చేస్తోంది. న్యాయపరమైన లొసుగుల వల్ల వాళ్లు కొంతకాలంగా అక్కడే ఉండిపోతున్నారు. అయితే ఈసారి వాటిపై నరేంద్ర మోడీ మరింతగా దృష్టి సారించినట్టు తెలుస్తోంది. జీ ? 20 సదస్సులో ఇదే విషయాన్ని మోడీ స్పష్టం చేశారు. " ఆర్థిక నేరగాళ్లను స్వదేశానికి రప్పించడానికి భారత్ కృషి చేస్తోంది. దీనిపై అనేక దేశాలతో చర్చలు జరుపుతోంది. పన్నులు ఎగవేయడం.. మనీలాండరింగ్ కు పాల్పడటం వంటి ఆరోపణలు ఎదుర్కొంటున్న సంజయ్ బండారి వంటి నేరగాళ్లను సైతం స్వదేశానికి రప్పించడానికి కృషి చేస్తున్నామని" మోడీ పేర్కొన్నారు.. నరేంద్ర మోడీ ప్రస్తావించిన నీరవ్ మోడీ పంజాబ్ నేషనల్ బ్యాంకు ను మోసం చేశారు. 13వేల కోట్లకు నిండా ముంచారు. 2018 నుంచి ఆయన లండన్ లో ఉంటున్నారు.. అయితే బ్రిటన్ నీరవ్ మోడీని భారతదేశానికి అప్పగించడంలో అనేక రకాలైన న్యాయపరమైన సమస్యలు ఎదురవుతున్నాయి. ఇక విజయ్ మాల్యా 9000 కోట్ల బ్యాంకు రుణాలను ఎగ్గొట్టి 2016లో లండన్ పారిపోయాడు. అతనిపై అరెస్టు వారెంట్లు జారీ అయినప్పటికీ ఇంతవరకు అతడిని ప్రభుత్వం భారత్ కు అప్పగించలేదు.. ఇక ఇటీవల బ్రిటన్ కోర్టు నీరవ్ మోడీ అప్పగింత దరఖాస్తును తోసిపుచ్చింది. కోర్టు తిరస్కరించినప్పటికీ.. అతడిని భారత్ అప్పగించడానికి.. భారత చేసిన అభ్యర్థనను వర్గంలోకి తీసుకుంటామని బ్రిటన్ ప్రభుత్వం చెప్పినట్టు వార్తలు వస్తున్నాయి. అయితే న్యాయ ప్రక్రియలు సంక్లిష్టంగా ఉండడం.. నేరపూరితమైన కేసుల పరిశీలన లో జాప్యం వంటివి ఈ ప్రక్రియను రోజురోజుకు జటిలం చేస్తున్నాయి. ఇక ఇటీవల బ్రిటన్ మాజీ ప్రధానమంత్రి బోరిస్ జాన్సన్ నీరవ్ మోడీ, విజయ్ మాల్యా కేసులను ప్రస్తావించారు.." మా దేశంలో ఆర్థిక నేరగాళ్లు ఉండకూడదు. ఆర్థిక నేరగాళ్లకు మా దేశం స్థావరం కాదని" పేర్కొన్నారు. అలాంటి నేరగాళ్లను వారి స్వదేశాలకు పంపించడానికి తాము సహకరిస్తామని అప్పట్లోనే జాన్సన్ ప్రకటించారు. ఆ తర్వాత ఇటలీ ప్రధానమంత్రి జార్జియో మెలోనిని కలిశారు. వాణిజ్యం, పెట్టుబడులు, సైన్స్ అండ్ టెక్నాలజీ వంటి వాటి విషయాల్లో ఒప్పందాలు కుదుర్చుకున్నారు. ద్వైపాక్షిత వాణిజ్య విషయంలో కీలక చర్చలు జరిపారు. ఇండియా మిడిల్ ఈస్ట్ యూరప్ ఎకనామిక్ కారిడార్, సొసైటీ ఆఫ్ ఇండియన్ డిఫెన్స్ మ్యానుఫ్యాక్చరర్స్, ఇటాలియన్ ఇండస్ట్రీస్ ఫర్ ఫెడరేషన్ ఏరోస్పేస్, డిఫెన్స్ అండ్ సెక్యూరిటీ వంటి వాటి విషయాలలో ఒప్పందాలు కుదుర్చుకున్నారు. తీవ్రవాదానికి, ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పోరాటాలు కొనసాగించాలని.. భవిష్యత్తు కాలంలో రెండు దేశాలు సంయుక్తంగా పనిచేయాలని నిర్ణయించారు. సముద్రం, భూతల వ్యాపారాలలో సంయుక్తంగా సహకరించుకోవాలని ఒప్పందానికి వచ్చారు. రెండు దేశాల మధ్య వ్యూహాత్మక వ్యాపార భాగస్వామ్యాన్ని పెంపొందించుకోవాలని నిర్ణయించారు.

## భారతీయ వీరనారి, దళిత బహుజనుల ముద్దు బిడ్డ ఝల్కారీబాయి

## -నేడు ఆమే జయంతి



ఝల్కారీబాయి భారతీయ మహిళా సైనికురాలు. 1857 సిపాయి తిరుగుబాటు సందర్భంగా జరిగిన ఝాన్సీ యుద్ధంలో ప్రముఖపాత్ర పోషించింది. ఈమె ఝాన్సీ లక్ష్మీబాయి సైన్యంలోని మహిళా విభాగంలో ఈమె సైనికురాలు.భారత స్వాతంత్ర్యోద్యమ చరిత్రలో సిపాయి తిరుగుబాటుగా, 'ప్రథమ భారత స్వాతంత్ర్య సంగ్రామం'గా ప్రసిద్ధిగాంచిన 1857-58 నాటి వీరోచిత పోరాట ఘట్టంలో ఝాన్సీరాణి లక్ష్మీబాయికి ప్రతిరూపంగా కీలక భూమికను పోషించిన ఘనత దళిత బహుజన భూమిపుత్రిక ఝల్కారిబాయికే దక్కుతుంది. బుందేల్‌ఖండ్ ప్రాం తంలో ప్రజలు పాడుకునే జానపద బాణీల్లో ఝాన్సీలక్ష్మీబాయి సరసన ఝల్కారిబాయి సాహసాలను పాటల రూపంలో నేటికీ గుర్తుచేసుకోవడం విశేషం.ఝాన్సీ సమీపంలోని భోజ్‌లా గ్రామంలో కోరీ కులానికి చెందిన సదోవర్ సింగ్, జమునాదేవి దంపతులకు నిరుపేద వ్యవసాయకూలీ కుటుంబంలో 1830 నవంబర్ 22న జన్మించిన ఝల్కారిబాయి వీరనారిగా ఎదిగి, నేడు దళిత బహుజనుల ఆత్మగౌరవ పతాకగా మారింది. చిన్న వయసులోనే తల్లి మరణించడంతో తండ్రి పెంపకంలో గుర్రపుస్వారీ, కత్తిసాము వంటి యుద్ధ విద్యలు నేర్చుకుంది. అడవిలో పశువులను మేపుతున్న ఝల్కారిపై దాడి చేసిన చిరుత పులిని కేవలం చేతికర్రతో చాకచక్యంగా హతమార్చిన ఘటన సంచలనం రేపింది. ఝాన్సీలక్ష్మీబాయి సైన్యంలో ఆయుధ విభాగంలో పనిచేస్తున్న పూరణ్‌సింగ్‌ను వివాహం చేసుకున్న ఝల్కారిబాయి, తదనంతర కాలంలో లక్ష్మీబాయికి సన్నిహితమై సైన్యంలో చేరి 'దుర్గావాహిని' మహిళా సాయుధ దళానికి నాయకత్వం వహించింది.సిపాయి తిరుగుబాటు సందర్భంగా శత్రుసేనలతో జరిగిన యుద్ధంలో ప్రముఖ పాత్రను పోషించి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయింది. 1858 ఏప్రిల్ 3న బ్రిటిష్ జనరల్ హగ్ రోజ్ నాయకత్వంలో బ్రిటిష్ సేనలు ఝాన్సీ రాజ్యాన్ని చుట్టుముట్టాయి. ఆ దాడి నుంచి లక్ష్మీబాయి సురక్షితంగా తప్పించుకుని కల్పి ప్రాంతంలో పోరాడుతున్న తిరుగుబాటు నాయకులను కలుసుకోవడానికి అనువుగా, ఝల్కారీబాయి తానే ఝాన్సీలక్ష్మీబాయినంటూ కోట ముందు ప్రత్యక్షమై బ్రిటిష్ సేనలను ముప్పుతిప్పలు పెట్టింది. ఆ దాడిలో ఝాన్సీలక్ష్మీబాయి రూపంలో బందీగా పట్టుబడ్డ ఝల్కారిబాయిని గుర్తుపట్టిన బ్రిటిష్ సేనలు, తదనంతర కాలంలో ఆమెను విడిచిపెట్టారా లేదా చంపేశారా అన్నది చెప్పడానికి స్పష్టమైన ఆధారాలు లేవు. ఝల్కారిబాయి సాహసంతో స్ఫూర్తి పొందిన దళిత బహుజన రాజకీయ పార్టీల కార్యకర్తలు నేడు క్షేత్రస్థాయిలో ఝల్కారిబాయి జీవితాన్ని, పోరాట ఘట్టాలను నాటకాలు, కథలుగా మలచి ఊరూరా ప్రచారం చేస్తున్నారు. భారత ప్రభుత్వం, ఆమె జ్ఞాపకార్థం పోస్టల్ స్టాంపును విడుదల చేయడం గమనార్హం.

# రియల్ మార్కెట్ కు హైడ్రా భరోసా

హైదరాబాద్, నవంబర్ 21, హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగం స్లంప్‌నకు కారణంగా హైడ్రా విమర్శలు ఎదుర్కొంటోంది. హైడ్రా భయంతో ఇళ్లు కొనాలనుకున్న వాళ్లు కూడా ఆగిపోయారని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. దీనికి హైడ్రా దిద్దుబాటు చర్యలు చేపట్టింది. నిజానికి హైడ్రా చట్టవిరుద్దమన ఒక్క బిల్డింగ్ ను కూడా కూల్చలేదు.ఇంకా చెప్పాలంటే ప్లాన్లు వంటి వాటి జోలికి కూడా వెళ్లలేదు. చెరువు స్థలాల్లో,.. ప్రభుత్వ స్థలాల్లో ఉన్న అనుమతులు లేని భవనాలనే కూల్చారు. బడా బాబుల ఫామ్ హౌస్‌లను కూల్చివేసిన తర్వాత మాకూ ఓ హైడ్రా కావాలని జిల్లాల నుంచి పొరుగురాష్ట్రాల నుంచి ఫీడ్ బ్యాక్ వచ్చింది. కానీ ఆ తర్వాత హైడ్రాపై జరిగిన ప్రచారం వేరు. దీంతో ఇళ్ల కొనుగోలుదారులు వేచి చూడాలనే భావనకు వచ్చారు. ఆ తర్వాత హైడ్రాకు చట్టబద్దత వచ్చింది. అయినా హైడ్రా చాలా స్లోగా ఉంది. పైగా కూల్చివేతలకు సంబంధించి రియల్ ఎస్టేట్ వర్గాల్లో నెలకొన్న భయాందోళనలపై స్పష్టతనిచ్చే ప్రయత్నాలు చేస్తోంది. అనుమతులు ఉన్న నిర్మాణాలను కూల్చివేయబోమని, చట్టబద్ధంగా చేపట్టిన వెంచర్ల విషయంలో ఆందోళన అక్కర్లేదని రియల్ ఎస్టేట్‌కు భరోసా కల్పించేలా సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన ఆదేశాలకు కట్టుబడి ఉంటామని హైడ్రా కమిషనర్ ప్రకటించింది. చెల్లుబాటయ్యే అనుమతులున్న నిర్మాణాలను కూల్చివేయడం జరగదని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారని సీఎం ఆదేశాలకు హైడ్రా కట్టుబడి ఉంటుందని స్పష్టం చేస్తున్నారు. అమీన్ పూర్ మున్సిపాలిటీలోని వందనపురి కాలనీలో తాజాగా ఓ ఇంటిని హైడ్రా కూల్చింది. అది రోడ్డుకు అడ్డంగా ఆక్రమించి కట్టారు. పెద్ద ఎత్?తన ఫిర్యాదులు రావడంతో పరిశీలన జరిపి నిజమేనని తేల్చి కూల్చేశారు. ఆ ఇంటికి ఎలాంటి అనుమతులు లేవు. ఈ ప్రకారం చూస్తే.. హైడ్రా తర్వాత చేపట్టబోయే చర్యల ద్వారానే ఎక్కువ రియల్ ఎస్టేట్ ప్రభావితం కానుందని అనుకోవచ్చు. అందుకే హైడ్రాకు చట్టబద్దత వచ్చినా కోర్టుల నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చినా బుల్ డోజర్లు మాత్రం పక్కాగా అక్రమ కట్టడం అయితే తప్ప కదలడం లేదు. ముందుగా హైడ్రా అడ్డగోలు కూల్చివేతలు చేపట్టదన్న నమ్మకాన్ని కలిగించేందుకు ప్రయత్నిస్తున్నారు. హైడ్రా నెమ్మది కావడంతో పాటు అనుమతులు ఉంటే నిశ్చితంగా ఉండవచ్చని భరో ఇవ్వడంతో బిల్డర్లలో నమ్మకం పెరుగుతోంది. అన్ని పత్రాలు సరిగ్గా ఉంటే ఎలాంటి సమస్యలు రావని నమ్మకంతో పనులు ప్రారంభిస్తున్నారు. హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ రంగం స్లంప్‌కు హైడ్రా కూడా ఓ కారణం. హైడ్రా మాత్రమే కారణం కాకపోవచ్చు. దేశమంతటా రియల్ ఎస్టేట్ స్లంప్‌లోనే ఉందని .. హైదరాబాద్‌లో కూడా అలాగే ఉందని ప్రత్యేకంగా హైడ్రా కారణం కాదని సీఎం రేవంత్ చెబుతున్నారు. ఇంటి కొనుగోలుకు అడ్వాన్సులు ఇచ్చిన చాలా మంది మిగిలిన పేమెంట్ చేసి రిజిస్ట్రేషన్లు చేసుకోవడానికి ఎదురు చూస్తున్నారు. కొత్తగా ఎవరూ ముందుకు రావడం లేదు. అంటే హైడ్రా భయం తగ్గుతున్నట్లే అనుకోవచ్చు.

# రేవంత్ వర్సెస్ బీఆర్ఎస్

హైదరాబాద్, నవంబర్ 21, భారత రాష్ట్ర సమితి రాజకీయ వ్యూహం పక్కా ప్లాన్ ప్రకారం వెళ్తోంది. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ కన్నా రేవంత్ రెడ్డినే ఎక్కువ టార్గెట్ చేస్తోంది. ఒక్కో సారి కాంగ్రెస్ పార్టీని రేవంత్ నాశనం చేస్తున్నారని రాహుల్ కు చెబుతున్నారు కేటీఆర్. గాంధీభవన్ లో గాడ్సే అని.. గాడ్సే శిష్యుడు రేవంత్ అని తాజాగా కేటీఆర్ ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీని ప్రత్యేకంగా బలహీనం చేయాల్సిన పని లేదు..రేవంత్ ను బలహీనం చేస్తే చాలని బీఆర్ఎస్ ప్లాన్ చేసుకుంటోంది. హైకమాండ్ వద్ద రేవంత్ పలుకుబడి తగ్గించగలిగితే..ఆయన పనైపోయినట్లేనని తమ పని సులువు అవుతుందని అనుకుంటున్నారు. కేసీఆర్‌కు ఎదురు లేదు అనుకున్న రోజుల్లో.. ఆయనకు పోటీగా ఉన్న నేత దరిదాపుల్లో లేరు. అయితే కింది స్థాయి నుంచి వచ్చిన రేవంత్ రెడ్డి పదేళ్లలోనే సీన్ మార్చేశారు. కేసీఆర్ కు తానే ధీటైన నేత అని నిరూపించారు. దీంతో ప్రజలు ఆయన వైపు మొగ్గారు. కేసీఆర్ బదులు సీఎం పీఠం అయన ఎక్కారు. ఒక వేళ రేవంత్ కాకపోతే కాంగ్రెస్ పార్టీకి కేసీఆర్ కు ధీటైన నేత ఎవరూ లేరన్న అభిప్రాయం ఉండేది. 2014, 2019 ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిపోవడానికి అదే కారణమని 2023లో గెలవడానికి కేసీఆర్ ధీటైన నాయకత్వం ఉండటమే కారణమని రాజకీయ విశ్లేషకులు చెబుతారు. రేవంత్ రెడ్డి ఇంకా యాభైల్లోనే ఉన్న నాయకుడు.ఆయన ఇప్పుడు సీఎంగా స్థిరపడిపోతే తెలంగాణలో ఆయనకు మించిన లీడర్ ఉండరు. ఈ విషయం రాజకీయాల్లో పండిపోయిన బీఆర్ఎస్ నేతలకు తెలియనిది కాదు. ప్రస్తుతానికి రేవంత్ కు ఉన్న పవర్ హైకమాండ్ వద్ద ఉన్న పలుకుబడితో ముడిపడి ఉంది. ఆయనను హైకమాండ్ వద్ద బలహీనపరిస్తే ఆటోమేటిక్ గా తెలంగాణలోనూ బలహీనమవుతారని అప్పుడు కాంగ్రెస్ కూ దిక్కుండనది బీఆర్ఎస్ పెద్దలు ఆలోచిస్తున్నారు. అందుకే ఏకపక్షంగా రేవంత్ కుటుంబాన్ని టార్గెట్ చేస్తున్నారు.ఆయనతో పాటు కొడంగల్ నియోజకవర్గాన్ని సోదరుని తరపున చూసుకుంటున్న రేవంత్ సోదరుడు తిరుపతిరెడ్డిపైనా ఆరోపణలు చేస్తున్నారు. ఆయన కుటుంబసభ్యులపై పదే పదే ఆరోపణలు చేస్తున్నారు. విషయం ఉన్నా లేకపోయినా దర్యాప్తు సంస్థలకు ఫిర్యాదులు చేసి ఏదో జరుగుతోందన్న అభిప్రాయం కల్పించే ప్రయత్నం చేస్తున్నారు. బీఆర్ఎస్ వ్యూహం రేవంత్ రెడ్డి కి అర్థమైపో?యి ఉంటుంది. కాంగ్రెస్ పార్టీని కాదని తనను టార్గెట్ చేస్తున్నారని.. తన కుటుంబాన్ని టార్గెట్ చేయడం ద్వారా కాంగ్రెస్ పార్టీని దెబ్బకొట్టాలని అనుకుంటున్నారని ఆయనకు సులువుగానే అర్థమైపోయి ఉంటుంది. అందుకే వరంగల్ సభలో రేవంత్ కేసీఆర్ పై తీవ్రంగా విరుచుకుపడ్డారు.తాను బీఆర్ఎస్ ను తొక్కకుంటూ వచ్చానని మరోసారి మొలకెత్తనీయనని ఆయన హెచ్చరికలు జారీ చేశారు. అంటే.. తెలంగాణ రాజకీయం రేవంత్ వర్సెస్ బీఆర్ఎస్ అన్నట్లుగా మారడం ఖాయంగా కనిపిస్తోంది.

# హీటెక్కుతున్న పాలిటిక్స్

హైదరాబాద్, నవంబర్ 21 తెలంగాణ రాజకీయం ఎన్నికల స్థాయిలో వేడెక్కింది. విజయోత్సవ సభలతో అధికార పార్టీ ఏడాది పాలన విజయాలపై డప్పు మోగిస్తోంది. ఏడాదిలో తెలంగాణను కాంగ్రెస్ ప్రభుత్వం పదేళ్లు వెనక్కి తీసుకెళ్లిందని బీఆర్ఎస్ మండిపడుతోంది. కేసీఆర్ టార్గెట్‌గా రేవంత్ విమర్శలు గుప్పిస్తుంటే గులాబీ దళం అంతే స్థాయిలో కౌంటర్ ఇస్తుంది.సీఎం రేవంత్ హనుమకొండ కేంద్రంగా కేసీఆర్ టార్గెట్‌గా ఎక్కుపెట్టిన విమర్శనాస్త్రాలు సంధించారు. వీటిపై గులాబీ దళం నుంచి అదే స్థాయిలో కౌంటర్లు వచ్చాయి. రేవంత్ గంజాయి మొక్క అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు. గంజాయి మొక్కను పీకి అవతల పారేస్తామంటూ హెచ్చరించారు. తెలంగాణను అద్భుతంగా తీర్చిదిద్దిన కేసీఆర్‌ను ఇలా విమర్శిస్తారా అంటూ ఎర్రబెల్లి ఆగ్రహం వ్యక్తం చేశారు.పాలకుర్తిలో రాక్షసుడిని ఆడబిడ్డ ఓడించిందన్న వ్యాఖ్యలకూ కౌంటర్ ఇచ్చారు ఎర్రబెల్లి. తనను రాక్షసుడు అని అంటున్నారు, అవును ప్రజలకు పనులు చేయడంలో తాను రాక్షసుడినే అన్నారు ఎర్రబెల్లి. కాంగ్రెస్ పార్టీ హనుమకొండలో వంచన సభ నిర్వహించిందన్నారు మాజీ స్పీకర్ మధుసూదన చారి. వటవృక్షంలా ఎదిగిన బీఆర్ఎస్‌ను కట్టడి చేయడం ఎవరి తరం కాదన్నారు.

# కర్ణాటక సంగీత సామ్రాట్ డాక్టర్ మంగళంపల్లి బాలమురళీకృష్ణ

# -నేడు ఆయన వర్ధంతి



మంగళంపల్లి బాలమురళీకృష్ణ కర్ణాటక సంగీత గాయకుడుగా, వయొలిన్ విద్వాంసుడిగా, వాగ్గేయకారునిగా, సినీ సంగీత దర్శకుడిగా, గాయకునిగా ఆయన ప్రపంచానికి సుపరిచితుడు. ప్రపంచ వ్యాప్తంగా 25 వేలకు పైగా ప్రదర్శనలు ఇచ్చాడు.8 సంవత్సరాల అతి చిన్న వయసులోనే కచేరీ చేయడం ద్వారా బాలమేధావి అనిపించుకున్నారు. 1939నుంచీ అతను ప్రొఫెషనల్ కచేరీలు చేస్తూనే ఉన్నాడు. అతను వయోలిన్, మృదంగం, కంజీరా లాంటి వాయిద్యాలన్నీ బాగా వాయించగలడు. భక్తప్రహ్లాద సినిమాలో నారదుడిగా, సందెని సింధూరం అనే మలయాళం సినిమాలో నటించాడు. పలు చిత్రాలకు అతను సంగీతాన్ని అందించారు. జాతీయ స్థాయిలో ఉత్తమ సంగీత దర్శకునిగా నిలిచారు. పద్మశ్రీ, పద్మభూషణ్, పద్మవిభూషణ్ అవార్డులూ, డాక్టరేట్ల వంటి బిరుదులను పొందాడు. ప్రపంచ స్థాయిలో చేవెలియర్ అఫ్ ఆర్డర్ అఫ్ ఆర్ట్స్ అండ్ లెటర్స్ గౌరవాన్ని ఫ్రాన్స్ ప్రభుత్వం నుండి అందుకున్నారు. బాలమురళీకృష్ణ 1930, జూలై 6న మద్రాసు రాష్ట్రం లోని, తూర్పు గోదావరి జిల్లా, రాజోలు తాలూకా శంకరగుప్తంలో మంగళంపల్లి పట్టాభిరామయ్య, సూర్యకాంతమ్మ దంపతులకు జన్మించాడు. అతను కుటుంబీకులు వృత్తి రీత్యా ఇతర ప్రాంతాల్లో స్థిరపడ్డారు. తండ్రి పట్టాభిరామయ్య స్వగ్రామం సఖినేటిపల్లి మండలం అంతర్వేదిపాలెం. కొచ్చర్లకోట రామరాజు అతను మొదటి గురువు. తరువాత తమిళనాడులో పక్షితీర్థానికి చెందిన సుబ్రహ్మణం అయ్యర్ దగ్గర కొన్నాళ్ళు శిష్యరికం చేశాడు. ఉన్నట్టుండి అతను కనపడకుండా పోవడంతో మళ్ళీ పెద్దకల్లేపల్లికి వచ్చి సుసర్ల దక్షిణామూర్తి శాస్త్రి దగ్గర చేరాడు. అతను తదనంతరం అతను శిష్యుడైన పారుపల్లి రామకృష్ణయ్య పంతులు దగ్గర ఉన్నత స్థాయి సంగీతం నేర్చుకుని విజయవాడలో స్థిరపడ్డాడు.అతను ప్రముఖ సంగీతకారుడు, వేణువు, వయోలిన్, వీణ విద్వాంసుడు. వయోలిన్ టీచర్ గా శంకరగుప్తంలో సంగీత తరగతులు నిర్వహించేవాడు. పుట్టిన 15వ రోజునే తల్లి సూర్యకాంతం మరణించడంతో అమ్మమ్మగారి ఊరు అయిన గుడిమెళ్ళంకలో తండ్రి ఆలనాపాలనలో పెరిగాడు. చిన్నతనంలోనే అతనిలోని సంగీత ప్రతిభను గుర్తించి అతని తండ్రి పారుపల్లి రామకృష్ణయ్య పంతులు దగ్గరకి శిష్యరికానికి పంపారు. పట్టాభిరామయ్య కూడా అతను దగ్గరే సంగీతం నేర్చుకోవడం విశేషం.1938 జూలైలో ఎనిమిదేళ్ళ ప్రాయంలో విజయవాడలో తన గురువు పారుపల్లి రామకృష్ణయ్య, అతను గురువు సుసర్ల దక్షిణామూర్తి పేరున ఏర్పాటు చేసిన సద్గురు ఆరాధనోత్సవాలు సందర్భంగా మొట్టమొదటి సారిగా కచేరి చేశాడు. ఇదే కార్యక్రమంలో అతని గానానికి ముగ్ధుడైన హరికథ విద్వాంసుడు ముసునూరి సత్యనారాయణ అతని పేరు మురళీకృష్ణకు ముందు బాల అని చేర్చి బాలమురళీకృష్ణ అని పిలిచాడు. బాలమురళీకృష్ణ తన వృత్తి జీవితాన్ని చాలా చిన్న వయసులో ప్రారంభించాడు. ఇప్పటి వరకు ప్రపంచవ్యాప్తంగా 25,000 కచేరీలు చేశాడు. సంగీతంలోని అన్ని విభాగాలలోను విస్తారమైన పాండిత్యము, మంత్రముగ్దులను చేసే గాత్రం, కంపోసింగ్ లో ప్రత్యేక శైలి అతన్ని సంగీత సామ్రాజ్యంలో అత్యున్నత శిఖరాలకు చేర్చింది. హిందుస్తానీ సంగీతంలోని సంగీతకారులతో కలిసి పనిచేశాడు. జుగల్ బందీ తరహా కచేరీల రూపకల్పనకి ఆద్యుడు. ఈ తరహా కచేరీ మొట్టమొదట పండిట్ భీమ్ సేన్ జోషితో కలిసి ముంబయిలో నిర్వహించారు. పండిట్ హరిప్రసాద్ చౌరాసియా, కిషోరీ అమోన్కర్, మొదలగు వారితో కూడా జుగల్ బందీ కచేరీలు చేసాడు. ఈ కచేరీలు అతనికి దేశం మొత్తంలో ప్రజాదరణ తీసుకురావడమే కాక, సంగీతం ద్వారా దేశ సమైక్యతను పెంపొందించడానికి దోహదపడ్డాయి. బాలమురళీకృష్ణ వయోలిన్, వయోలా, వీణ, మృదంగం మెదలగు సంగీతవాయిద్యాలు వాయించడంలో ప్రావీణ్యం సంపాదించాడు. ఎన్నో జాతీయ, అంతర్జాతీయ పురస్కారాలు అందుకొన్నాడు. ఇతను తిరుపతి తిరుమల దేవస్థానము, శృంగేరి పీఠాలకు ఆస్థాన విద్వాంసుడు తన చిన్నప్పుడు గురువు పారుపల్లి రామక్రిష్ణయ్య వెంట తమిళనాడు అంతా తిరిగాడు. అప్పట్లో ప్రతి ఊళ్ళోనూ రసికమణి అని పేరుమోసిన ఒక ధనవంతుడైన సంగీతప్రియుడుండేవాడు. అతని మెప్పు పొంది, వాళ్ళింటో కచేరీ చేస్తేనే యువ కళాకారులకి గౌరవం దక్కేది. చిన్నవయసులో గురువు వెంట వెళ్ళిన బాలమురళి వారందరి ముందరా గాత్రం వినిపించి బహుమతులూ, ప్రశంసలూ పొందడంతో అతనికి అనేక స్థానిక అవకాశాలు లభిస్తూ ఉండేవి. క్రమంగా ఈ పాతకాలపు పద్ధతులన్నీ వెనకబడడంతో సంగీతసభల ప్రాబల్యం పెరిగింది.బాలమురళీకృష్ణ అమెరికా, కెనడా, బ్రిటన్, ఇటలీ, ఫ్రాన్స్, రష్యా, శ్రీలంక, మలేశియా, సింగపూర్, అనేక ఇతర దేశాలలో కచేరీలు చేశాడు. తెలుగులోనే కాక సంస్కృతం, కన్నడం, తమిళం, హిందీ, బెంగాలీ, పంజాబీ భాషలలో కూడా పాటలు పాడాడు. ఫిబ్రవరి 18 న అనకాపల్లిలో చివరిసారిగా కచేరీ చేశాడు.1957 జనవరి 12న విడుదలైన వరలక్ష్మీ పిక్చర్స్ వారి సతీ సావిత్రి సినిమా ద్వారా అతను గాయకుడుగా, సంగీత దర్శకుడిగా చిత్రరంగానికి పరిచయమయ్యాడు. తర్వాత అతను గాత్రధర్మానికి అనువైన చిత్రాల్లో సంగీత దర్శకులు అతనుచేత పాడిస్తూ వచ్చారు. 1967లో రోజా రమణి ప్రహ్లాదుడిగా, ఎస్. వి. రంగారావు హిరణ్యకశిపుడిగా నటించిన భక్త ప్రహ్లాద చిత్రంలో అతను నారదుడిగా నటించాడు. అదే సినిమాలో అతను ఆది అనాదియు నీవే దేవా, నారద సన్నుత నారాయణా, వరమొసగే వనమాలి పాటలు కూడా పాడాడు. అలాగే నర్తనశాల చిత్రంలో అతను పాడిన సలలిత రాగ సుధారస సారం, శ్రీరామాంజనేయ యుద్ధంలో మేలుకో శ్రీరామా, ముత్యాల ముగ్గు సినిమాలో శ్రీరామ జయరామ, గుప్పెడు మనసు చిత్రంలో మౌనమె నీ బాస ఓ మూగ మనసా, మేఘసందేశం చిత్రంలో పాడనా వాణి కల్యాణిగా మొదలైన పాటలు బహుళ ప్రజాదరణ పొందాయి. కన్నడ సినిమా మధ్వాచార్యకు అతను అందించిన సంగీతానికి గాను 1986లో ఉత్తమ సంగీత దర్శకునిగా, హంసగీతెలో ఆలపించిన గీతానికి 1975లో ఉత్తమ సినీ గాయకునిగా జాతీయ సినిమా పురస్కారాలు పొందారు. చెన్నై లోని తన స్వగృహంలో బాలమురళీకృష్ణ నవంబర్ 22, 2016 మధ్యాహ్న భోజనం తరువాత నిద్రించి నిద్రలోనే అనాయాస మరణం పొందాడు.

## కేటీఆర్‌ను జైలుకు పంపిస్తా..

## రేవంత్‌రెడ్డి నోట సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్, నవంబర్ 21, తెలంగాణలో రాజకీయాలు మరింత రంజుగా మారుతున్నాయి. లగచర్ల ఘటన తర్వాత అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య మాటల యుద్ధం మరింత పెరిగింది.తెలంగాణలో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య మాటల యుద్ధం మరింత ముదిరింది. మొన్నటి వరకు రైతు రుణమాఫీ, తర్వాత మూసీ ప్రక్షాళనపై ఇరుపక్షాలు రాజకీయం చేశాయి. ఇప్పుడు లగచర్ల ఘటనపై అధికార, విపక్షాల మధ్య పొలిటకల్ వార్ నడుస్తోంది. లగచర్లలో రైతులను ప్రభుత్వం అన్యాయంగా అరెస్టు చేయిస్తోందని బీఆర్ఎస్ నాయకులు రేవంత్ సర్కార్‌పై ఆరోపణలు చేస్తున్నారు. ఇక అధికారులపై దాడిచేసిన వారిని అరెస్టు చేయకుండా ముద్దు పెట్టుకుంటామని బీఆర్ఎస్‌కు దీటుగా బదులిస్తున్నారు అధికార పార్టీ మంత్రులు, నేతలు. తాజాగా ఈ విషయంపై సీఎం రేవంత్‌రెడ్డి కూడా స్పందించారు. లగచర్ల కుట్ర వెనుక ఉన్నవారితో కూడా ఉచలు లెక్కబెట్టిస్తానని పరోక్షంగా కేటీఆర్‌ను హెచ్చరించారు. వేములవాడ పర్యటనలో భాగంగా నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. కేటీఆర్‌ను కుట్రదారుగా సీఎం అభివర్ణించారు. ఆయన కుట్రలను గమనిస్తునానమని తెలిపారు. త్వరలోనే ఊచలు లెక్కబెట్టాల్సి వస్తుందని వార్నింగ్ ఇచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్, హరీశ్‌రావు తీవ్రస్థాయిలో ఆరోపణలు చేస్తున్నారు. ఏ పనిచేసినా దానిని తప్పుగా ప్రజల్లోకి తీసుకెళు_న్నారు. ప్రభుత్వాన్ని విమర్శించడమే లక్ష్యంగా రాజకీయాలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్‌రెడ్డి కూడా ఆ ఇద్దరినీ టార్గెట్ చేశారు. బిల్లా, రంగ అంటూ ప్రతీ మీటింగ్‌లో ఇద్దరిపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తుతున్నారు. కేటీఆర్‌ను పక్కా ఆధారాలతో అరెస్టు చేయాలన్న ఆలోచనలో ఉన్నారు. దీంతో హరీశ్ నోరు కూడా మూత పడుతుందని భావిస్తున్నారు. ఇప్పటికే ఫార్ములా?1 రేసు కేసులో రూ.55 కోట్లు విదేశీ కంపెనీకి కేటాయించిన కేసులో కేటీఆర్ చుట్టూ ఉచ్చు బిగుస్తోంది. మరోవైపు తాజాగా జరిగిన లగచర్ల ఘటనలో కూడా కేటీఆర్ పేరే ప్రనముఖంగా వినిపిస్తోంది.కేటీఆర్‌పై కోపంతో ఊగిపోతున్న సీఎం రేవంత్‌రెడ్డి.. ఇప్పటి వరకు కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు అరెస్టు గురించి ఎక్కడా మాట్లాడలేదు. కానీ తొలిసారిగా వేములవాడ సభలతో తన మనసులో మాట బయట పెట్టారు. త్వరలోనే కేటీఆర్ ఊచలు లెక్కబెడతారని స్పష్టం చేశారు. ఫార్ములా రేసుతోపాటు, లగచర్ల ఘటన కుట్రదారుగా కేటీఆర్‌పై అభియాగాలు ఉన్నాయి. ఇప్పటికే లగచర్ల ఘటనలో పట్నం మహేందర్‌రెడ్డిని అరెస్టు చేశారు. ఏ2 నిందితుడు సురేష్ కోర్టులో లొంగిపోయాడు. వీరి వాంగ్మూలం ఆధారంగా కేటీఆర్‌ను అరెస్టు చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అందుకే రేవంత్‌రెడ్డి కేటీఆర్ అరెస్టు గురించి గుట్టు విప్పారని తెలుస్తోంది. అందులో భాగంగా కేటీఆర్‌ను కుట్రదారుగా అభివర్ణించారు.

## తెలంగాణలో పవర్ వార్.. ఏపీలో టామ్ అండ్ జెర్రీ షో

హైదరాబాద్, నవంబర్ 21, తెలుగు రాష్ట్రాల్లో భిన్నమైన రాజకీయాలు జరుగుతున్నాయి. ఆరు నెలల వ్యవధిలో రెండు రాష్ట్రాల్లో అధికార పార్టీలో ప్రతిపక్షానికి పరిమితమయ్యాయి. ఇక ఇప్పుడు రెండు రాష్ట్రాల్లో రాజకీయాలు మారిపోయాయి.రెండు తెలుగు రాష్ట్రాల్లో ఆరు నెలల వ్యవధిలో అధికార మార్పిడి జరిగింది. ప్రజలు అధికారంలో ఉన్నవారిని ప్రతిపక్షంలో.. ప్రతిపక్షంలో ఉన్నవారిని అధికారంలోకి తెచ్చారు. దీంతో రెండు రాష్ట్రాల్లోనూ రాజకీయాలు మారిపోయాయి. తెలంగాణలో బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు అభివృద్ధి జరిగిగింది. ఏపీలో వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు రాజకీయాలు, విధ్వంసాలు జరిగాయి. ఇక ప్రభుత్వాలు మారిన తర్వాత రాజకీయలు, అభివృద్ధి కూడా తారుమారైంది. ఇప్పుడు రేవంత్ సర్కార్ తెలంగాణలో రాజకీయాలు చేస్తుంటే.. ఏపీలో చంద్రబాబు ప్రభుత్వం అభివృద్ధిపై దృష్టిపెట్టింది.తెలంగాణలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభంలో గుడ్ సీఎంగా గుర్తింపు తెచ్చుకున్నారు. సమష్టి నిర్ణయాలు, అందరినీ కలుపుకుపోయే తత్వంతో ఆయనకు మంచి మార్కులే పడ్డాయి. అయితే ప్రతిపక్ష బీఆర్ఎస్‌ను కట్టడి చేయడంలో ఇప్పుడు తడబడుతున్నారు. బీఆర్ఎస్ దూకుడును అడ్డుకోవడంలో రేవంత్‌తోపాటు, ఆయన మంత్రులు కూడా వెనుకబడుతున్నారు. ఒవసారి నాలుగైదు కేసుల విచారణ జరుగుతున్నా.. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావులు ఏమాత్రం బెదరడం లేదు. రేవంత్‌రెడ్డిపై ఎదురుదాడి చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిఫెన్స్‌లో పడేస్తున్నారు. హైడ్రా కూల్చివేతలు, మూసీ ప్రక్షాళన పేరిట ఇళ్లు కూల్చడం రేవంత్ సర్కార్‌కు మైనస్‌గా మారాయి. పరిశ్రమలు, పెట్టుబడులు సాధించకపోవడంతో బీఆర్ఎస్ నేతలు రేవంత్‌ను టార్గెట్ చేస్తున్నారు. తాజాగా రేవంత్‌రెడ్డి నియోజకవర్గం కొడంగల్‌లో పార్మా కంపెనీకి భూసేకరణ విషయం బీఆర్ఎస్‌ను అడ్వాంటేజ్‌గా తీసుకుంది. దాడిచేసింది బీఆర్ఎస్ నేతలే అయినా.. మళ్లీ తమకే దెబ్బతాకినట్లు ఎస్టీ కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. రాష్ట్రపతికి ఫిర్యాదు చేసే ఆలోచనలో కూడా ఉన్నారు.ఇక టీడీపీ?బీజేపీ?జనసేన నేతృత్వంలో ఏపీలో ఏర్పడిన కూటమి ప్రభుత్వ పాలనలో ఏపీలో అభివృద్ధి ఊపందుకుంది. గత విధ్వంసం నుంచి ఏపీ రికవరీ అవుతోంది. ఇదే సమయంలో కూటమి సర్కార్ వైసీపీ నేతలను ఓ ఆటాడుకుంటుంది. టామ్ అండ్ జెర్రీలా రెండు పార్టీల మధ్య రాజకీయాలు సాగుతున్నాయి. తెలంగాణలో వైసీపీకి ఎమ్మెల్యే బలం ఉంది. కానీ ఏపీలో వైసీపీకి ఆ అవకాశం లేకుండా పోయింది. దీంతో వైసీపీని అధికార టీడీపీ తరుముతోంది.

## రా సామి... సభకు రా...

## కేసీఆర్ ఇగో టచ్ చేసే పనిలో

వరంగల్, నవంబర్ 21,మొన్నటి వరకు గులాబీ దళపతి మౌనం తెలంగాణ పాలిటిక్స్‌లో హాట్ టాపిక్‌గా కొనసాగింది. ఇప్పుడు సీఎం రేవంత్ బరస్ట్ అవడం టాక్ ఆఫ్ ది పాలిటిక్స్‌గా మారుతోంది. ఏడాది ఉత్సవాల్లో భాగంగా నిర్వహిస్తోన్న సభల్లో..బీఆర్ఎస్ అధినేతను టార్గెట్ చేస్తున్నారు సీఎం రేవంత్ రెడ్డి. ఏకంగా కేసీఆర్ అనే మొక్కను మళ్లీ మొలవనివ్వంటున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిస్తానని చెప్పి ఓడించా..పార్లమెంట్ ఎన్నికల్లో గుండు సున్నా సీట్లే అని చెప్పా.. చేసి చూపించా..మళ్లీ చెప్తున్నా బీఆర్ఎస్ అనే మొక్కను మళ్లీ మొలకెత్తనివ్వను రాసి పెట్టుకోండి అంటూ సవాల్ చేస్తున్నారు రేవంత్. అంతేకాదు దమ్ముంటే అసెంబ్లీకి రావాలంటూ గులాబీ దళపతి ఇగోను టచ్ చేసి ప్రయత్నం చేస్తున్నారు సీఎం.మౌనంగా ఫామ్ హౌస్‌లో పడుకుంటే నీ సంగతి తేలవదనుకోకు..నీ ముందు తెలుసు..నీ వెనక తెలుసు..నీ ఉపాయం తెలుసు..ఉబలాటం తెలుసు అంటున్నారు రేవంత్. మొన్నటి వరకు కేసీఆర్ ఎక్స్‌పైరీ మెడిసిన్ అన్న రేవంత్..ఇప్పుడు ఒక్కసారిగా బీఆర్ఎస్ అధినేత టార్గెట్ చేసి మాట్లాడటం హాట్ టాపిక్ అవుతోంది. అయితే కొన్నాళ్లుగా కేసీఆర్ మౌనంగా ఉంటున్నారు. అవసరమనిపిస్తే పార్టీ నేతలను ఫాంహౌస్‌కు పిలిచి మాట్లాడుతున్నారు.ఈ మధ్యే పాలకుర్తి నుంచి పలువురు బీఆర్ఎస్‌లో చేరిన సందర్భంగా మాట్లాడిన గులాబీ బాస్ ఎక్కడా రేవంత్ పేరు ప్రస్తావించలేదు. ఏం కోల్పోయారో ప్రజలకు అర్థమైంది.. ఫ్యూచర్ అంతా బీఆర్ఎస్‌దేనని చెప్పారు కేసీఆర్. రేవంత్ మాత్రం కేసీఆర్ చేసిన కామెంట్స్‌ను ప్రస్తావిస్తూ తెలంగాణ ఏం కోల్పోయిందో చెప్పాలంటూనే..పర్సనల్ అటాకింగ్‌కు దిగుతున్నారు. దమ్ముంటే అసెంబ్లీకి రా అని సవాల్ చేయడం వెనక..కేసీఆర్‌ను రెచ్చగొట్టే ఎత్తుగడ ఉందన్న చర్చ జరుగుతోంది.వరంగల్ సభలో రేవంత్ చేసిన నాలుగు కామెంట్స్ చాలా ఇంట్రెస్టింగ్‌గా మారాయి. ఫాంహౌస్‌లో మౌనంగా పడుకుంటే నీ సంగతి తెల్వదనుకోకు..నీ ముందు తెలుసు.. వెనక తెలుసు..నీ ఉపాయం, ఉబలాటం తెలుసు అన్నారు. కేసీఆర్ ఉపాయానికి తన దగ్గర విరుగుడు కూడా ఉందంటున్నారు రేవంత్. అసలు కేసీఆర్ ఫాంహౌస్‌లో ఏం చేస్తున్నారు? ఇదే ఇప్పుడు చర్చనీయాంశం అవుతోంది.

అందరు అనుకుంటున్నట్లే మౌనంగా ఉంటూ కేసీఆర్ తన పని తాను చేసుకుంటూ పోతున్నారా? కేసీఆర్ చేస్తున్న ఉపాయం ఏంటి? రేవంత్ మాటల్లో అర్థమేంటి.? ఇదే ఇప్పుడు తెలంగాణ గడ్డ మీద హాట్ టాపిక్‌గా మారింది.ఇంతకీ కేసీఆర్ ఏం ప్లాన్ చేస్తున్నట్లు? గులాబీ దళపతి వ్యూహరచనేంటి? కేసీఆర్ వేస్తున్న ప్లాన్ ఏంటో రేవంత్‌కు తెలిసిపోయిందా? అందుకే అంతా తెలుసు..నీ ఉపాయానికి విరుగుడు ఉందంటున్నారా? అసలేం జరుగుతోందనేది ఆసక్తికరంగా మారింది. ఇంతకీ కేసీఆర్ ఏం ప్లాన్ చేస్తున్నారు? దానికి రేవంత్ దగ్గర ఉన్న విరుగుడు ఏంటిది? ఇదే ఇప్పుడు టాక్ ఆఫ్ తెలంగాణ పాలిటిక్స్‌గా మారింది. రేవంత్ దగ్గర ఉన్న విరుగుడు అరెస్టులేనా? అనేది కూడా డిస్కషన్ పాయింట్ అవుతోంది.కేసీఆర్ సైలెంట్‌గా ఉండటంపై తెలంగాణ ప్రజల్లో ఆసక్తికర చర్చ జరుగుతోంది. అయితే ప్రభుత్వానికి ఏడాది సమయం ఇవ్వాలనే గులాబీ బాస్ సైలెంట్‌గా ఉంటున్నారని బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి. కానీ రేవంత్ మాటలను బట్టి చూస్తుంటే కేసీఆర్ మౌనం వెనక ఏదో ఉందన్న చర్చ తెరపైకి వస్తోంది. అంతేకాదు కేసీఆర్ తన పేరు ప్రస్తావించకుండా విమర్శించడం..ఫాంహౌస్‌లో ఉండే వ్యూహరచణ చేస్తూ ప్రభుత్వంపై వ్యతిరేకత సృష్టిస్తున్నారని రేవంత్ ఆగ్రహంతో రగిలిపోతున్నారట.

అందుకే అసెంబ్లీకి రావాలంటూ సవాల్ చేస్తున్నారట. కేసీఆర్ బయటికి వచ్చి తన పేరు ప్రస్తావించి మాట్లాడినా..లేక అసెంబ్లీకి వచ్చినా బీఆర్ఎస్ హయాంలో అక్రమాలు చేశారంటూ కార్నర్ చేసి ఆయనను సైలెంట్ చేయాలని ప్లాన్ చేస్తున్నారట.

ఎంతసేపు తాను కేసీఆర్ మీద మాట్లాడుతుంటే ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు వెళు_న్నాయని..కేసీఆర్ తనను విమర్శిస్తే ఆయన మీద మరింత అగ్రెసివ్‌గా కామెంట్స్ చేయొచ్చని రేవంత్ భావిస్తున్నట్లు చర్చ జరుగుతోంది.

బీఆర్ఎస్ మాత్రం రేవంత్‌కు కౌంటర్ ఇవ్వడానికి కేటీఆర్, హరీశ్ ఇద్దరూ చాలంటోంది. రేవంత్ అయితే కేసీఆర్‌నే టార్గెట్ చేస్తున్నారు. ఇదంతా చూస్తుంటే రెచ్చగొట్టి గులాబీ బాస్‌ను ప్రజల్లోకి తీసుకొచ్చే ప్లాన్ జరుగుతోందన్న టాక్ వినిపిస్తోంది. కేసీఆర్ మౌనాన్ని బద్దలు చేయాలని..ఆయన ఏదో ప్లాన్ చేస్తున్నారన్న చర్చకు ఎండ్ కార్డ్ వేయాలని అనుకుంటున్నారట రేవంత్. అందుకే కేసీఆర్ ఇగోను టచ్ చేసేలా మాట్లాడుతున్నారని అంటున్నారు పొలిటికల్ ఎనలిస్టులు.తన మాటలకు కేసీఆర్ రియాక్ట్ అయి అసెంబ్లీకి వస్తే..పొలిటికల్ సినారియోను తనకు అడ్వాంటేజ్‌గా మార్చుకోవచ్చనేది రేవంత్ ప్లాన్ అంటున్నారు.

మరి రేవంత్ సవాల్‌ను స్వీకరించి కేసీఆర్ అసెంబ్లీకి వస్తారా..పోనీ రేవంత్ కామెంట్స్ మీద కేసీఆర్ రియాక్ట్ అయినా అవుతారా అనేది అంటే డౌటే అంటున్నారు

పొలిటికల్ ఎనలిస్టులు. రేవంత్ రెచ్చగొడితే కేసీఆర్ బయటికి వస్తారా లేక ఎప్పుడు మౌనం వీడాలో తనకు తానే నిర్ణయించుకుని బయటికి వస్తారా అనేది చర్చనీయాంశం అవుతోంది. సీఎం, మాజీ సీఎం ఎత్తుగడల్లో ఎవరు పైచేయి సాధిస్తారనే కూడా టైమే డిసైడ్ చేయనుంది.

## ఆదానికో న్యాయం..నాకో న్యాయమా ఎమ్మెల్సీ కవిత

హైదరాబాద్ అదానీ వ్యవహారం పై బీఆర్ఎస్ నేత, ఎంఎల్సీ కవిత సంచలన ట్వీట్ చేసారు. బీజేపీ, ప్రధాని మోడీ పై తీవ్ర ఆరోపణలు చేసారు. జైల్ నుంచి విడుదల అయ్యాక తొలిసారి రాజకీయ వ్యాఖ్యలు చేసారామే. ఎన్ని సార్లు ఎన్ని ఆరోపణలు వచ్చినా ప్రధాని అదానీ వైపేనా ?? అని ప్రశ్నించారు. అఖండ భారతంలో అదానికో న్యాయం. ఆడబిడ్డకో న్యాయమా అని ప్రశ్నించారు. ఆధారాలు లేకున్నా ఆడబిడ్డను కాబట్టి అరెస్ట్ చేయడం ఈజీ. ఆధారాలు ఉన్నా అదానీను అరెస్ట్ చేయడం మాత్రం కష్టమా అని ప్రధానిని ప్రశ్నించారు.

## శుక్రవారం అసెంబ్లీ కమిటీ హాల్లో పీఏసీ సభ్యత్వాలకు ఓటింగ్

అమరావతి శుక్రవారం అసెంబ్లీ కమిటీ హాల్ లో పీఏసీ సభ్యత్వాలకు ఓటింగ్ జరగనుంది. సభ జరిగే సమయంలోనే బ్యాలెట్ పద్ధతిలో పోలింగ్ జరగనుంది. టీడీపీ తరపున ఏడుగురు సభ్యులు నామినేషన్లు వేసారు. – టీడీపీ తరపున శ్రీరాం రాజగోపాల్, బీవీ జయనాగేశ్వరరెడ్డి, ఆరిమిల్లి రాధాకృష్ణ, అశోక్రెడ్డి, బూర్ల రామాంజనేయులు, నక్కా ఆనంద్బాబు, కోళ్ల లలిత కుమారి నామినేషన్లు వేసారు. జనసేన తరపున పులవర్తి రామాంజనేయులు, – బీజేపీ తరపున నామినేషన్ వేసిన విష్ణు కుమార్రాజు నామినేషన్ వేసారు.

పీఏసీ ఛైర్మన్గా జనసేన ఎమ్మెల్యే పులవర్తి ఎన్నికయ్యే అవకాశం వుంది. పులవర్తి రామాంజనేయులు మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. – పీఎస్ యూ ఛైర్మన్గా కూన రవికుమార్ ఎన్నికయ్యే అవకాశం వుంది. – అంచనాల కమిటీ ఛైర్మన్గా వేగుళ్ల జోగేశ్వరరావు ఎన్నికయ్యే అవకాశం వుంది.

# సినిమా



## నాన్‌స్టాప్‌గా నవ్వుతూనే ఉంటారు



వెంకటేష్, దర్శకుడు అనిల్ రావిపూడి, శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ కాంబినేషన్‌లో రూపొందిన మూడవ చిత్రం 'సంక్రాంతికి వస్తున్నాం'. దిల్ రాజు సమర్పణలో శిరీష్ నిర్మించారు. ఈ సినిమా రిలీజ్ డేట్ అనౌన్స్‌మెంట్ సందర్భంగా హీరో వెంకటేష్ మాట్లాడుతూ,'సంక్రాంతికి ఒక మంచి ఎంటర్‌టైనర్ ఇవ్వాలనే ఉద్దేశంతో సినిమాని అద్భుతంగా ఫినిష్ చేసి, ప్రేక్షకులు ముందుకు తీసుకొస్తున్నాం. ప్రేక్షకులకి, ఫ్యాన్స్‌కి, ఫ్యామిలీస్‌కి అందరికీ ఈ సినిమా నచ్చుతుంది. ఇది నా కెరీర్‌లోనే బెస్ట్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్. ఆద్యంతం నవ్వుతూనే ఉంటారు. దర్శకుడు అనిల్‌తో వర్క్ చేయడం చాలా సౌకర్యంగా ఉంటుంది. సంక్రాంతి కానుకగా జనవరి 14న ప్రేక్షకుల ముందుకు వస్తున్నాం' అని అన్నారు. ''గేమ్ ఛేంజర్', 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాలతో సంక్రాంతికి వండర్స్ క్రియేట్ చేయబోతున్నాం. అలాగే బాలయ్య 'డాకు మహారాజ్' సినిమాని కూడా మేమే రిలీజ్ చేస్తున్నాం. ఈ మూడు సినిమాలు సంక్రాంతికి పెద్ద విజయాలు సాధించబోతున్నాయి. ఈ సినిమా రషెస్ చూసి నాన్ స్టాప్‌గా నవ్వుకున్నాను. దర్శకుడు అనిల్ క్యాలెండర్‌లో ఈ సినిమా బెస్ట్ సినిమాగా నిలుస్తుంది' అని నిర్మాత దిల్ రాజు చెప్పారు. డైరెక్టర్ అనిల్ రావిపూడి మాట్లాడుతూ,'సంక్రాంతికి నాకు స్పెషల్ కనెక్షన్ ఉంది. సంక్రాంతికి వచ్చిన 'ఎఫ్ 2', మహేష్‌తో చేసిన 'సరిలేరు నీకెవ్వరు' సంక్రాంతి బ్లాక్ బస్టర్స్. మళ్ళీ ఈ సినిమాతో మీ అందరినీ నవ్వించడానికి వస్తున్నాం. ఎక్స్ కాప్, ఎక్స్‌గర్ల్ ఫ్రెండ్, ఎక్సలెంట్ వైఫ్ మధ్య జరిగే బ్యూటీఫుల్ జర్నీ ఇది. దీన్ని ఒక క్రైమ్ బ్యాక్‌డ్రాప్‌లో చేశాం. ఖచ్చితంగా థ్రిల్ ఫీలౌతారు. వెంకటేష్, నా కాంబినేషన్‌లో హ్యాట్రిక్ ఫిల్మ్‌గా రాబోతోంది' అని అన్నారు.

## ఇఫీలో హిందీ ట్రైలర్ రిలీజ్



దర్శక, నిర్మాత మోహన్ వడ్లపట్ల రూపొందించిన చిత్రం 'వీ4వీ' (మోటీవ్ ఫర్ మర్డర్). ఈ నెల 23వ తేదీ సాయంత్రం 7 గంటలకు ఈ చిత్ర హిందీ ట్రైలర్‌ను ప్రతిష్టాత్మక గోవా ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్ ఆఫ్ ఇండియా (ఇఫీ)లో ఐఎమ్‌పిపిఎ ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్, దేశ, విదేశీయ సినీ ప్రముఖుల సమక్షంలో రిలీజ్ చేయబోతున్నారు. ఈ సందర్భంగా దర్శక, నిర్మాత మోహన్ వడ్లపట్ల మాట్లాడుతూ,'యూనివర్సల్ సబ్జెక్ట్‌తో రూపొందిన చిత్రమిది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న సినీ ప్రేక్షకులు మా మూవీని చూసి థ్రిల్ అవుతారు. మోటీవ్ ఫర్ మర్డర్ అని తెలిసినప్పుడు మైండ్స్ బ్లో అవుతాయి. అనూహ్యమైన సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్‌ని ఈ చిత్రం ద్వారా నేను మీ అందరికీ అందించబోతున్నాను. త్వరలోనే ఐదు భాషల్లో ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమాను విడుదల చేస్తాం' అని తెలిపారు. తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళం భాషలలో ఈ సస్పెన్స్ థ్రిల్లర్ తెరకెక్కింది. జో శర్మ, సంబీత్ ఆచార్య, శుభలేఖ సుధాకర్, సత్యకృష్ణ, ఎంఆర్‌సి వడ్లపట్ల, పసునూరి శ్రీనివాస్ తదితరులు నటించిన ఈ చిత్రానికి కథ: మోహన్ వడ్లపట్ల, రాహుల్ అడబాల, జో శర్మ, స్క్రీన్ ప్లే: మోహన్ వడ్లపట్ల, రాహుల్ ఆడబాల, డైలాగ్స్: శ్రీచక్ర మల్లికార్జున, సంగీతం: వసంత్ ఇసాయిపెట్టై, డిఓపీ: సంతోష్ షానమోని, ఎడిటింగ్: పవన్ ఆనంద్.

# 100% మంచి సినిమా



'దేవకి నందన వాసుదేవ'తో హీరో అశోక్ గల్లా అలరించడానికి సిద్ధంగా ఉన్నారు. అర్జున్ జంధ్యాల దర్శకుడు. ప్రశాంత్ వర్మ కథ అందించారు. నల్లపనేని యామిని సమర్పణలో లలితాంబిక ప్రొడక్షన్స్ బ్యానర్‌పై సోమినేని బాలకృష్ణ నిర్మించారు. ఈనెల 22న ఈ సినిమా థియేటర్లలోకి రానుంది. ఈ సందర్భంగా మేకర్స్ నిర్వహించిన ప్రీరిలీజ్ ఈవెంట్‌కు డైరెక్టర్ బోయపాటి శ్రీను, హీరో సుధీర్ బాబు ప్రత్యేక అతిథులుగా విచ్చేసి, చిత్ర విజయాన్ని ఆకాంక్షించారు. హీరో అశోక్ గల్లా మాట్లాడుతూ,'ప్రశాంత్ వర్మ ఒక సినిమాతో వస్తున్నారంటే అది ఖచ్చితంగా ఇంట్రెస్టింగ్‌గా ఉంటుంది. ఆయన కథ ఇవ్వడంతో బాలా చాలా గ్రాండ్‌గా ఈ సినిమాని తీశారు. అర్జున్ చాలా గ్రేట్ విజన్‌తో అద్భుతంగా తెరకెక్కించారు. మా సినిమా గురించి చాలా కాన్ఫిడెంట్‌గా ఉన్నాము. మీరు డెఫినెట్‌గా ఎంజాయ్ చేసేలా ఉంటుంది' అని తెలిపారు. 'ఈ కమర్షియల్ డివైన్ థ్రిల్లర్‌లో అన్ని ఎలిమెంట్స్ ఉన్నాయి. ఇందులో సత్యభామగా అలరిస్తా. నటిగా అర్థవంతమైన కథలు చెప్పాలని తొలి అడుగు వేస్తున్నాను' అని హీరోయిన్ మానస వారణాసి చెప్పారు. డైరెక్టర్ అర్జున్ జంధ్యాల మాట్లాడుతూ,'టీమ్ సహకారంతో అద్భుతమైన అవుట్ పుట్ వచ్చింది. ప్రశాంత్ కథ ఇచ్చారు. సినిమా అంతా కంప్లీట్ అయిన తర్వాత ఆయనకి చూపించాను. చూసి ఆయన చాలా సర్‌ప్రైజ్ ఫీల్ అయ్యారు. చాలా అద్భుతంగా డెవలప్ చేసి తీశావ్ అన్నారు. ఈ సినిమా మీద నమ్మకంతో నిర్మాత బాల మొదటి పది నిమిషాలను ముందే చూపించాలని నిర్ణయించుకున్నారు. ఈ సినిమా చూసిన ప్రతి ప్రేక్షకుడు అద్భుతమైన సినిమాని తీశారని ప్రశంసిస్తారు.

## సినీ నటి కస్తూరికి ఊరట

### తెలుగువారిపై అనుచిత వ్యాఖ్యల కేసు

### రిమాండ్ లో ఉన్న కస్తూరి ,బెయిల్ మంజూరు చేసిన ఎగ్మోర్ మేజిస్ట్రేట్

తమిళనాడులోని తెలుగువారిపై అనుచిన వ్యాఖ్యలు చేసిన కేసులో రిమాండ్ లో ఉన్న సినీ నటి కస్తూరికి ఊరట లభించింది. చెన్నైలోని ఎగ్మోర్ కోర్టు ఆమెకు బెయిల్ మంజూరు చేసింది.

ఈ నెల 3వ తేదీన చెన్నైలో జరిగిన ఓ సభలో కస్తూరి మాట్లాడుతూ... తమిళనాడులోని తెలుగువారిపై అనుచిత వ్యాఖ్యలు చేశారు. అధికారిక డీఎంకే పార్టీని టార్గెట్ చేస్తూ ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ క్రమంలో కస్తూరిపై తమిళనాడులోని తెలుగు సంఘాలు పలు చోట్ల పోలీసులకు ఫిర్యాదు చేశాయి. దీంతో, ఆమెపై పలు చోట్ల కేసులు నమోదయ్యాయి.

ఈ నేపథ్యంలో ఆమె ముందస్తు బెయిల్ కోసం కోర్టును ఆశ్రయించగా... ఆమె విన్నపాన్ని కోర్టు తిరస్కరించింది. దీంతో, హైదరాబాద్ లో ఉన్న ఆమెను పోలీసులు అరెస్ట్ చేసి ఎగ్మోర్ మేజిస్ట్రేట్ ముందు హాజరుపరిచారు. ఈ క్రమంలో ఆమెకు ఈనెల 29 వరకు కోర్టు రిమాండ్ విధించింది. ఆ తర్వాత ఆమె బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. ఆమె పిటిషన్ పై విచారణ జరిపిన మేజిస్ట్రేట్ దయాళన్ ఆమెకు బెయిల్ మంజూరు చేశారు.

## మాయగా సర్‌ప్రైజ్ చేస్తా..



విశ్వక్ సేన్ నటించిన తాజా చిత్రం 'మెకానిక్ రాకీ'. నూతన దర్శకుడు రవితేజ ముళ్లపూడి దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని ఎస్ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై రామ్ తాళ్లూరి నిర్మించారు. ఈ చిత్రం ఈనెల 22న విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ శ్రద్ధా శ్రీనాథ్ మీడియాతో ముచ్చటించారు. 'ఈ సినిమాలో మాయ అనే డిఫరెంట్ క్యారెక్టర్ చేశాను. ఇప్పటివరకూ చేయని క్యారెక్టర్ ఇది. చాలా ఛాలెంజ్‌గా తీసుకుని నటించాను. ఈ కథలో నా క్యారెక్టర్ కాంట్రీబ్యూషన్ చాలా క్రూషియల్‌గా ఉంటుంది. మెకానిక్ రాకీ జీవితంలో మాయ ఎలాంటి రోల్ ప్లే చేసిందనేది చాలా ఆసక్తికరంగా ఉంటుంది. ప్రేక్షకులకి చాలా సర్‌ప్రైజ్‌లు, ట్విస్ట్‌లు ఉంటాయి. చాలా విజిల్ మూమెంట్స్ కూడా ఉంటాయి. డైరెక్టర్ రవితేజ చాలా అద్భుతంగా తీశారు. విశ్వక్‌తో కలిసి స్క్రీన్ షేర్ చేసుకోవడం చాలా ఆనందంగా ఉంది. తనతో గతంలో ఒక సినిమా చేయాల్సి ఉంది. మిస్ అయ్యింది. ఈ సినిమాలో మా కెమిస్ట్రీ చాలా బాగుంటుంది. జేక్స్ బిజోరు అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చారు. ఎస్ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత రామ్ తాళ్లూరి చాలా గ్రాండ్‌గా నిర్మించారు. టెక్నికల్‌గా సినిమా టాప్ నాచ్‌లో ఉంటుంది. నా తొమ్మిదేళ్ళ సినీ జర్నీలో ప్రతి సినిమాని ఒక లెర్నింగ్ ఎక్స్‌పీరియన్స్‌గా తీసుకుని, ముందుకు వెళుతున్నాను. నేను నటించిన 'డాకు మహారాజ్' సంక్రాంతికి వస్తోంది. తమిళంలో ఓ వెబ్ సిరీస్ చేస్తున్నాను. విష్ణు విశాల్‌తో చేస్తున్న సినిమా కూడా త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది'.

## భిన్న కథాకథనాలు

నిర్మాత ఆర్‌బిచౌదరి సమర్పణలో మెగా సూపర్ గుడ్ ఫిలింస్ పతాకంపై రూపొందిన చిత్రం 'తల'. ఎన్.వి.ప్రసాద్, వాకాడ అంజన్ కుమార్ నిర్మాతలు. అమ్మ రాజశేఖర్ దర్శకుడు. ఈ చిత్రంతో ఆయన తనయుడు అమ్మ రాగిన్ రాజ్ హీరోగా పరిచయం అవుతున్నారు. త్వరలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు ఈ సినిమా రెడీ అవుతోంది. ఈ నేపథ్యంలో బుధవారం ఈచిత్ర టీజర్ లాంచ్ ఈవెంట్ ప్రసాద్ ల్యాబ్స్‌లో ఘనంగా జరిగింది. డైరెక్టర్ అమ్మ రాజశేఖర్ మాట్లాడుతూ, 'మూవీ టీజర్ మీకు బాగా నచ్చిందని ఆశిస్తున్నాను. మన బాడీకి తల ఎంత ముఖ్యమో నాకు ఈ సినిమా అంతే ఇంపార్టెంట్. నా కెరీర్‌లో దేవుడిగా భావించేది ఆర్.బి. చౌదరిని. డ్యాన్స్ మాస్టర్‌గా ఆయన నాకు ఫస్ట్ అవకాశం ఇచ్చారు. ఆయన సినిమాలతోనే నాకు మంచి గుర్తింపు వచ్చింది. ఇప్పుడు ఆయన నిర్మాణంలో మా అబ్బాయిని హీరోగా పరిచయం చేస్తుండటం సంతోషంగా ఉంది. ఇది చాలా డిఫరెంట్ స్టోరీ. ప్రేక్షకులు కోరుకునే అన్ని ఎమోషన్స్, ఎలిమెంట్స్ ఉన్న చిత్రమిది. త్వరలోనే సినిమాని విడుదల చేస్తాం' అని తెలిపారు. 'నాన్న(అమ్మ రాజశేఖర్) 'తల' మూవీ కథ చెప్పినప్పుడు నా క్యారెక్టర్‌ని బాగా చేయాలని ఫిక్స్ అయ్యాను. నాన్నకి మంచి పేరు తీసుకొచ్చే సినిమా ఇది. మీరంతా థ్రిల్ అయ్యేలా ఉంటుంది' అని హీరో అమ్మ రాగిన్ రాజ్ చెప్పారు.



# 5.8 కోట్ల నకిలీ రేషన్ కార్డుల ఏరివేత



డిజిటలైజేషన్ వల్ల ప్రజా పంపిణీ వ్యవస్థలో భారీ స్థాయిలో మార్పులు వచ్చాయని తద్వారా ఆహార భద్రతలో ప్రపంచానికే బెంచ్ మార్కును నెలకొల్పినట్టయిందని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. ఈ వ్యవస్థ ద్వారా దేశంలో మొత్తంగా 80.6కోట్ల మంది లబ్ధిదారులు ప్రయోజనం పొందుతుండగా, ఆధార్ ధ్రువీకరణ, ఈకేవైసీ వెరిఫికేషన్‌ల ద్వారా 5.8 కోట్ల నకిలీ రేషన్ కార్డులు తొలగిపోయాయని పేర్కొంది. కేంద్ర ఆహార మంత్రిత్వశాఖ ప్రకారం %ా% ఇప్పటివరకు 20.4 కోట్ల రేషన్‌కార్డుల డిజిటలీకరణ పూర్తయింది. దేశ వ్యాప్తంగా 5.33 లక్షల చౌకధరల దుకాణాలకు ఈ ఫోస్ పరికరాలు అందుబాటులో ఉన్నాయి. వీటి సాయంతో 99.8 శాతం కార్డులను ఆధార్‌తో అనుసంధానం చేయగా, 98.7 శాతం లబ్ధిదారుల ధ్రువీకరణ పూర్తయింది. మరోవైపు ఈ కేవైసీ ప్రక్రియతో ఇప్పటివరకు 64 శాతం లబ్ధిదారుల వెరిఫికేషన్ పూర్తయింది. ఆహార పదార్థాల సరఫరా విషయం లోనూ ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా పకడ్బందీగా వ్యవహరిస్తోందని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది.న సరకు రవాణాను ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు వీలుగా వెహికల్ లొకేషన్ ట్రాకింగ్ సిస్టమ్ నూ రైల్వేలతో అనుసంధానించామని తెలిపింది. ఇక వన్ నేషన్ వన్ రేషన్ కార్డు పథకంతో లబ్ధిదారులు దేశంలో ఎక్కడైనా సరకులు తీసుకునే అవకాశం కలిగిందని తెలిపింది.

# జార్ఖండ్‌లో ఎన్డీఏకే విజయావకాశాలు

ఖనిజ సంపదకు నిలయమైన జార్ఖండ్ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు ఎన్డీఏ, 'ఇండియా' కూటములకు ప్రతిష్టాత్మకంగా మారాయి. 24 జిల్లాలు, ఐదు డివిజన్లు ఉన్న జార్ఖండ్‌లో 81అసెంబ్లీ స్థానాలున్నాయి. ఉత్తర భారత దేశంలోనే అధికంగా ఆదివాసీల ప్రాబల్యం ఉన్న రాష్ట్రం జార్ఖండ్. జెఎంఎం, కాంగ్రెస్, ఆర్జేడీ, సీపీఐఎమ్ఎల్ పార్టీలతో కూడిన 'ఇండియా' కూటమి, బిజెపి, ఎజెఎస్‌యు, జేడీ(యూ), ఎల్‌జెపి పార్టీలతో కూడిన ఎన్డీఏ కూటమి ఎన్నికల్లో పోటాపోటీగా తలపడ్డాయి. జార్ఖండ్‌లో ప్రస్తుతం జెఎంఎం నేతృత్వంలోని 'ఇండియా' కూటమి ప్రభుత్వం కొనసాగుతోంది. రాష్ట్ర శాసనసభ ఎన్నికలపై క్షేత్రస్థాయిలో పీపుల్స్ పల్స్ రీసెర్చ్ సంస్థ ఎగ్జిట్ పోల్ నిర్వహించింది. ఎగ్జిట్ పోల్‌లో బిజెపి నేతృత్వంలోని ఎన్డీఏ జార?ండ్‌లో అధికారం చేపట్టే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. 81 శాసనసభ స్థానాలున్న జార్ఖండ్‌లో ప్రభుత్వ ఏర్పాటుకు కావాల్సిన మెజార్టీ సీట్లు 41. బిజెపి (42 నుండి 48స్థానాలు), ఎజెఎస్‌యు (25), కాంగ్రెస్ (814), జెఎంఎం (1623), ఇతరులు (610) స్థానాలు పొందే అవకాశాలున్నాయని ఎగ్జిట్ పోల్ సర్వేలో తేలింది. పీపుల్స్ పల్స్ ఎగ్జిట్ పోల్ సర్వే ఫలితాల ప్రకారం బిజెపి 42.1 శాతం, ఎజెఎస్‌యు 4.6 శాతం, కాంగ్రెస్ 16.2 శాతం, జెఎంఎం 20.8 శాతం, ఇతరులు 16.3 శాతం ఓట్లు పొందనున్నాయి. ఈ సర్వే ఫలితాల్లో మూడు శాతం ప్లస్ ఆర్ మైనస్ ఉండే అవకాశాలున్నాయి. రాష్ట్రంలో డివిజన్ల వారీగా పార్టీల బలాబలాలను అంచనా వేస్తే.. కొల్హాన్ డివిజన్‌లో 2019 ఎన్నికల్లో జెఎంఎం ఆధిక్యత సాధించగా, ప్రస్తుతం బిజెపి మెరుగ్గా కనిపిస్తున్నా 'ఇండియా' కూటమి ఇక్కడ గట్టి పోటీ ఇచ్చింది.

## రెండు రాష్ట్రాల్లో ముగిసిన అసెంబ్లీ ఎన్నికలు

మహారాష్ట్ర, ఝూరండ్‌లలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ బుధవారం సాయంత్రం 6 గంటలకు ముగిసింది. దీనితో ఎన్‌డిఎ, ఇండియా కూటమి మధ్య హెూరాహెూరీ ఎన్నికల పోరుకు తెర పడినట్లయింది. ఝూర?ండ్‌లో రెండవది, తుది విడత పోలింగ్ జరగగా, మహారాష్ట్రలో ఒకే దఫా ఎన్నికలు ముగిశాయి. రెండు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు శనివారం (23న) ప్రకటిస్తారు. రెండు రాష్ట్రాల్లో పోలింగ్ ఉదయం 7 గంటలకు మొదలు కాగా, మహారాష్ట్రలో సాయంత్రం 6 గంటలకు, ఝూర?ండ్‌లో సాయంత్రం 5 గంటలకు ముగిసింది. అప్పటి వరకు జరిగిన పోలింగ్ ప్రకారం, మహారాష్ట్రలో 58.22 శాతం, ఝూర?ండ్‌లో 67.59 శాతం పోలింగ్ నమోదైంది. అయితే, క్యూలలో నిల్చున్నవారికి వోటింగ్‌కు అవకాశం ఇవ్వడంతో పోలింగ్ శాతం స్వల్పంగా పెరగవచ్చు,మహారాష్ట్రలోని 288 అసెంబ్లీ నియోజకవర్గాలకు ఎన్నికలు జరగగా, 4136 మంది అభ్యర్థులు పోటీ చేశారు.

# కేంద్ర మాజీ మంత్రి చిదంబరానికి ఊరట



ఎయిర్సెల్ మ్యాక్సిస్ మనీలాండరింగ్ కేసులో అభియోగాలు ఎదుర్కొంటున్న కాంగ్రెస్ సీనియర్ నేత , మాజీ ఆర్థిక మంత్రి పి. చిదంబరానికి ఢిల్లీ హైకోర్టులో భారీ ఊరట లభించింది. ఆయనపై విచారణకు అనుమతిస్తూ ట్రయల్ కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను న్యాయస్థానం నిలిపివేసింది. సింగిల్ జడ్జి ధర్మాసనం ఈ మేరకు ఈడీకి నోటీసులు జారీ చేసింది. ఎయిర్‌సెల్ మ్యాక్సిస్ కేసులో చిదంబరం, ఆయన కుమారుడు కార్తీ చిదంబరంపై ట్రయల్ కోర్టులో ఈడీ ఛార్జిషీట్‌లు దాఖలు చేసింది. దీంతో ఆయనపై విచారణకు ట్రయల్ కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. అయితే ఈ ఉత్తర్వులను నిలిపివేయాలంటూ చిదంబరం హైకోర్టును ఆశ్రయించగా, తాజాగా ఆయనపై విచారణను నిలిపివేసింది. చిదంబరం కేంద్ర ఆర్థిక శాఖ మంత్రిగా ఉన్నప్పుడు ఎయిర్‌సెల్ మ్యాక్సిస్ ఒప్పందంలో పారిస్ ఇన్వెస్టిమెంట్ ప్రమోషన్ బోర్డు అనుమతుల్లో అవకతవకలు జరిగాయనే ఆరోపణలు వచ్చాయి. ఈ క్రమం లోనే చిదంబరంతోపాటు ఆయన కుమారుడు కార్తీ చిదంబరంపై కేసు నమోదైంది. ఈ కేసుకు సంబంధించి సీబీఐ, ఈడీ రెండు వేర్వేరు ఛార్జిషీట్లను 2018 లో దాఖలు చేశాయి.

# చైనా రక్షణ మంత్రితో రాజ్‌నాథ్ చర్చలు



రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ బుధవారం వియంతియేన్‌లో చైనా రక్షణ శాఖ మంత్రి డాంగ్ జున్‌తో ప్రతినిధి స్థాయి చర్చలు జరిపారు. తూర్పు లడఖ్‌లో ఘర్షణ ప్రాంతాల నుంచి భారత్, చైనా సైన్యాలు తమ దళాలను పూర్తిగా ఉపసంహరించుకున్న కొన్ని వారాల తరువాత ఉభయ మంత్రుల మధ్య భేటీ జరిగింది. పది దేశాల ఏషియన్ బృందం, చర్చల భాగస్వాములు కొందరి సమ్మేళనం సందర్భంలో లావోస్ రాజధాని వియంతియేన్‌లో ఈ సమావేశం చోటు చేసుకుంది. 'రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ లావోస్ వియంతియేన్‌లో చైనా రక్షణ శాఖ మంత్రి డాంగ్ జున్‌తో ద్వైపాక్షిక సమావేశం జరిపారు' అని రాజ్‌నాథ్ సింగ్ కార్యాలయం 'ఎక్స్'లో తెలియజేసింది. భారత, చైనా దళాలు దాదాపు నాలుగున్నర సంవత్సరాల విరామం తరువాత దెమ్‌చోక్, దెప్సాంగ్ ప్రాంతాల్లో గస్తీ కార్యకలాపాలను తిరిగి మొదలుపెట్టాయి. ప్రధానంగా ఏషియన్ రక్షణ శాఖ మంత్రుల ప్లస్ (ఎడిఎంఎం ప్లస్) సమావేశానికి హాజరయ్యే నిమిత్తం రాజ్‌నాథ్ సింగ్ తన మూడు రోజుల పర్యటనను బుధవారం వియంతియేన్‌లో ప్రారంభించారు. పది దేశాల ఏషియన్, దాని ఎనిమిది చర్చల భాగస్వామ్య దేశాలు భారత్, చైనా, ఆస్ట్రేలియా, జపాన్, న్యూజిలాండ్, రిపబ్లిక్ ఆఫ్ కొరియా, రష్యా, యునైటెడ్ స్టేట్స్‌తో కూడిన వేదిక ఎడిఎంఎంప్లస్. ఎడిఎంఎంప్లస్ ప్రస్తుత అధ్యక్ష దేశం హెూదాలో లావోస్ ఈ సమావేశానికి ఆతిథ్యం ఇస్తోంది.

# బైడెన్ ఉక్రెయిన్ సుదూర క్షిపణి ప్రయోగ ఆమోదాన్ని విమర్శించిన ట్రంప్



రష్యాకు వ్యతిరేకంగా అమెరికా సరఫరా చేసిన దీర్ఘశ్రేణి ఆయుధాలను ఉపయోగించడానికి కీవ్‌ను అనుమతించడం, అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ అంతం చేయడానికి ప్రయత్నిస్తున్న సంఘర్షణను మరింత పెంచుతుందని కాబోయే వైట్ హౌస్ జాతీయ భద్రతా సలహాదారు మైక్ వాల్జ్ అన్నారు. రష్యా భూభాగంపై దీర్ఘశ్రేణి క్షిపణులను ఉపయోగించేందుకు అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఉక్రెయిన్‌కు అనుమతి ఇచ్చారని న్యూయార్క్ టైమ్స్ ఆదివారంనాడు రాసింది. వాషింగ్టన్ ఈ విషయాన్ని ధవీకరించనూ లేదు లేదా తిరస్కరించనూ లేదు. వాల్జ్ మాజీ గ్రీన్ బెరెట్, ఫ్లోరిడా కాంగ్రెస్ సభ్యుడు. ట్రంప్ తన అగ్ర సహాయకుడిగా పని చేయడానికి నియమించాడు. సోమవారం ఫాక్స్ న్యూస్‌తో మాట్లాడుతూ, అవుట్‌గోయింగ్ అడ్మినిస్ట్రేషన్ నిర్ణయాల గురించి తనకు తెలియలేదని, అలా తెలియజేయటం సంప్రదాయం అని ఆయన అన్నారు. 'ఇది యుద్ధ తీవ్రత నిచ్చెన పైకి మరొక మెట్టు' అని వాల్జ్ ఫాక్స్ హెూస్ట్ బ్రియాన్ కిల్‌మీడ్‌తో అన్నారు. ఇది ఎక్కడికి వెళుతుందో ఎవరికీ తెలియదు. ఉత్తర కొరియా బాలిస్టిక్ క్షిపణులు, ఫిరంగిదళాలు, ఇప్పుడు వేలాది మంది సైనికులను వదులుతోంది. ఈ పరిమితిని ఎత్తివేయడం ద్వారా పరిపాలన ప్రతిస్పందిస్తుంది. ఉత్తర కొరియా మరింత మంది సైనికులను పంపింది. దక్షిణ కొరియా కూడా ఇప్పుడు అదేపని చేసుకోవచ్చని చెబుతోంది. రష్యాకు సహాయం చేయడానికి డెమొక్రటిక్ పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ కొరియా ఆయుధాలను, వేలాది మంది సైనికులను పంపిందని ఉక్రెయిన్ ఆరోపించింది. వాషింగ్టన్ ఈ విషయాన్ని ఎటువంటి నిర్ధారణ లేకుండానే అంగీకరించింది. కాబట్టి ఇది ఒక తీవ్ర నిర్ణయం, కానీ ఇది ఒక వ్యూహాత్మకమైనది అని వాల్జ్ జోడించారు. "అధ్యక్షుడు ట్రంప్ ఇక్కడ గొప్ప వ్యూహం గురించి మాట్లాడుతు న్నారు.

# వాతావరణ నిధి, ఉక్రెయిన్‌పై కుదరని రాజీ



రియో డీ జెనీరో: ఇక్కడ జరుగుతున్న జీ 20 సదస్సు నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోడీ ఇటలీ, ఇండోనేషియా, నార్వే, పోర్చుగల్, ఈజిప్ట్, దక్షిణ కొరియా సహా పలు దేశాల నేతలతో సమావేశమై ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేసుకునేందుకు చేపట్టాల్సిన చర్యలు, మార్గాలపై చర్చించారు. అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ గీతా గోపినాథ్, యురోపియన్ యూనియన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లేయన్‌లతో కూడా మోడీ భేటీ అయ్యారు. నైజీరియాలో రెండు రోజుల పర్యటన ముగించుకుని ఆదివారం ఇక్కడకు వచ్చిన మోడీ సోమవారం ఇటలీ ప్రధాని మెలోనితో సమావేశమై రక్షణ, భద్రత, వాణిజ్యం, సాంకేతిక రంగాల్లో ఇరు దేశాల మధ్య బంధాన్ని పటిష్టపరుచుకునేందుకు గల మార్గాలపై చర్చించారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్టు కూడా పెట్టారు. ఇరు దేశాల ఆర్థిక వ్యవస్థల ప్రయోజనాల కోసం కూడా ఈ భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసుకోవాలని మెలోని ఆకాంక్షించారు. ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబౌ సుబియాంటో, ఫ్రాన్స్ అధ్యక్షుడు మాక్రాన్‌లతో కూడా మోడీ సమావేశమయ్యారు. రోదసీ, ఇంధన రంగాల్లో కలిసి పని చేయడంపై మాక్రాన్‌తో చర్చించారు. భారత్-ఇండోనేషియా దౌత్య సంబంధాలకు 75ఏళ్ళు పూర్తయిన నేపథ్యంలో ఈ సంబంధాలను మరింత పటిష్టపరుచుకునేందుకు కృషి చేయాలని ఇరువురు నేతలు అభిలషించారు.

## వాతావరణ న్యాయం సూత్రపరిధిలోనే పరిష్కారం వుండాలి

బాకూ : పేద, వర్ధమాన దేశాల్లో వాతావరణ మార్పులపై చేపట్టే కార్యాచరణకు మద్దతునిచ్చే కొత్త వాతావరణ నిధి ఏర్పాటనేది 'వాతావరణ న్యాయం' అనే సూత్రం పరిధిలోనే కనుగొనాల్సి వుంటుందని భారత్ పేర్కొంది. పేద దేశాల ఇబ్బందులను తగ్గించే విషయంలో సంపన్న దేశాలు నాయకత్వ పాత్రను చేపట్టాలని డిమాండ్ చేసింది. వర్ధమాన దేశాలకూ తగిన కార్బన్ వాటాను ఇవ్వాలని కోరింది. ఈ మేరకు బాకూలో జరుగుతున్న కాప్ 29 చర్చల్లో భారత్ వైఖరిని కేంద్ర పర్యావరణ శాఖ సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ స్పష్టం చేశారు. కొన్ని అభివృద్ధి చెందిన దేశాలు ఏకపక్షంగా తీసుకునే నియంత్రిత వాణిజ్య చర్యలు వర్ధమాన దేశాల్లో వాతావరణ కార్యాచరణకు అవరోధం కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. వాతావరణ మార్పులను ఎదుర్కొనేందుకు కొత్తగా ఏర్పాటు చేయబోయే ఆర్థిక నిధి (ఎన్‌సిక్యుజి)ని వాతావరణ న్యాయం సిద్ధాంతం ప్రాతిపదికనే కనుగొనాలని ఆయన పేర్కొన్నారు. వర్ధమాన దేశాల అవసరాలు, ప్రాధాన్యతలను దృష్టిలో పెట్టుకుని విస్పష్టమైన రీతిలో బహ్మత్తరమైన నిర్ణయాలు తీసుకోవాలన్నారు. తద్వారా సుస్థిర అభివృద్ధికి, దారిద్ర్య నిర్మూలనకు వారి నిబద్ధతను ప్రకటించాలన్నారు. పేద దేశాల్లో వాతావరణ కాంక్షలను పెంపొందించేందుకు హరిత సాంకేతికతలు, నిధులు ఉచితంగా అందించడం తప్పనిసరని మంత్రి పేర్కొన్నారు. ఇందుకు విరుద్ధంగా, కొన్ని సంపన్న దేశాలు ఏకపక్షంగా చర్యలు తీసుకుంటూ వాతావరణ కార్యాచరణను మరింత క్లిష్టతరం చేస్తున్నాయని విమర్శించారు. ఇలా తలెత్తినటువంటి పరిస్థితుల్లో ప్రస్తుతం తామున్నామని చెప్పారు.

# అమెరికా ఎంబసీ ఖాళీ




కీవ్: రష్యా వైమానిక దాడి చేసే అవకాశం వుందని బుధవారం తమకు హెచ్చరిక వచ్చిందని కీవ్‌లోని అమెరికా ఎంబసీ ప్రకటించింది. ఈ నేపథ్యంలో ముందు జాగ్రత్త చర్యగా ఎంబసీని మూసివేస్తున్నట్లు వెల్లడించింది. రాయబార కార్యాలయంలోని ఉద్యోగులందరూ సురక్షిత ప్రాంతాల్లో వుండాల్సిందిగా ఎంబసీ సూచనలు జారీ చేసింది. అప్రమత్తంగా వుండాల్సి వస్తే తక్షణమే షెల్టర్లలో తల దాచుకునేందుకు సంసిద్ధులు కావాల్సిందిగా కీవ్‌లోని అమెరికన్లకు సూచించింది. ఉక్రెయిన్‌లో రష్యా వైమానిక దాడులు నిత్యకృత్యంగా మారిన నేపథ్యంలో ప్రత్యేకించి ఎంబసీకి హెచ్చరిక వచ్చినందున దీనిపై అప్రమత్తం అయ్యారు. రష్యాలోని బ్రియాన్స్క్ ప్రాంతంలో ఆయుధాల గిడ్డంగిపై అమెరికా తయారీ దీర్ఘశ్రేణి క్షిపణులతో దాడి జరిగిందని మాస్కో ప్రకటించిన ఒక రోజు తర్వాత ఎంబసీపై దాడి హెచ్చరిక వెలువడింది. రష్యా లోపల ప్రాంతాలపై అమెరికా అందచేసిన ఆయుధాలతో ఉక్రెయిన్ దాడి చేసిన నేపథ్యంలో ఆ దాడిని నాటో దేశాలు, అమెరికా, యూరోపియన్ దేశాలు చేసిన యుద్ధంగానే పరిగణిస్తామని పుతిన్ హెచ్చరించారు. ఒకవేళ అదే పరిస్థితి ఎదురైతే, మారిన ఆ ఘర్షణల ప్రభావాన్ని దృష్టిలో వుంచుకుని, తమకు వచ్చే బెదిరింపులను పరిగణనలోకి తీసుకుని తగు నిర్ణయాలు తీసుకుంటామని పుతిన్ పేర్కొన్నారు.

## తేమ వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

### ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్



జగిత్యాల,నవంబర్ 21(:తేమ వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేసి వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు.

గురువారం మేడిపల్లి మండలం కట్లకుంట పోరుమల్ల,రాయికల్ మండలంలోని వీరాపూర్ ఫ్యాక్స్ , ఐకెపి సెంటర్ల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ సెంటర్లలో ట్యాబ్ డాటా ఎంట్రీ చేస్తున్న వివరాలు అడిగి తెలుసుకున్నారు.

రైతుల కొనుగోలు ప్రక్రియని ట్యాబ్ డేటా ఎంట్రీ పూర్తి స్థాయిలో నమోదు చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

## ఎలక్ట్రిక్ బైక్ దగ్ధం.



జగిత్యాల రూరల్ మండలం బాలపల్లిలో గురువారం బ్యాటరీతో నడిచే ద్విచక్రవాహనం దగ్ధమై ఇంటకి మంటలంటుకున్నాయి. వివరాల్లోకి వెళితే గురువారం జగిత్యాల రూరల్ మండలంలోని బాలపల్లి గ్రామానికి చెందిన బేతి తిరుపతి రెడ్డి కొద్ది రోజుల క్రితం ఓ ప్రముఖ కంపెనీకి చెందిన ఎలక్ట్రిక్ కొత్త వాహనం కొన్నాడు. రోజులాగే ఇంటి ముందు చార్జింగ్ పెట్టిన తిరుపతిరెడ్డి పొలంలోకి వెళ్లిన కొద్దిసేపటికే ఇంటి నుంచి మంటలు వ్యాపించాయి. ఘటన విషయం తెలుసుకున్న జగిత్యాల అగ్నిమాపక సిబ్బంది ఫైర్ ఇంజన్ తో ప్రమాదస్థలికి చేరుకొని సమయస్ఫూర్తితో మంటలను ఆర్పివేశారు. కాగా ఈ ఘటనతో ఇంటి ప్రధాన ద్వారంకు మంటలంటుకుని కాలిపోయింది. అంతేకాకుండా ద్విచక్రవాహనంలో కొంత నగదును దాచిపెట్టుకున్నట్లు బాధితుడు తెలిపారు. ఈ ప్రమాదంలో డబ్బులు కూడా కాలిపోయాయి. అయితే ప్రమాదానికి గల కారణాలు తెలియనప్పటికీ ఈ ఘటన ప్రస్తుతం ఎలక్ట్రిక్ బైక్ లు వినియోగిస్తున్న వాహన చోదకులు ఆందోళన చెందుతున్నారు.

## కర్నూలు కి హైకోర్టు బెంచ్ రావడం చాలా అభినందనీయం

కౌతాళం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ మంత్రి వర్గ సమావేశం లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికలలో ఇచ్చిన మాట ప్రకారం కర్నూలు కి హైకోర్టు బెంచ్ ఏర్పాటు కి ఆమోదం తెలుపడం శుభదాయకం అని తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షుడు సురేష్ నాయుడు గురువారం స్థానిక వారి స్వగృహం నందు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో వారు మాట్లాడుతు ఎన్నికల మ్యానిఫెస్టో లో ఇచ్చిన మాట ప్రకారం అసెంబ్లీలో సీఎం చంద్రబాబు ప్రసంగం అన్ని ప్రాంతాల్లో సమగ్ర అభివృద్ధి జరగాలి – ఉత్తరాంధ్రలో విశాఖ, రాయలసీమలో కర్నూలు అభివృద్ధి కావాలి – గతంలో రాజధాని పేరుతో మూడు ముక్కలాట ఆడారు – సాధ్యమైనంత త్వరలో కర్నూలులో హైకోర్టు బెంచ్ పూర్తి చేసే లాగా చూస్తారు – రాళ్ల సీమలా ఉండే రాయలసీమకు నీళ్లు అందించారు – లోకాయుక్త, మానవ హక్కుల కమిషన్ కర్నూలులోనే ఉంటున్నాయి – మా ప్రభుత్వం అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉందని తెలిపారు.

## వాలంటీర్ వ్యవస్థ లేదని చెప్పడం దుర్మార్గం

### మాజీ ఉపసభాపతి కోన రఘుపతి వెల్లడి

### బాపట్ల వైఎస్సార్ పార్టీ కార్యాలయంలో శాసనసభ




మాజీ ఉప సభాపతి కోన రఘుపతి విలేకరుల సమావేశం నిర్వహించారు. వాలంటీర్లను పొడిగిస్తామని, జీతాలు 10వేలు చేస్తామని చెప్పిన కూటమి ప్రభుత్వం, ఇప్పుడు వాలింటీర్ వ్యవస్థ అసలు లేదని చెప్పటం దుర్మార్గమని తెలిపారు.

జగన్ కు వచ్చిన ఓట్ల శాతం చూసి అయిన ఆయనకు ప్రతిపక్ష హోదా ఇవ్వాలి అని అన్నారు. జగన్ ప్రభుత్వ హయాంలో సంక్షేమ పథకాల కోసం డబ్బు పంపిణీ చేస్తుంటే, దాని వలన రాష్ట్ర ఆర్థిక పరిస్థితి శ్రీలంక లాగా అవుతుందని ఎగతాళి చేసిన మీరు, తప్పుడుగా రాష్ట్రం చేసిన అప్పుల లెక్కలు చూపించారని ఆరోపించారు. బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర శాసనసభలో టూరిజం ప్రాజెక్ట్ తోపాటుగా, మెడికల్ కాలేజీ విషయం ప్రస్థావిస్తే జిల్లాకు మేలుకరంగా ఉండేదని పేర్కొన్నారు.


## పార్కులను పరిశుభ్రంగా ఉంచండి

### నీటి సాంద్రత పరీక్షలు తప్పక నిర్వహించండి

### కమిషనర్ ఎన్.మౌర్య

తిరుపతి, తిరుపతి నగరంలో ప్రజలకు ఆహ్లాదాన్ని, ఆరోగ్యాన్ని అందిస్తున్న పార్కుల్లో పారిశుద్ధ్య పనులు మెరుగ్గా చేపట్టి పరిశుభ్రంగా ఉంచాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. నగరంలోని వినాయక సాగర్ లో పారిశుద్ధ్య పనులను, త్రాగునీటి సాంద్రత పరీక్షలను గురువారం ఇంజినీరింగ్, హెల్త్ అధికారులతో కలసి కమిషనర్ తనిఖీ తీశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వినాయక సాగర్ లో నీటి పై పేరుకు పోయిన చెత్త ను తొలగించాలని, అలాగే వాకింగ్ ట్రాక్ పరిసర ప్రాంతాల్లో ప్రతిరోజూ చెత్త తొలగించాలని అధికారులను ఆదేశించారు. సచివాలయ కార్యదర్శులను నియమించి ప్రత్యేకంగా నిత్య పర్యవేక్షణ చేయించాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. వాకర్స్ తెలిపిన సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. స్విమ్మింగ్ పూల్ నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పనులు చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఆటోనగర్, తదితర ప్రాంతాల్లో నీటి సాంద్రత పరీక్షలను తనిఖీ చేశారు. నగరంలో ఎక్కడ కలుషిత నీరు అనే మాట రాకూడదని, ప్రతి రోజూ తప్పకుండా నీటి సాంద్రత పరీక్షలు నిర్వహించాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీల్లో సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ. రమణ, శానిటరీ సూపర్ వైజర్ సుమతి, ఏ.ఈ.కామ్. ప్రతినిధులు బాలాజి, అనిల్, తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు పోలింగ్ సరళి పై అవగాహన




నందవరం: భారతరాజ్యాంగ దినోత్సవం ను పురస్కరించుకొని నందవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు శేఖరప్ప ఆధ్వర్యంలో విద్యార్థుల ద్వారా మాక్ పోలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల సాంఘీక శాస్త్ర ఉపాధ్యాయులు ఉమాదేవి, మద్దయ్య,యస్.పరమేష్ ,రాజు,పార్వతిదేవి మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో భారతరాజ్యాంగం ప్రజలకు కల్పించిన వజ్రాయుధం ఓటు హక్కు అని తెలిపారు. 5 సంవత్సరాలకు ఒకసారి ఎన్నికల సరళి ఏలా వుంటుదో మాక్ పోల్ ద్వారా విద్యార్థులకు తెలియజేశారు. ఓటర్ లిస్టు తయారీ, అభ్యర్థుల జాబితాతో కూడిన బ్యాలెట్ పేపర్,పోలింగ్ ఆఫీసర్లు,ఓటింగ్ కంపార్ట్ మెంట్ ,బ్యాలెట్ బాక్స్ ఏర్పాటు చేసి మాక్ పోల్ నిర్వహించారు. 4గంటల తర్వాత కౌటింగ్ విధానం పైన కూడ విద్యార్థులకు అవగాహన కల్పించారు. అభ్యర్థులకు వచ్చిన ఓట్లను 25 చొప్పున కట్టలు కట్టించి ఎక్కువ ఓట్లు వచ్చిన అభ్యర్థులను గెలిచినట్లు ప్రకటించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రసాద్,బసవరాజు, జె.ఎల్లప్ప,సూర్యనారాయణ,జయన్న,సత్యన్న మేరి,విజయలక్ష్మి,లక్ష్మీకళ,ప్రమీలమ్మ,వాణీ పరిమళ,మహాలక్ష్మి,హనుమంతరావు, నరసన్న,కేశవయ్య తదితరులు పాల్గొన్నారు.

## బఫర్ జోన్, చెరువులు, కుంటల్లో ఎలాంటి నిర్మాణం చేపట్టరాదు

### జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్. సంజయ్ కుమార్



జగిత్యాల, బఫర్ జోన్, చెరువులు కుంటల్లో ఎలాంటి అక్రమ నిర్మాణం చేపట్టరాదని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్. సంజయ్ కుమార్ సూచించారు. జగిత్యాల పట్టణ గల్ఫ్ గంగపుత్ర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గురువారం ప్రపంచ మత్స్యకార దినోత్సవ కార్యక్రమానికి జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పాల్గొని జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ గంగ పుత్ర సంఘం సభ్యులు చేపలు అందజేశారు. అనంతరం

ఎమ్మెల్యే మాట్లాడుతూకాంగ్రెస్ హయం లోనే గంగా పుత్రులకు,సొసైటీ లకు పూర్తి స్థాయిలో చెరువులపై అధికారం ఇవ్వడం జరిగిందన్నారు. జగిత్యాల నియోజకవర్గంలో మత్స్య కార్మికులు చనిపోతే,కాలయాపన లేకుండా 5 లక్షల ఇన్స్యూరెన్స్ చెక్కులు అందజేయటం జరిగిందన్నారు. మత్స్య కారులకు అండగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిలుస్తుందన్నారు. జగిత్యాల నియోజకవర్గంలో ఇటీవల మరణించిన 8 మందికి కలెక్టరేట్ లో ప్రొసీడింగ్ కాపీ లు సిద్ధం చేస్తున్నారన్నారు. ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందనీ,బఫర్ జోన్,చెరువులు,కుంటలు లో ఎలాంటి అక్రమ నిర్మాణం చేయరాదనీ సూచించారు. గంగపుత్రులకు మోపెడ్ లు,సేఫ్టీ కిట్ లు త్వరలోనే అందజేసే ఆలోచన ప్రభుత్వం దృష్టి సారించింది అన్నారు. ఎలాంటి సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని పరిష్కరిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో గల్ఫ్ గంగాపుత్ర సంఘం అధ్యక్షులు తిరుపతి,కౌన్సిలర్ జుంభర్తి రాజ్ కుమార్, ఎఫ్ సి ఎస్ డైరెక్టర్ ఆరుముళ్ళపవన్ ,నాచుపల్లి రెడ్డి,మాజీ ఎంపీటీసీ తురగ రాజీ రెడ్డి, ఎఫ్ సి ఎస్ సంఘం అధ్యక్షులు గుమ్ముల అంజయ్య,శ్రీనివాస్,సంఘం సభ్యులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా కాంగ్రెస్ కు అండగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ

### టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్

### భవిష్యత్ ఎన్నికలలో 50 % రిజర్వేషన్ ప్రాతిపదికన పదవుల కేటాయింపునకు హామీ.



జగిత్యాల, కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీకి వెన్నుదన్నుగా నిలిచి, ప్రజా సమస్యలు, పార్టీ పటిష్టతలో తమ వంతు భాగస్వామ్యం అందించిన మహిళా కాంగ్రెస్ కు కాంగ్రెస్ పార్టీ పక్షాన ఎల్లవేళలా అండగా ఉంటామని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ హామీ ఇచ్చారు. గురువారం హైద్రాబాద్ లోని గాంధీ భవన్ లో తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతారావు అధ్యక్షతన మహిళా కాంగ్రెస్ రాష్ట్ర శాఖ పక్షాన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ హాజరువగా జగిత్యాల జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి హాజరయ్యారు. పలు సమస్యలతో పాటుగా, నామినేటెడ్ పదవులు, స్థానిక సంస్థలకు జరిగే ఎన్నికలు తదితర అంశాలపై జగిత్యాల జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మహేష్ గౌడ్ మాట్లాడుతూ గత ప్రభుత్వం వైఫల్యాలు ఎండగట్టడంతో పాటు, ప్రజా సమస్యలపై మహిళా కాంగ్రెస్ తరుపున రాష్ట్ర వ్యాప్తంగా చేసిన పోరాటం అభినందనీయమన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి సైతం మహిళా కాంగ్రెస్ భాగస్వామ్యం అద్వితీయమని ప్రశంశించారని విజయలక్ష్మి తెలిపారు. రానున్న ఎన్నికల్లో 50 శాతం పదవులు మహిళలకే వచ్చేలా ప్రణాళికతో ముందుకు సాగుతామని హామీ ఇచ్చారాని పేర్కొన్నారు. ప్రధానంగా మహిళా కాంగ్రెస్ విభాగంలో కీలకంగా వ్యవహరించిన మహిళా సోదరీ మణులకు తగిన ప్రాధాన్యం కల్పించడంలో తన వంతు కృషి చేస్తానన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటిశ్వరులు చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతుందని, ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళా అభివృద్ధి కి కృషి చేస్తూ, మహిళా సాధికారతే లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు. గతంలో మునుపెన్నాడు లేని విధంగా మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని ప్రాధానంగా 500 శాతం సబ్సిడీ వంట గ్యాస్, 200 యూనిట్ల వరకు విద్యుత్ రాయితీ, ఆర్టీసీలో ఉచిత రవాణా ఇలా అనేక మహిళా సంక్షేమ పథకాలు అమలు చేస్తూ, మహిళా పక్షపాతిగా ముందుకు వెళ్తుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రానున్న రోజుల్లో సైతం అనేక ప్రజా, మహిళా సంక్షేమ పథకాలు అమలు చేయడంతో పాటుగా మహిళా కాంగ్రెస్ బాధ్యులకు సైతం అవకాశలు కల్పిస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చాక ప్రజాపాలనకు పునాది వేసిందన్నారు. ఈ సమావేశం లో ఆయా జిల్లాల మహిళా కాంగ్రెస్ జిల్లా,రాష్ట్ర బాధ్యులు పాల్గొన్నారు.

# ఢిల్లీ వేదిక గా జరుగుతున్న ఇంటర్నేషనల్ ట్రేడ్ యూనియన్ కాన్ఫిడరేషన్ ఐటియూసీ(Asia - Pacific ) సమావేశానికి ఐఎన్ టీయూసీ తెలంగాణ రాష్ట్ర యువ కార్మిక ప్రతినిధి గా పాల్గొన కారుకూరి మనోజ్ వర్మ





**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 21** : ఢిల్లీ వేదిక గా ఇంటర్నేషనల్ ట్రేడ్ యూనియన్ కాన్ఫిడరేషన్ ఐటీయూసి(%ూాంఙ్ఖ - ఙ్ఖఎఆటఅఎ%) నిర్వహిస్తున్నా ఇండియన్ నేషనల్ యూత్ వర్క్ షాప్ సమావేశానికి వివిధ రాష్ట్రాల నుండి ఐఎన్ టియూసి,ఎచ్ఎమ్ ఎమ్,ఎస్ డ్యబ్లూఎ, సీఎఫ్ టియూఐ, నుండి యువ ప్రతినిధులు హాజరుకాగా తెలంగాణ రాష్ట్రం నుండి సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ సెక్రటరీ %ఉ%సోషల్ మీడియా ఇంచార్జ్ మనోజ్ వర్మ కారుకూరి హాజరై ఇక్కడి పరిస్తుల పై చర్చించారు.ముఖ్యంగా రాబోయే రోజుల్లో ట్రేడ్ యూనియన్ మూమెంట్ లో యువత పోచించాల్సిన పాత్ర వంటి అనేక అంశాలను చర్చించారు.ఈ సందర్భంగా మనోజ్ కుమార్ మాట్లాడుతూ...తనకు ఈ అవకాశాన్ని కల్పించి యువత కి మంచి మంచి అవకాశాలు ఇచ్చి ప్రోత్సహిస్తున్న, జాతీయ అధ్యక్షుడు డాక్టర్ జి సంజీవ రెడ్డికి,తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్ కి, ఐఎన్ టియూసీ జాతీయ కార్యదర్శి ఆర్ డి చంద్ర శేఖర్ గకి,శ్రీరాంపూర్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ శంకర్ రావు కి,సింగరేణి యజమాన్యానికి,నాతోటి మిత్ర బృందంకి పేరు పేరునా అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# ఆటో డ్రైవర్ కుటుంబానికి చేయూత



**ప్రజాబలం మందమర్రి మండల రిపోర్టర్ నవంబర్ 21:**మందమర్రి ఆటో కార్మిక సేవాసమితి ఆధ్వర్యంలో గురువారం నార్లపూర్ చెందిన ఆటో డ్రైవర్ ఏనుగు పోషం గత సంవత్సరం రోడ్డు ప్రమాదంలో వెన్నుపూస విరగడం వలన అతని కుటుంబం పేదరికంతో జీవన సాగిస్తుందని తెలియడంతో, ఆటో కార్మిక సేవా సమితి ఆధ్వర్యంలో చైర్మన్ నేరెళ్ల వెంకటేష్ ఆధ్వర్యంలో వారి కుటుంబానికి 25 కిలోల బియ్యం నిత్యవసర సరుకులు అందించారు. ఈ కార్యక్రమంలో గౌరవ చైర్మన్ మొయ్య రాంబాబు, సముద్రాల శ్రీనివాస్, సూరం శ్రీనివాస్, పంబాల శ్రీనివాస్, మామిడాల సారయ్య, ఏదులపురం రాజు, ఆకుల శ్రీనివాస్, పాల రమేష్, కొప్పుల సంజీవ్, జనార్ధన్, ఐ. రమేష్, దుర్గం రవి లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు పుట్టినరోజు వేడుకలు



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 21** : మంచిర్యాల జిల్లాలోని దండేపల్లి, లక్షెట్టిపేట,హాజీపూర్, మంచిర్యాల మండలంలోని మండల కేంద్రం,లక్షెట్టిపేట, మంచిర్యాల,నస్పూర్ మున్సిపాలిటీ,వివిధ గ్రామాలలో కార్యకర్తలు, మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ... మంచిర్యాల జిల్లా అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు జన్మదిన వేడుకలను చేశామని,ఒకరి ఒకరు కేక్ తినిపిస్తూ సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.





## మంచిర్యాల తరలివేళ్లిన తాల్లపేట నాయకులు

**ప్రజాబలం దండేపల్లి మండల రిపోర్టర్ నవంబర్ 22** : సభకు మంచిర్యాల సభకు తరలివేళ్ళిన తాళ్ల పేట కాంగ్రెస్ నాయకులు గురువారం ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు పిలుపుమేరకు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్,మాతాశిశు ఆసుపత్రి శంకుస్థాపన కార్యక్రమానికి మాజీ వైస్ యంపిపి ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో మంచిర్యాల కు తరలివెళ్లిన తాల్లపేట మరియు రాజుగూడ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు కలిసి వెళ్లారు.

# కుటుంబం ఆత్మహత్య

అనంతపురం జిల్లా నార్పల లో కుటుంబం మొత్తం ఆత్మహత్య కు పాల్పడింది. కృష్ణ కిషోర్, శిరీష దంపతులు తమ ఆరు నెలల బాబుతో కల్సి ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య కు పాల్పడ్డారు.×ఆత్మహత్య కు గల కారణాలు తెలియాలసివుంది



## దండేపల్లి మండల కేంద్రము తరలి వెళ్ళిన కాంగ్రెస్ నాయకులు

**దండేపల్లి మండల రిపోర్టర్ నవంబర్ 22** : దండేపల్లి మండల కేంద్రం నుండి మంచిర్యాల జిల్లాలోని సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ భూమి పూజ కార్యక్రమానికి గౌరవ శాసనసభ్యులు ప్రియతమ నాయకులు ఆదేశాల మేరకు ముత్యాల శ్రీనివాస్ తాజా మాజీ ఎంపీటీసీ ఆధ్వర్యంలో బయలుదేరిన డ్వాక్రా మహిళలు,కాంగ్రెస్ కార్యకర్తలు,అభిమానులు తదితరులు వెళ్లారు.

# దండేపల్లి మండలల తరలి వెళ్లిన నాయకులు



**దండేపల్లి మండల రిపోర్టర్ నవంబర్ 22 :** దండేపల్లి మండలంలోని వివిధ గ్రామాల నాయకులు, డ్వాక్రా మహిళలకు, మంచిర్యాల జిల్లాలోని ఐబి లో సూపర్ స్పెషాలిటీ, మాతా శిశు ఆసుపత్రి భూమి పూజ సందర్భంగా కోసం మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు,డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు ఆదేశాల మేరకు గ్రామ నాయకులతో కలిసి,ఎంపీటీసీలు, సర్పంచ్ లు వార్డ్ సభ్యులు తో కలిసి వెళ్లిన నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు వెళ్లారు.

# తెలంగాణలో ధాన్యం కొనుగోళ్లకు సవాలక్ష అడ్డంకులు..

నల్గొండ, నవంబర్ 21,రాష్ట్రంలో వరి ధాన్యం కొనుగోళ్లకు అడుగడుగునా అడ్డంకులే ఎదురవుతున్నాయి. రైతు పండించిన ప్రతీ గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని సీఎం రేవంత్ రెడ్డి సహా మంత్రులు ముక్తకంఠంతో ప్రకటిస్తున్నా.. క్షేత్రస్థాయిలో పరిస్థితి మాత్రం అనుకూలంగా లేదు.తెలంగాణలో అత్యధిక వరి ధాన్యం దిగుబడి వచ్చే నల్గొండ జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు సమస్యాత్మకంగా మారింది.అధికారులు, ప్రజాప్రతినిధులు రైతులకు ఎన్ని భరోసా మాటలు చెప్పినా ప్రయోజనం కనిపించడం లేదు.ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా 12.79 లక్షల ఎకరాల్లో సన్న, దొడ్డు రకం వరి ధాన్యం పండించారు. దీనిద్వారా 29.40 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. ప్రభుత్వమే రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేయడానికి మార్కెటింగ్, ఐకేపీ, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ ల ఆధ్వర్యంలో 870 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు.ఇవే కాకుండా మిల్లర్లు కూడా రైతుల నుంచి నేరుగా ధాన్యం కొనుగోలు చేశారు. అయితే, పంటల దిగుబడులు రావడం మొదలైన రోజు నుంచీ ప్రభుత్వానికి, రైస్ మిల్లర్ల మధ్య పేచీ నడిచింది. రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించిన ధాన్యాన్ని కస్టమ్ మిల్లింగ్ కోసం మిల్లర్లకు ఇస్తుంది. మిల్లర్లు ఆ ధాన్యాన్ని బియ్యం పట్టి తిరిగి ప్రభుత్వానికి ఇవ్వాలి. ఈ బియ్యం ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) ద్వారా రేషన్ దుకాణాల ద్వారా అర్హులకు విక్రయిస్తారు.కస్టమ్ మిల్లింగ్ కోసం ప్రభుత్వం ధాన్యం ఇవ్వాలంటే మిల్లర్లు బ్యాంకు గ్యారెంటీలు ఇవ్వాలని ప్రభుత్వం నిబంధనలు విధించడంతో మిల్లర్లు ససేమిరా అన్నారు. ఫలితంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాల్లో ధాన్యం రాశులు పేరుకుపోయాయి. అక్టోబరు 29వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులు జీవో 27 ప్రకారం ధాన్యం కొనుగోళ్ల పాలసీని ప్రకటించింది.ఈ పాలసీని మిల్లర్లు వ్యతిరేకించడంతో కొనుగోళ్లు పెండింగ్ లో పడ్డాయి.

ఈ లోగా రైతుల నుంచి మిల్లర్లు సన్న రకం ధాన్యాన్ని నేరుగా కొనుగోలు చేయడం మొదలు పెట్టారు. ధాన్యం తేమ శాతంతో సంబంధం లేకుండా కొనుగోలు చేస్తుండడంతో మిల్లర్లు చెప్పిన ధరలకే విక్రయించుకోక రైతులకు తప్పడం లేదు. ఫలితంగా వీరికి గిట్టుబాటు ధర లభించలేదు. చివరకు మిల్లర్లకు, ప్రభుత్వానికి మధ్య బ్యాంకు గ్యారెంటీల విషయంలో రాజీ కుదిరినా ఇంకా ధాన్యం కేంద్రాల్లో రైతులు పడిగాపులు గాస్తూనే ఉన్నారు.ఉమ్మడి నల్గొండ జిల్లాలో ప్రధానంగా నల్గొండ జిల్లాలో వరి సాగు చేసే ఆయకట్టు ఎక్కువగా ఉంది. నాగార్జున సాగర్ ఆయకట్టు ప్రాంతం ఎక్కువగా ఉండడంతో వరి ధాన్యం దిగుబడులు కూడా ఎక్కువే. జిల్లా పరిధిలోని నల్గొండ, మునుగోడు, నకిరేకల్ నియోజకవర్గాల్లో ఇప్పటికే కోతలు పూర్తయ్యాయి. మరో వైపు సాగర్ ఆయకట్టు ప్రాంతంలోని మిర్యాలగూడ, నాగార్జున సాగర్ నియోజకవర్గాలతో పాటు, దేవరకొండ నియోజకవర్గంలో ఇంకా కోతలు పూర్తి కాలేదు.అత్యధిక రైస్ మిల్లులు ఉన్నది కూడా ఈ ప్రాంతంలోనే. మిర్యాలగూడ, నాగార్జున సాగర్ నియోజకవర్గాల పరిధిలోని రైతులు సన్న రకం వరి సాగు చేస్తుండగా, మిగిలిన నియోజకవర్గాల్లో దొడ్డు రకం వరి సాగవుతోంది. కాగా, జిల్లాలో 5.19 లక్షల ఎకరాల్లో వరి ధాన్యం సాగు చేయగా, 12.50లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందని అంచనా వేశారు. దీనికోసం 340 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు.ఈ సారి జిల్లాలో 7.50లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. అయితే, ఇప్పటి వరకు కేవలం 1.19 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యమే కొనుగోలు చేశారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ఇంకా 68వేల మెట్రిక్ టన్నుల ధాన్యం రాశులు ఉన్నాయని తాజా గణాంకాలు చెబుతున్నాయి. మిర్యాలగూడ, నాగార్జున సాగర్ నియోజకవర్గాల్లో కోతలు ఇంకా 40 శాతం పూర్తి కావాల్సి ఉంది.అంటే, ఇంకా నలభై శాతం వరి ధాన్యం దిగుబడులు రావాల్సి ఉంది. నిర్దేశించుకున్న లక్ష్యానికి, ఇప్పటి వరకు సాధించిన లక్ష్యానికి పొంతన లేకుండా ఉంది. వివిధ కారణాల వల్ల వరి పండిస్తున్న రైతులు తమ ధాన్యాన్ని అమ్ముకోవడానికి ప్రభుత్వ కొనుగోళ్ల కేంద్రాలపై, లేదంటే మిలర్ల దయా దాక్షిణ్యాలపై ఆధారపడాల్సి వస్తోంది.

# షెడ్యూల్ క్యాస్ట్ అట్రాసిట్ చట్టాలపై అవగాహన సదస్సు




బేతంచర్ల : బేతంచెర్ల మండలంలోని గోరుమానుకొండ వద్ద ఉన్న మహాత్మా జ్యోతిబాపూలే బీసీ రెసిడెన్షియల్ పాఠశాల నందు రాష్ట్ర సిఐడి శాఖ ఆదేశాల మేరకు సిఐడి సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ ఆధ్వర్యంలో గురువారం ఎస్సీ,ఎస్టీ చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సదస్సులో పాల్గొన్న డోన్ ఆర్డిఓ నరసింహులు,డీఎస్పీ శ్రీనివాసులు, మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల వాసులు నేటికి కూడా జన జీవన స్రవంతికి ఆమడ దూరంలో ఉంటున్నారని,వారి హక్కులను ఎవరైనా భంగం కలిగించడం కానీ,వారి హక్కులను కాలరాయడం కానీ జరిగితే చట్ట ప్రకారం ఎస్సీ ఎస్టీ హక్కుల పరిరక్షణలో భాగంగా కేసులను నమోదు చేస్తామని,వారిపై భౌతిక దాడులు,కులాల ప్రస్తావన,వారు నివసించే ప్రాంతాలలో అడ్డగించడం, వారి భూముల ఆక్రమణ, దేవాలయాల్లోకి అడ్డుకోవడం,రెండు గ్లాసుల పద్ధతి వంటి అవమానకర ప్రవర్తనతో ఎస్సీ,ఎస్టీలను దూషించిన,అలాగే గిరిజన ప్రాంతాలలో,గిరిజనుల భూములు,గిరిజనులు కాకుండా గిరిజనేతర వ్యక్తులు,కొనుగోలు చేసినా,అట్టి వారిపై సైతం ఎస్సీ,ఎస్టీ యాక్ట్ ద్వారా కేసు నమోదు చేసే అవకాశం ఉంటుందని,విద్యార్థులు చిన్నతనం నుండే చట్టం ముందు అందరూ సమానులే అన్న అవగాహన కలిగి ఉండాలని,వ్యక్తిగత ద్వేషాలు దూషణలు వంటివి,చేయకుండా భవిష్యత్తులో తమ సహచరులతో స్నేహపూర్వకు వాతావరణం లోనే కొనసాగాలని,తమ తల్లిదండ్రులు పడుతున్న కష్టాన్ని,వమ్ము చేయకుండా భావి భారత పౌరులుగా దేశ పరిరక్షణలో భాగస్వామ్యం కావాలని విద్యార్థులకు వారు సూచించారు.అనంతరం సిఐడి వారు నిర్వహించిన వ్యాస రచన పోటీలలో ప్రతిభ కనబరిచిన ముగ్గురు విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు.ఈ సిఐడి అవగాహన సదస్సులో ఇన్చార్జి తాసిల్దార్ నాగమణి,ఎంపీడీవో ఫజల్ రహిమాన్,తాహసిల్దార్ నాగమణి,సీఐ వెంకటేశ్వరరావు,సిఐడి సీఐ గిరిబాబు, ఎస్సైలు రమేష్ బాబు,మమత,ట్రైబల్ వెల్ఫేర్ అసిస్టెంట్ ఆఫీసర్ హుస్సేనయ్య, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు శ్రీనివాస్, శ్రీనివాస్ నాయక్,ఎంఈఓ జి.సోమశేఖర్, ప్రిన్సిపల్స్ మరియదాస్,శ్రీనివాస్ గౌడ్,విద్యార్థిని, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.





## డిసిసి అధ్యక్షురాలు పోట్టిన రోజు వేడుకలు, మంచిర్యాల సభకు తరలివేళ్ళిన కొర్విచెల్మ నాయకులు

**ప్రజాబలం దండేపల్లి మండల రిపోర్టర్ నవంబర్ 21** : నూతన సూపర్ స్పెషాలిటీ,మాతా శిశు భూమి పూజా శంకుస్థాపన కు మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల క్కిరాల ప్రేమ్ సాగర్ రావు రావు, మంచిర్యాల డిసిసి అధ్యక్షురాలు కోక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు ఆదేశాల తరలి వెళ్ళిన కొర్విచెల్మ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, గురువారం మంచిర్యాల నూతన సూపర్ స్పెషాలిటీ,మాతా శిశు భూమి పూజా,శంకుస్థాపన కార్యక్రమానికి కొర్విచెల్మ గ్రామంలోని ముద్దసాని వేణు ఆధ్వర్యంలో మంచిర్యాల కు తరలివెళ్లిన కొర్విచెల్మ గ్రామాల కాంగ్రెస్ పార్టీ యూత్ డైనమిక్ లీడర్ ముత్తె వేంకటేష్, నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు,గ్రామ నాయకులు,కార్యకర్తలు,మాహీళ నాయకురాలు, అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ అభిమానులు కలిసి తదితరులు బయలుదేరారు.

## పర్యావరణ పేరున మునిసిపల్ నిధుల దుర్వినియోగం





**రాజేంద్ర నగర్ ప్రజా బలం ప్రతినిధి 21 నవంబర్ 2024**మణికొండ భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులు చంద్రకాంత్ గౌడ్, మాల్యాద్రి నాయుడు,అందె లక్ష్మణ్ రావుల ఆధ్వర్యంలో తలపెట్టిన ప్రజాభిప్రాయ సేకరణలో భాగంగా పసిగట్టిన దేమనగా మణికొండ మునిసిపల్ అధికారుల ఆదేశానుసారం పర్యావరణ పరిరక్షణ నిమిత్తం మునిసిపల్ నిధులను ఎంతో ఖర్చు పెట్టి మణికొండలో చాలా చోట్ల రోడ్డు మధ్యన మొక్కల పెంపకం చేయడం సంతోషదాయకమని, కానీ హారితా హారం పెర బడ్జెట్ ఉన్నను అట్టి మొక్కలకు తగిన విధముగా అవసరమైన నీటిని సమయానికి అందించకుండా, సరియగు నిర్వహణ చేయకుండా గాలికి వదిలిపెట్టి ప్రజల సొమ్మును దుర్వినియోగం చేస్తున్నారని, పర్యావరణ పరిరక్షణలో మునిసిపాలిటీ అధికారులు పూర్తిగా విఫల మైనారని పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ తెలుపుతూ ఈ విషయమై పరిశీలనకు గాను బీ ఆర్.ఎస్.పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ కలసి కట్టుగా గోల్డెన్ టెంపుల్ కూడలిలో కలుసుకొని పాదయాత్ర మొదలుపెట్టి పర్యవేక్షణ లోటుతో పాటూ మొక్కల మధ్య మధ్య కరెంట్ తీగలు, తీగల బాక్స లు ఉండడం గమనించి అందు వలన ప్రజలకు ప్రాణ హాని కలిగించ వచ్చనీ లోటు పాట్లను పరిశీలించడ మైనదని ఇట్టి కార్యక్రమంలో కౌన్సిలర్ నవీన్ కుమార్, ముత్త%శీ%గి లక్ష్మయ్య, ఉపెందర్నాథ్ రెడ్డి, యాలల కిరణ్, షేక్ ఆరీఫ్, జైరాం, బోడ్డు శ్రీధర్, భాను తది తరులు పాల్గొనీ వెంటనే మణికొండ మునిసిపల్ కమిషనర్ దృష్టి కి తీసుకెళ్లడం జరిగినది.

## ఆవుల రామమ్మ దశ దినకర్మకు నివాళులర్పించిన నాయకులు

### కొల్చారం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేశం గౌడ్



**ప్రజాబలం కొల్చారం మండలం నవంబర్ 21** నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ ఆవుల రాజిరెడ్డి గారి నానమ్మ ఆవుల రామమ్మ గారి దశదినకర్మ మాసాయిపేటలో జరిగిన కార్యక్రమానికి రామాయంపేట మాజీ ఎమ్మెల్యే అంకిరెడ్డి గారి విటల్ రెడ్డి ఆవుల రాజిరెడ్డి. మెదక్ జిల్లా గ్రంధాల సంస్థ చైర్ పర్సన్ చిలుముల సుహాసినీ రెడ్డి కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగుల గారి మల్లేశం గౌడ్ కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు చందాపురం మధుసూదన్ రెడ్డి గంగసాని మహేశ్వర్ రెడ్డి మరెల్లి అనిల్ కుమార్ దేవన్న గారి శేఖర్ ఏళ్లుగారి గారి శ్రీనివాస్ రెడ్డి. గోవింద గారి శేఖర్ రెడ్డి తదితరులు కాంగ్రెస్ పార్టీ శ్రేయులు భారీ ఎత్తున పాల్గొన్నారు వారికి ఘనంగా నివాళులుఅర్పించడం జరిగింది

## పోలీస్ సిబ్బంది కుటుంబాల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ పోలీసు శాఖ కృషి

సిద్దిపేట త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న గత నాలుగు నెలల విధినిర్వహణలో గుండెనొప్పి రాగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించడం జరిగింది. యాదగిరి కుటుంబ సభ్యులకు పోలీసు డిపార్ట్మెంట్ భద్రత స్కీమ్ ద్వారా 8,00,000/- లక్షల రూపాయల చెక్కును కమిషనర్ కార్యాలయంలో అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది కుటుంబాల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ పోలీసు శాఖ కృషి చేస్తుంది. భద్రత పథకం సిబ్బంది కుటుంబాలకు ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి బాసటగా నిలుస్తుందన్నారు. పోలీసు కుటుంబ సభ్యులకు ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా వచ్చి కలవాలని సూచించారు.

## గడిపల్లి గ్రామంలో పర్యటించిన కేంద్ర సహాయమంత్రి శ్రీమతి నిముబెన్ జయంతిబాయి బంబానియా



రేగొండ మండలం, గడిపల్లి గ్రామంలో కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, ప్రజా పంపిణీ మంత్రిత్వ శాఖ సహాయమంత్రి శ్రీమతి నిముబెన్ జయంతిబాయి బంబానియా పర్యటించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అంగన్ వాడి కేంద్రం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, రూపిరెడ్డిపల్లి రైతు సహకార సంఘాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి విద్యా, ఆరోగ్య, రైతుల ఆర్థికాభివృద్ధి కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టిని సారించాలని సూచించారు.

ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంత్రి 8వ తరగతి విద్యార్థులచే బయాలజీ పాఠాన్ని చదివిపించి, మంచిగా చదివారని అభినందించారు. పాఠశాలకు విచ్చేసిన మంత్రికి విద్యార్థులు మేళ తాళాలతో ఘన స్వాగతం పలికారు. విద్యార్థులతో అనుబంధం పెంచుతూ వారి అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపట్టిన చర్యలను వివరించారు.

అంగన్ వాడి కేంద్రంలో మంత్రి గర్భిణీ స్త్రీలకు సీమంతం కార్యక్రమాన్ని నిర్వహించడంతో పాటు చిన్నారులకు అక్షరాభ్యాసం చేశారు. ఈ కార్యక్రమాల ద్వారా మాతా శిశు ఆరోగ్యానికి, పిల్లల విద్యకు ప్రాధాన్యతనిస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. మారుమూల గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం యాస్పిరేషన్ 500 యాస్పిరేషన్ బ్లాకులను ప్రకటించినట్లు తెలిపారు.

ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు మరింత మందికి చేరువవ్వాలని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.

అనంతరం ప్రాథమిక వైద్య కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఓపి రిజిస్టర్ పరిశీలించి ప్రతి రోజు ఎంత మంది వైద్య సేవలకు వస్తుంటారని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో అన్ని విభాగాలను పరిశీలించి మాతా శిశు మరణాలు లేకుండా మొదటి దశ నుండే గర్భిణీల నమోదు చేస్తూ ఆరోగ్య పరిరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. రూపిరెడ్డి పల్లి రైతులతో ముకాముఖీ నిర్వహించారు. రైతులు మార్కెట్ లో డిమాండ్ ఉన్న పంటల సాగు చేయాలని సూచించారు. రైతులు భూ సార పరీక్షలు నిర్వహించి వ్యవసాయ అధికారుల సలహాలు, సూచనల తో భూ సారాన్ని బట్టి పంటల సాగు చేయడంతో పాటు అధిక దిగుబడు లు సాదించాలన్నారు. రైతులు పంట ఉత్పత్తులు గిట్టుబాటు ధరలకు విక్రయించడానికి అవసరమైన సి డబ్ల్యుసి కేంద్రాలను అందుబాటులో కి తేవాలని సూచించారు.



జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ జిల్లాలో మహా ముత్తరాం, పలిమెల మండలాలను నీతి ఆయోగ్ యాస్పిరేషన్ బ్లాకులుగా ప్రకటించినట్లు తెలిపారు. ఈ మండలాల్లో వ్యవసాయ, విద్యా, వైద్య, డిఆర్డీఏ, ఉద్యాన, సంక్షేమ శాఖలకు పారామీటర్లు నిర్దేశించామని తెలిపారు.

ఈ కార్యక్రమాల్లో మంత్రి అదనపు కార్యదర్శి ఖుష్బూ

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, వ్యవసాయ అధికారి విజయ భాస్కర్, జిల్లా వైద్యాదికారి డా మధుసూదన్, సంక్షేమ అధికారి చిన్నయ్య, డీఈఓ రాజేందర్, సీపీఓ బాబూరావు, తహసీల్దార్ శ్వేతా, ఎంపిడిఓ వెంకటేశ్వ రరావు తదితరులు పాల్గొన్నారు.

## టీ డబ్ల్యూ జె ఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా భూపతి సంతోష్ ఎన్నిక



**కరీంనగర్ ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 21**తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా భూపతి సంతోష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన జిల్లా కమిటీ సమావేశంలో జిల్లా అధ్యక్షులు తిరుపతిరెడ్డి, కార్యదర్శి కుడుతాడి బాబురావు ల ఆధ్వర్యంలో ప్రకటించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు భూపతి సంతోష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో రాష్ట్ర కౌన్సిల్ సభ్యునిగా ఎన్నుకున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా రానున్న రోజులలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు ఎదురుకుంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, యూనియన్ అభివృద్ధికి సహకరిస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు తిరుపతి,కార్యదర్శి బాపురావు, ఉపాధ్యక్షుడు నల్లగొండ సత్తయ్య, వెంకట్రాజ్యం సహాయ కార్యదర్శి దొడ్డ రాజేంద్రప్రసాద్,సౌడమల్ల యోహన్,ఏబుషి సంపత్, ఖాజాఖాన్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఇది ప్రజా ప్రభుత్వం.. ఇవన్నీ ప్రజల విజయాలు

### గాంధీభవన్లో ముఖాముఖి కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

మాది ప్రజా ప్రభుత్వం ప్రజలతో మమేకం అవుతూ ప్రజల సమస్యల పరిష్కారానికి గాంధీభవన్లో ప్రజలు, కార్యకర్తలతో ముఖాముఖి కార్యక్రమం ఏర్పాటు చేసినట్టు తెలిపారు. గురువారం డిప్యూటీ సీఎం గాంధీభవన్లో ప్రజలు, కార్యకర్తలతో ముఖాముఖి కార్యక్రమం సందర్భంగా మీడియా తో మాట్లాడారు. కాంగ్రెస్ భావజాలాన్ని నమ్మి ఓట్లు వేసిన ప్రజల ఆలోచనలు, పార్టీ కార్యకర్తల ద్వారా వారి అభిప్రాయాలను తెలుసుకొని పరిష్కరించేందుకు ప్రజా ప్రభుత్వం లో మంత్రులు, డిప్యూటీ సీఎం గా నేను గాంధీభవన్ కార్యక్రమానికి హాజరవుతున్నట్టు తెలిపారు. గత ప్రభుత్వం గడీల మధ్యన పాలించగా నేడు ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి యావత్ క్యాబినెట్ ప్రజల మధ్య పాలన చేస్తుందని తెలిపారు.

రాష్ట్రంలో విద్య, వైద్యంపై ప్రజా ప్రభుత్వం దృష్టి నిలిపిందని తెలిపారు. ప్రపంచ స్థాయి విద్యను పేద విద్యార్థులకు అందించేందుకు సకల సౌకర్యాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు.

నేటి బాలలే రేపటి భవిష్యత్తు అని యావత్ క్యాబినెట్ ఆలోచన చేసి హాస్టల్ విద్యార్థుల చార్జీలను 40% పెంచాలని వివరించారు. గత పాలకులు 10ఏళ్లపాటు ఈ అంశాన్ని పక్కన పడేశారు అన్నారు.

200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్తు సరఫరా, మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, ఐదు లక్షలతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ఇవన్నీ ప్రజలు ఎన్నుకున్న ప్రజా ప్రభుత్వం విజయాలు అన్నారు.

అధికారంలోకి రాగానే ఉద్యోగ నోటిఫికేషన్లు వేస్తామని చెప్పాము ఏడాదిలోపే 50 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం.. గత పది సంవత్సరాల పాటు గ్రూప్ వన్ పరీక్ష నిర్వహించలేకపోయారని, మేము అధికారంలోకి రాగానే పేపర్ లీకేజీలు, ఎలాంటి అడ్డంకులు లేకుండా విజయవంతంగా గ్రూప్ వన్ పరీక్షలు నిర్వహించామని అన్నారు.

జనాభాలో సగభాగం ఉన్న మహిళలను దృష్టిలో పెట్టుకొని ఏడాదికి 25 నుంచి 25 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ... ఐదు సంవత్సరాల కాలంలో మహిళలకు లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలు ఒప్పించి వారిని పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడానికి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుంది అన్నారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449 Email;prajaabalamnews@gmail.com